ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily | తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 27-03- 2025 | సంపుటి: 15 , సంచిక: 357, నిజామాబాద్ | పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## బెట్టింగ్ యాప్‌లు, ఆన్‌లైన్ గేమ్‌లపై

# కఠిన చర్యలు..

### వాటి నిరోధానికి సిట్



**వాటిని నిర్వహించినా, ప్రచారం చేసినా ఉపేక్షించం.. కేటీఆర్, హరీశ్‌ల దుష్ప్రచారం పెట్టుబడులను అడ్డుకునేందుకు యత్నిస్తున్నారు.. వారి పోటీ తలనొప్పిగా మారింది**

**గచ్చిబౌలిలో ఓ వ్యక్తికి గతంలో ఇచ్చిన భూమిని సుప్రీంలో గెలిచి స్వాధీనం చేసుకున్నాం**

**శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు**

హైదరాబాద్, మార్చి 26 (ప్రజాకలం ప్రతినిధి):

రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలెవరూ ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే వారమే రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తాయంటూ బీఆర్ఎస్ నేతలు ఊదరగొడుతున్నారని, కానీ.. ఎట్టి పరిస్థితుల్లోనూ రావని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఉన్న రాజ్యాంగమే ఇప్పుడు కూడా ఉందని, స్పీకర్ వ్యవస్థ, చట్టం అవే ఉన్నాయని, ఏవీ మారలేదని గుర్తు చేశారు. అలాంటిది.. బీఆర్ఎస్ హయాంలో పార్టీలు మారిన నేతల విషయంలో రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని ప్రశ్నించారు. బుధవారం శాసనసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక బెట్టింగ్ యాప్‌లు, ఆన్‌లైన్ గేమ్‌లపై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం తెలిపారు. వీటి నిరోధానికి, నిషేధానికి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, ఆన్‌లైన్ రమ్మీలకు ప్రచారం చేసినా, నిర్వహించినా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో ఆన్‌లైన్ గేమ్స్ నిషేధానికి చట్టం చేసినప్పటికీ.. అమల్లో తీవ్ర నిర్లక్ష్యం జరిగిందని ఆరోపించారు. గుట్కా వంటి నిషేధిత పదార్థాల సరఫరా పెరిగిందన్నారు. గత చట్టంలో ఇటువంటి కేసులకు రెండేళ్ల వరకే జైలుశిక్ష ఉందని, దానిని సవరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఆన్‌లైన్ రమ్మీ, గేమ్స్‌కు ప్రచారం కల్పించిన వారిని విచారించామని తెలిపారు. అయితే కేవలం ప్రచారం కల్పించిన వారిని విచారించడం వల్ల సమస్య పరిష్కారం కాదని, అందుకే సిట్‌ను ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ఆన్‌లైన్ బెట్టింగ్, నేరాల్లో ఏ రకమైన భాగస్వామ్యం ఉన్నా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ అంతర్జాతీయ నేరంగా మారిందని సీఎం రేవంత్ అన్నారు. నేరం జరిగిన తర్వాత సర్కారు స్పందించే తీరే చాలా ముఖ్యమన్నారు. ఎంఎంటీఎస్ రైలు అత్యాచార ఘటన తెలియగానే అప్రమత్తమయ్యామన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని కొందరు విమర్శలు చేస్తున్నారని తప్పుబట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఓఆర్ఆర్ వద్ద వెటర్నరీ డాక్టర్ ఘటన, నడిరోడ్డుపై న్యాయవాద దంపతుల హత్య, సింగరేణి కాలనీలో చిన్నారిపై హత్యాచారం, జూబ్లీహిల్స్ పబ్‌లో ఓ యువతిపై రేప్ లాంటి ఘటనలు జరిగాయని సీఎం గుర్తు చేశారు. 2020లో అత్యాచారాల్లో దేశంలోనే తెలంగాణ నాలుగో స్థానంలో ఉందన్నారు. జూబ్లీహిల్స్ పబ్ రేప్ ఘటనలో ఓ బీఆర్ఎస్ నేత కొడుకు ఉన్నాడని, అలాగే ఓ మంత్రి కుమారుడి ప్రమేయం కూడా ఉన్నట్లు ప్రచారం జరిగిందని అన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## కేటీఆర్‌పై ఎస్సీ, ఎస్టీ

# అట్రాసిటీ కేసు

**నకిరేకల్‌లో మర్రూరు మాజీ సర్పంచ్ నరేందర్ ఫిర్యాదుతో నమోదు**

**పదో తరగతి ప్రశ్నపత్రం లీకేజీ ఘటనలో తనపై కావాలనే దుష్ప్రచారం చేసి అవమానించారని ఆరోపణ**

**నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత, కాంగ్రెస్ నేత ఉగ్గిడి శ్రీనివాస్‌ల ఫిర్యాదులతో మరో 2 కేసులు**




నల్లగొండ మార్చి 26 (ప్రజాకలం ప్రతినిధి):

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై నల్లగొండ జిల్లా నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. మర్రూరు మాజీ సర్పంచ్ నకిరేకంటి నరేందర్ ఫిర్యాదుతో ఈ కేసు నమోదు చేశారు. ఈ నెల 21న పదో తరగతి తెలుగు-1 ప్రశ్నపత్రం లీక్ ఘటనలో బాధ్యులుగా ఇటీవల 12మందిని రిమాండ్ చేయగా, ఒకరు పరారీలో ఉన్నారు. అయితే, నిందితుల్లో ముగ్గురు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరులకు సన్నిహితులుగా పేర్కొంటూ తెలుగు స్క్రైబ్ యూట్యూబ్(వెబ్), టీ న్యూస్ ఛానెల్, తెలుగు మిర్రర్ ఛానల్స్‌లో అసత్యాలు ప్రచారం చేశారని, వాటిని కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా విభాగం కన్వీనర్ కొణతం దిలీప్, ఆ పార్టీ నేత మన్నె క్రిశాంక్ తమ సోషల్ మీడియా

తరువాయి 2వ పేజీలో...

## ఇతర బేసిన్‌లకు

# ఏపీ తరలించే నీరెంత?



**- కృష్ణా ట్రైబ్యునల్ చైర్మన్ జస్టిస్ బ్రిజేష్ కుమార్ ప్రశ్న**
**- 312 టీఎంసీలను తరలిస్తోందన్న తెలంగాణ**
**- తదుపరి విచారణ ఏప్రిల్ 15కు వాయిదా**

హైదరాబాద్, మార్చి 26 (ప్రజాకలం ప్రతినిధి):

ఇతర బేసిన్‌లకు ఏపీ ఎంత నీరు తరలిస్తోందని కృష్ణా ట్రైబ్యునల్-2 చైర్మన్ జస్టిస్ బ్రిజేష్ కుమార్ ప్రశ్నించారు. బుధవారం న్యూఢిల్లీలోని ట్రైబ్యునల్‌లో కృష్ణా జలాల పంపిణీపై స్టేట్‌మెంట్ ఆఫ్ కేస్ (ఎస్‌వోసీ) ప్రకారం తెలంగాణ తరఫు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ వాదనలు వినిపిస్తుండగా... చైర్మన్ ఈమేరకు ఆరా తీశారు. ఏపీ 312 టీఎంసీల నీటిని ఇతర బేసిన్‌లకు తరలిస్తుండగా... 189 టీఎంసీలు మాత్రమే కృష్ణా బేసిన్‌లో వినియోగిస్తున్నట్టు వైద్యనాథన్ వివరించారు. కృష్ణా డెల్టాకు పోలవరం ప్రాజెక్టు నుంచి నీటిని తరలిస్తున్నారని, దాంతో మిగిలే కృష్ణా జలాలను తెలంగాణకు కేటాయించాలని కోరారు. కృష్ణా డెల్టాకు ఇప్పటికే 43.2 టీఎంసీల నీరు అందుబాటులో ఉండగా... పోలవరం ద్వారా 80 టీఎంసీలను కృష్ణాడెల్టాకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారని, 2015లో పట్టి సీమ ఎత్తిపోతల పథకం ద్వారా 100 టీఎంసీలను తరలించారని గుర్తు చేశారు. కృష్ణా బేసిన్‌లో 2023-24లో తీవ్ర లోటు ఉండగా 125 టీఎంసీలను కృష్ణా డెల్టాకు తరలించారని తెలిపారు. నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలకు గ్రావిటీ ద్వారా నీటిని తరలించేందుకు వీలుగా 150 టీఎంసీలతో శ్రీశైలం లెఫ్ట్‌బ్యాంక్ కెనాల్(ఎసఎల్‌బీసీ) చేపట్టి, నీటి కేటాయింపులు చేయాలని బచావత్ ట్రైబ్యునల్(కృష్ణా ట్రైబ్యునల్-1)ను తెలంగాణ కోరిందని వివరించారు. బేసిన్ లోపలి ప్రాజెక్టులకుకాకుండా బేసిన్ వెలుపలి ప్రాజెక్టులకే నీటి కేటాయింపులను ఏపీ కోరుతోందన్నారు. బేసిన్ లోపలి ప్రాంతాలకు నీటిని అందించడానికి ఎస్ఎల్‌బీసీని ప్రతిపాదించగా...ఇతర బేసిన్‌లకు నీటిని తరలించేందుకు శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఆర్‌బీసీ)ను ఏపీ చేపట్టిందన్నారు. నికర జలాలను ఎస్ఆర్‌బీసీకి కే టాయించి, వరద జలాలను మాత్రం ఎస్ఎల్‌బీసీకి కేటాయించారని తెలిపారు. కృష్ణా ట్రైబ్యునల్-2 ముందు కూడా ఎన్ఆర్‌బీసీకి నికర జలాలను కోరకుండా... ఇతర బేసిన్‌లోని తెలుగుగంగ ప్రాజెక్టుకు నీటిని కేటాయించాలని ఏపీ కోరిందని చెప్పారు. మరోవైపు ట్రైబ్యునల్‌లో తెలంగాణ తదుపరి వాదనలు ఏప్రిల్ 15 నుంచి 17వ తేదీ వరకు వినిపించనున్నారు.

# మీ పాపాల వల్లే బిల్లులన్నీ పెండింగ్

**ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు కేటీఆర్..**
**మేం ఓ బాధ్యతతో రాజకీయాల్లోకి వచ్చాం**
**మీలా అడ్డగోలుగా దోచుకోవడానికి రాలేదు: భట్టి**



హైదరాబాద్, మార్చి 26 (ప్రజాకలం ప్రతినిధి):

“ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు... మీ హయాంలో రూ.లక్ష కోట్ల పనులు చేయించి, బిల్లులు చెల్లించకుండా పోయారు. బీఆర్ఎస్ పాపం వల్లే బిల్లులన్నీ పెండింగ్‌లో పడ్డాయి. బిలుల్ల మంజూరు 30శాతం కమీషన్లు తీసుకుంటున్నారన్న ఆరోపణలను దమ్ముంటే నిరూపించు... లేకుంటే ఈ సభకు క్షమాపణ చెప్పు... గుడ్డిగా ఆరోపణలు చేస్తే ఊరుకోం... బాధ్యతతో రాజకీయాల్లోకి వచ్చాం. మీలాగా అడ్డగోలుగా దోచుకోవడానికి రాలేదు... అడ్డగోలు పనులు చేసి, సర్వ నాశనం చేసి, రూ.8 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని అప్పగించారు”అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. శాసనసభలో బుధవారం బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. “మంత్రులకు సంయమనం ఉండాలి. ఉద్రేకానికి గురైతే ఎలా? మేము కూడా రెచ్చగొట్టగలం. 30 శాతం కమీషన్ (తీసుకుంటున్నారు) అని వాళ్ల ఎమ్మెల్యేలే అంటున్నారు. 20శాతం కమీషన్ తీసుకుంటున్నారంటూ సచివాలయంలో (కాంట్రాక్టర్ల) ధర్నాలు అవుతున్నాయి” అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర మంత్రులు తీవ్రంగా ఖండించారు. మాట్లాడే ముందు బాధ్యత, నిబద్ధత ఉండాలని హితవు పలికారు.

తరువాయి 2వ పేజీలో...

## తెలంగాణలో 210 లక్షల క్వింటాళ్ల పత్తి సేకరణ

**కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి**



న్యూఢిల్లీ, మార్చి 26 : తెలంగాణలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో 110 పత్తి సేకరణ కేంద్రాల ద్వారా 210.19 లక్షల క్వింటాళ్ల పత్తిని సేకరించిందని కేంద్ర బొగ్గుగనులశాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి తెలిపారు. దీని విలువ రూ. 15,556 కోట్లు ఉంటుందని బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బహిరంగ మార్కెట్‌లో పత్తికి సరైన ధరలు లభించకపోవడంతో 2024-25లో కనీస మద్దతుధరకే పత్తిని కొనుగోలు చేయడంతో తొమ్మిది లక్షల మందికి పైగా రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. దేశీయంగా పత్తి దిగుబడిలో మూడో స్థానంలో ఉన్న తెలంగాణలో 2014-15 నుంచి 2024-25 వరకూ సీసీఐ ద్వారా రూ.58 వేల కోట్లపై చిలుకు విలువ గల పత్తి సేకరించినట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు.

## అప్సర హత్య కేసులో సాయికృష్ణకు

# జీవిత ఖైదు

**రూ.10 లక్షల జరిమానా.. అందులో 9.75 లక్షలు మృతురాలి కుటుంబానికి..**
**సాక్ష్యాలను తారుమారు చేయాలని యత్నించినందుకు మరో ఏడేళ్ల జైలు**
**రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పు**
**2023 జూన్ 3న పథకం ప్రకారం అప్సరను చంపిన పూజారి సాయికృష్ణ**
**ఇద్దరి మధ్య వివాహేతర సంబంధం - పెళ్లికి అప్సర ఒత్తిడి చేయడంతో హత్య**



2లో

# భద్రాచలంలో కుప్పకూలిన ఆరంతస్తుల భవనం

**శిథిలాల కింద ఇద్దరు మేస్త్రీలు.. పలువురు కూలీలూ ఉండే అవకాశం?**
**కొనసాగుతున్న సహాయక చర్యలు.. కాపాడాలంటూ ఓ మేస్త్రీ ఆర్తనాదాలు**
**స్లాబ్‌కు రంధ్రం చేసి ఆక్సిజన్, నీరు.. పర్యవేక్షిస్తున్న కలెక్టర్, అధికారులు**




భద్రాచలం మార్చి 26 (ప్రజాకలం ప్రతినిధి):

భద్రాచలంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఓ ఆరు అంతస్తుల భవనం నిట్టనిలువునా కూలిపోయింది.. ఇద్దరు తాపీ మేస్త్రీలు శిథిలాల కింద చిక్కుకున్నారు. అయితే పలువురు కూలీలు కూడా ఉండే అవకాశముందని అనుమానిస్తున్నారు. బాధితులను కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. బుధవారం మధ్యాహ్నం భద్రాద్రి రామయ్య ఆలయానికి కూతవేటు దూరంలో (సూపర్ బజార్ సెంటర్‌లో) ఈ ఘటన చోటుచేసుకుంది. శ్రీపతి నేషనల్ సేవా ట్రస్టుకు చెందిన శ్రీ విజయ కనకదుర్గ భవానీ దేవస్థానం భద్రాద్రి భవానీ పేరుతో అక్కడ భవన (గుడి) నిర్మాణం చేపట్టింది. సుమారు 35 ఏళ్ల క్రితం నిర్మించిన పాత ఇంటిపైనే సామర్థ్యానికి (జీ+1కు అనుమతి) మించి జీ+5 నిర్మాణం చేపట్టడమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. ఒక్కసారిగా భవనం పేక మేడలా కూలి పెద్ద శబ్దాలు రావడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిలో స్థానిక జగదీశ్‌కాలనీకి చెందిన మేస్త్రీ పడిచాల ఉపేందర్‌రావు, లంబాడీ కాలనీకి చెందిన మేస్త్రీ కామేశ్ ఉన్నట్లు వారి కుటుంబీకుల ద్వారా తెలిసింది. ప్రమాద విషయం తెలిసి ఇద్దరి కుటుంబీకులు అక్కడికి చేరుకొని బోరున విలపించారు. అయితే మేస్త్రీలకు సాయంగా కూలీలు కూడా అక్కడ ఉండే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. ప్రమాదం ఘటనపై స్థానికుల సమాచారంతో రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, విద్యుత్తు శాఖ అధికారులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేశ్ వీ పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజ్, ఆర్డీవో దామోదర్‌రావు, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ తదితరులు హుటాహుటిన చేరుకున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సింగరేణి రెస్క్యూ బృందాన్ని రప్పించారు. సింగరేణి కార్మికులు సారపాక ఐటీసీ నుంచి తెప్పించిన యంత్రాలతో శిథిలాలు తొలగిస్తున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో చిక్కుకుపోయిన మేస్త్రీ కామేశ్ తనను కాపాడాలంటూ అరుస్తున్నట్లు సహాయక సిబ్బంది గుర్తించారు. అతడున్న గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్‌కు రంధ్రం చేసి ఆక్సిజన్, నీరు అందిస్తున్నారు. కలెక్టర్ జితేశ్‌తో పాటు అధికారులు అక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నారు. శిథిలాల కింద ఎంతమంది చిక్కుకుపోయారన్న దానిపై అధికారులు స్పష్టతనివ్వలేదు. ఇటు భవన యజమాని శ్రీపతి దంపతులు పోలీసుల ముందు లొంగిపోయినట్లు సమాచారం.

# బెట్టింగ్ యాప్‌లు, ఆన్‌లైన్ గేమ్‌లపై కఠిన చర్యలు..

మొదటి పేజీ తరువాయి...

తమ ప్రభుత్వం నేరగాళ్లపై కఠినంగా, బాధితులపై సానుభూతితో ఉంటుందని సీఎం చెప్పారు. రాష్ట్రంలో వ్యసనాలకు తావు లేదని, జూదం, గంజాయి, కోడి పందేలు ఇక్కడ ఇప్పుడు నడవవని స్పష్టం చేశారు. ఇక ఎమ్మెల్యేలు పార్టీ మార్పునకు సంబంధించి గతంలోని విధానాలే ఇప్పుడూ ఉన్నాయని, అదే సంప్రదాయాన్ని తామూ అనుసరిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విపక్ష నేతలను చేర్చుకుని మంత్రి పదవులు కూడా ఇచ్చిందని, తాము అలా చేయలేదని అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సభ్యుడు హరీశ్‌రావు కల్పించుకుని, 'కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తారా..' అని అన్నారు. దీంతో.. కేసీఆర్ అడుగు జాడల్లో నడిస్తే తాము మడుగులో పడతామని సీఎం వ్యాఖ్యానించారు. ఉప ఎన్నికలు వస్తున్నట్లు, తానే అభ్యర్థినంటూ ఒకాయన ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. గతంలో మంచి దుస్తులు వేసుకుంటే ఆయన ఉద్యోగం ఊడుతుందని చెప్పానని, తాను చెప్పినట్లుగానే ఆయన మంత్రి పదవి పోయిందని అన్నారు. తమ దృష్టి ఉప ఎన్నికలపై లేదని, ఉపాధి, ఉద్యోగాలు, శాంతిభద్రతలు, అభివృద్ధిపైనే ఉందని చెప్పారు. బీఆర్ఎసపై తమకు ద్వేషం లేదని, కానీ.. క్షణికావేశంలో యాసిడ్ దాడులకు తెగబడినట్లుగా మాట్లాడితే నియంత్రిస్తామని అన్నారు.

**పెట్టుబడులను అడ్డుకునే ప్రయత్నం..** రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని ప్రచారం చేస్తూ.. పెట్టుబడులు రాకుండా అడ్డుకుంటున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రం దివాళా తీస్తే బీఆర్ఎసకు సంతోషమా? అని ప్రశ్నించారు. శాంతిభద్రతల విషయంలో కఠినంగా ఉండడం వల్లే పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రతిష్ఠ మసకబారేలా బీఆర్ఎస్ వ్యవహరిస్తోందని, అభివృద్ధిపై ఆ పార్టీ యాసిడ్ దాడి చేస్తోందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలకు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని, అధికార కాంక్షతో ఎలాంటి అసత్య ప్రచారాలకైనా తెగబడతారని ఆరోపించారు. అధికారం లేకపోతే బతకలేమన్న ధోరణిలో ఆ పార్టీ ఉందన్నారు. శాంతిభద్రతల విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. గతంలో ప్రతిపక్ష నేతగా జానారెడ్డి రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా అధికార పక్షానికి సలహాలు, సూచనలు ఇచ్చారని, ఆయన బాటలో బీఆర్ఎస్ నడవాలని సూచించారు. సాధారణ ఎన్నికలకు మరో నాలుగేళ్ల సమయం ఉన్నా.. ఇప్పుడే ఎన్నికలు వచ్చినట్లు, తాము అధికారంలోకి రాబోతున్నామన్నట్లు బీఆర్ఎస్ కలలు కంటోందని సీఎం రేవంత్ విమర్శించారు. బీఆర్ఎసలో ఒకాయన ఉదయం ప్రెస్‌మీట్ పెడితే, మరొకరు సాయంత్రం ట్విటర్‌లో పోస్టు చేస్తాడని, వారిద్దరి (కేటీఆర్, హరీశ్‌రావు) మధ్య పోటీ తమకు తలనొప్పిగా మారిందని రేవంత్ వ్యాఖ్యానించారు. సీఎంగా తాను అందరు ఎమ్మెల్యేలకూ అందుబాటులో ఉంటానని, గజ్వేల్ ఎమ్మెల్యే వచ్చినా ఆయన సమస్యను పరిష్కరిస్తానంటూ కేసీఆర్‌నుద్దేశించి వ్యాఖ్యానించారు. ఉత్తుత్తి, ఊదరగొట్టే బడ్జెట్ పెడితే రూ.4 లక్షల కోట్లు దాటేదని, కానీ.. తాము బీఆర్ఎస్ సర్కారులా కాకుండా వాస్తవికత ఆధారంగా బడ్జెట్ పెట్టామని అన్నారు.

**గచ్చిబౌలి భూమి.. బిల్లీరావు నుంచి స్వాధీనం...** గచ్చిబౌలిలోని భూములను ఉమ్మడి రాష్ట్రంలో బిల్లీరావు అనే వ్యక్తికి ఇచ్చారని, ఆ భూమిపై కేసు ఉంటే సుప్రీం కోర్టులో వాదించి తమ అధీనంలోకి తీసుకున్నామని సీఎం రేవంత్ తెలిపారు. దానిని అభివృద్ధి చేస్తామంటే బీఆర్ఎస్ అడ్డుకుంటోందని ఆరోపించారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్నవారు ఆ భూమిని ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. రూ.వేల కోట్ల భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకుందని, అర్ధరాత్రి అప్పనంగా ఎవరికీ కట్టబెట్టలేదని అన్నారు. అక్కడి భూములను అభివృద్ధి చేయాలనుకుంటే.. యూనివర్సిటీ పిల్లల్ని రెచ్చగొడుతున్నారని, కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఆ భూమిలో గుంటనక్కలున్నాయని, వాటికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. గచ్చిబౌలిలోని భూములకు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ఏం సంబంధమని సీఎం ప్రశ్నించారు. ఎక్కడ భూసేకరణ చేయాలన్నా బీఆర్ఎస్ అడ్డుకుంటోందని మండిపడ్డారు. సీఎం అత్తగారి ఊరైన ఆమనగల్‌కు రోడ్లు వేస్తున్నారంటూ హరీశ్‌రావు ఆరోపించారని, కానీ.. వారు 50 ఏళ్ల క్రితమే అక్కడి నుంచి వెళ్లిపోయారని తెలిపారు. ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్‌కు మధ్య 11 చోట్ల రేడియల్ రోడ్లు వేస్తున్నామని, అందులో భాగంగానే ఆమనగల్ వరకు రేడియల్ రోడ్డు వస్తుందని అన్నారు. రోడ్లు, పరిశ్రమలు, ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రక్షాళన వద్దా? అని నిలదీశారు. గత ప్రభుత్వాల హయాంలో చేసిన అభివృద్ధిని కొనసాగించే చరిత్ర కాంగ్రెసకు ఉందన్నారు.

**బెట్టింగ్ యాప్స్ కేసులపై సీఎం ఆరా..** తెలంగాణలో కలకలం సృష్టిస్తున్న బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో పోలీసు ఉన్నతాధికారులతో బుధవారం చర్చించారు. బెట్టింగ్ యాప్స్ కేసుల స్వరూపం, అవి ఎక్కడి నుంచి ఆపరేట్ అవుతున్నాయి? ఏయే దేశాల్లో బెట్టింగ్ యాప్స్ మూలాలున్నాయి? దేశం నుంచి ఆపరేట్ చేస్తున్న బెట్టింగ్ యాప్స్ వివరాలను పోలీసు ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో బెట్టింగ్ యాప్స్ ప్రమోటర్లు అయిన సినీ రంగానికి చెందిన అగ్రనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై నమోదైన కేసుల వివరాలను తెలియచేశారు. పదుల సంఖ్యలో నిందితులు ఉన్న నేపథ్యంలో కేసు నిలబడాంటే.. నేరం చేసిన వాడిని పట్టుకోవాల్సి ఉంటుందని, ప్రమోట్ చేసిన వారిలో చాలామంది తెలియక చేశారని, వారిని అప్రూవర్లుగా మార్చుకోవడం వల్ల కేసు బలపడుతుందనే విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. దీంతోపాటు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన వారికి ఎంతెంత డబ్బు అందింది? ఏయే విధంగా డబ్బు చేరింది? వీరికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసిన కొందరు పెద్దలకు ఎంతెంత ప్రొటెక్షన్ ఫండ్ అందిందనే వివరాలను పోలీసు అధికారులు సీఎంకు వివరించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో వివిధ జిల్లాల్లో కేసులు నమోదైన క్రమంలో వీటన్నింటిని ఒక దగ్గరకు చేర్చి దర్యాప్తు చేసే అంశంపై చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, నిఘా విభాగం డీజీ శివధర్‌రెడ్డి, హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్, సీఐడీ డీజీ షికా గోయల్ తదితరులు పాల్గొన్నట్లు తెలుస్తోంది. వీరితో మాట్లాడాకే బెట్టింగ్ యాప్స్ కేసులపై సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు.

# కేటీఆర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

మొదటి పేజీ తరువాయి...

అకౌంట్లలో ఫార్వర్డ్ చేశారని, తనపై నిందలు వేసి అవమానించారని నరేందర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పాటు కేటీఆర్‌పై ఇదే పోలీస్ స్టేషన్‌లో మరో రెండు కేసులు నమోదయ్యాయి. మొత్తం మూడు కేసుల్లో కేటీఆర్‌తో పాటు దిలీప్, క్రిశాంక్, తెలుగు స్క్రైబ్, టీ న్యూస్ ఛానల్, తెలుగు మిర్రర్ ఛానల్స్, వాటి ఎండీలపైనా కేసులు నమోదు చేశారు. బాధ్యత గల పదవిలో ఉన్న తనకు కళంకం తెచ్చేలా దుష్ప్రచారం చేశారని నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగాని రజిత ఒక కేసు పెట్టగా, కాంగ్రెస్ నాయకుడు ఉగ్గిడి శ్రీనివాస్ మరో కేసు పెట్టారు. ఈ మూడు ఫిర్యాదులను స్వీకరించి కేసులు నమోదు చేసినట్లు నకిరేకల్ సీఐ రాజశేఖర్ పేర్కొన్నారు.


**బండి శ్రీను నా డ్రైవర్ కాదు: నరేందర్**

ప్రశ్నపత్రం లీక్ కేసులో నిందితుడిగా ఉన్న బండి శ్రీను తనకు ఏ సమయంలోనూ డ్రైవర్‌గా పనిచేయలేదని నరేందర్ తన ఫిర్యాదులో తెలిపారు. కేవలం తనని అవమానపరచడానికే బీఆర్ఎస్ నాయకులు, వారి అనుకూల ఛానళ్లు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారని ఆరోపించారు. "పదో తరగతి ప్రశ్నపత్రం లీక్ కేసులో పోలీసులు రిమాండ్ చేసిన బండి శ్రీను మద్రూరు మాజీ సర్పంచ్ నరేందర్ డ్రైవర్. బండి శ్రీనును నరేందరే ఉసిగొల్పి ప్రశ్నపత్రాన్ని లీక్ చేయించారని తెలుగు స్రైబ్, టీన్యూసలో అసత్యాన్ని ప్రసారం చేశాయి. వాటిని నిర్ధారించుకోకుండా కేటీఆర్, దిలీప్ ఫార్వర్డ్ చేశారు" అని నరేందర్ తెలిపారు. వీరిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని కోరారు. దీంతో, పోలీసులు కేటీఆర్‌ను ఏ-1గా, దిలీపను ఏ-2గా, టీ న్యూస్ ఛానల్ మేనేజ్‌మెంట్, తెలుగు స్క్రైబ్ యూట్యూబ్ ఛానల్ (వెబ్)ని ఏ-3గా కేసు నమోదు చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో రిమాండ్ చేసిన చిట్ల ఆకాశ్‌ను తన డ్రైవర్‌గా పేర్కొన్నారని, ప్రశ్నపత్రాల లీకేజీలో తన ప్రమేయం ఉన్నట్లు అసత్య ప్రచారం చేశారని చౌగాని రజిత చేసిన ఫిర్యాదుతో రెండో కేసు నమోదైంది. ఆకాశ్ తమకు ఏనాడూ డ్రైవర్‌గా పనిచేయలేదని రజిత తెలిపారు. ఈ ఫిర్యాదులో ఏ-1గా క్రిశాంక్, ఏ-2గా కేటీఆర్, ఏ-3గా దిలీప్, టీన్యూస్, తెలుగు స్క్రైబ్ వెబ్ పైన కేసులు నమోదు చేశారు. కాంగ్రెస్ నాయకుడు ఉగ్గిడి శ్రీనివాస్ ఫిర్యాదులో ఏ-1గా దిలీప్, ఏ-2గా క్రిశాంక్, ఏ-3గా కేటీఆర్‌తోపాటు తప్పుడు ప్రసారాలు చేసినందుకు ఏ-4గా తెలుగు స్క్రైబ్ ఎండీ, ఏ-5గా మిర్రర్ టీవీ యూట్యూబ్ ఛానెల్ ఎండీతో పాటు ఇతర ఛానెల్స్ నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. తాను నకిరేకల్‌లోని గౌతమి స్కూల్ యాజమాన్యంతో కుమ్మక్కై, వారి కోసం గుడుగుంట్ల శంకర్ ద్వారా పేపర్ లీక్ చేయించానని అసత్య ప్రచారం చేసినట్లు శ్రీనివాస్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

**కామారెడ్డి జుక్కల్‌లో గణితం ప్రశ్నలు లీక్?**

కామారెడ్డి జిల్లా జుక్కల్‌లోని పదోతరగతి పరీక్ష కేంద్రం నుంచి బుధవారం గణితం ప్రశ్నాపత్రంలోని 5ప్రశ్నలు(13,14,15,16,17) లీకైనట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. తెల్లకాగితంపై ఈ ప్రశ్నలు రాసి ఉన్న ఫొటోలు బుధవారం బయటకు వచ్చాయి. ఈ విషయమై జిల్లా అధికారులు సైతం విచారణ చేపట్టారు. ఈ వ్యవహారంలో ముగ్గురు సిబ్బందిపై డీఈవో రాజు సస్పెన్షన్ వేటు వేశారు. సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ సునీల్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ భీమ్, ఇన్విజిలేటర్ దీపికలను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. లీకేజీలో మరికొందరి పాత్రపైనా అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## అప్సర హత్య కేసులో సాయికృష్ణకు జీవిత ఖైదు



**రూ.10 లక్షల జరిమానా.. అందులో 9.75 లక్షలు మృతురాలి కుటుంబానికి..**
**సాక్ష్యాలను తారుమారు చేయాలని యత్నించినందుకు మరో ఏడేళ్ల జైలు**
**రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పు**
**2023 జూన్ 3న పథకం ప్రకారం అప్సరను చంపిన పూజారి సాయికృష్ణ**
**ఇద్దరి మధ్య వివాహేతర సంబంధం - పెళ్లికి అప్సర ఒత్తిడి చేయడంతో హత్య**

హైదరాబాద్, మార్చి 26 (ప్రజాకలం ప్రతినిధి):

నటి కురుగంటి అప్సర హత్య కేసులో నిందితుడు ఆలయ పూజారి వెంకట సూర్య సాయికృష్ణకు జీవిత ఖైదు విధిస్తూ రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పు ఇచ్చింది. ప్రేమిస్తున్నానంటూ అప్సరను నమ్మించిన సాయికృష్ణ... ఆమె పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేయడంతో ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. పథకం ప్రకారం ఆమెను హత్య చేసి.. మృతదేహాన్ని మ్యాన్‌హోల్ పడేసి సిమెంట్ పోశాడు. పీపీ వోడ్యారపు రవికుమార్ కథనం ప్రకారం.. ఏపీలోని అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం నరేంద్రపురానికి చెందిన సాయికృష్ణ తన భార్య, కూతురితో కలిసి సరూర్‌నగర్ వెంకటేశ్వర కాలనీలో నివసించేవాడు. స్థానికంగా ఉన్న బంగారు మైసమ్మ దేవాలయంలో పూజారిగా పనిచేసేవాడు. చెన్నైకి చెందిన అప్సర తన తల్లితో కలిసి గుడి సమీపంలో నివసించేది. పలు చిత్రాలు, సీరియల్స్‌లో చిన్న చిన్న పాత్రల్లో నటిస్తూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న అప్సర అప్పుడప్పుడు గుడికి వెళుతుండేది. ఈ క్రమంలో సాయికృష్ణ, అప్సర మధ్య పరిచయం ఏర్పడింది. అది ప్రేమగామారి వివాహేతర సంబంధానికి దారితీసింది. కొంతకాలం తర్వాత తనను పెళ్లి చేసుకోవాలని అప్సర... సాయికృష్ణపై ఒత్తిడి చేసింది. దీంతో ఆమెను వదిలించుకోవాలని సాయికృష్ణ పథకం పన్నాడు. దాని ప్రకారం 2023 జూన్ 3న కోయంబత్తూరు వెళదామని చెప్పి ఆమెను కారులో శంషాబాద్ తీసుకుని వెళ్లాడు. రాత్రి 11 గంటల సమయంలో శంషాబాద్ మండలం నర్కుడలో గోశాల సమీపంలోని నవరంగ్ వెంచర్‌లోకి తీసుకెళ్లి ఆమె ముఖంపైన కారు కవర్ చుట్టి ఊపిరాడకుండా చేయగా ఆమె ప్రతిఘటించింది. సాయికృష్ణ ఆమె ముఖంపై రాయితో బాదడంతో మృతిచెందింది. ఆమె మృతదేహాన్ని కవర్‌లో చుట్టి కారు డిక్కీలో పెట్టాడు. అలాగే ఇంటికొచ్చి రెండు రోజుల పాటు కారును పార్కింగ్ ప్రదేశంలో ఉంచాడు. తర్వాత సరూర్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వెనక ఉన్న డ్రైనేజీ మ్యాన్‌హోల్‌లో వేసి ఎర్రమట్టితో కప్పెట్టి సిమెంట్ వేశాడు. జూన్ 5న అప్సర స్నేహితులతో కలిసి భద్రాచలం వెళ్లిందని ఆమె తల్లిని నమ్మబలికాడు. తర్వాత ఎన్నిసార్లు ఫోన్ చేసినా కలవడంలేదని చెప్పుకొచ్చాడు. అప్సర తల్లితో కలిసి శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టిన పోలీసులకు సాయికృష్ణ మాట్లాడే తీరుతో అనుమానం వచ్చింది. అతన్ని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. రంగారెడ్డి జిల్లా 11వ అదనపు సెషన్స్ జడ్జి వై.జయప్రసాద్ నిందితుడు సాయికృష్ణకు జీవిత ఖైదుతో పాటు రూ.10 లక్షల జరిమానా విధించారు. అందులో రూ.9.75 లక్షలు మృతురాలి కుటుంబ సభ్యులకు నష్టపరిహారంగా చెల్లించాలని, రూ.25 వేలు ప్రభుత్వానికి జమ చేయాలని ఆదేశించారు. జమ చేయలేని పక్షంలో ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు.

# మీ పాపాల వల్లే బిల్లులన్నీ పెండింగ్

మొదటి పేజీ తరువాయి...

ఏది పడితే అది మాట్లాడితే చెల్లుతుంది అనుకుంటున్నారా? ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని ఘాటుగా హెచ్చరించారు. ఈ క్రమంలో అధికార పార్టీ సభ్యులందరూ సీట్ల నుంచి నిల్చుని, కేటీఆర్ క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు. దీంతో కేటీఆర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తామని ప్యానెల్ స్పీకర్ రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రకటించారు. మరోవైపు కేటీఆర్‌ను ఉద్దేశించి ఒళ్లు బలిసి.. అంటూ భట్టి దూషించారంటూ బీఆర్ఎస్ సభ్యులు నిరసనకు దిగారు. కేటీఆర్ మాట్లాడేందుకు మైక్ ఇవ్వాలంటూహరీశ్‌తోపాటు పలువురు సభ్యులు వెల్‌లోకి దూసుకుపోయారు. కేటీఆర్‌కు మళ్లీ మైక్ ఇవ్వనని, ఆందోళన విరమిస్తే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి పద్దులపై ప్రసంగాన్ని కొనసాగించే అవకాశమిస్తానని ప్యానెల్ స్పీకర్ స్పష్టం చేశారు. అనంతరం పల్లా మాట్లాడుతూ కేటీఆర్‌ను సమర్థించడానికి ప్రయత్నించగా.. మైక్ కట్ అయింది. ఆయన స్థానంలో బీజేపీ సభ్యుడు పాల్వాయి హరీశ్‌కు స్పీకర్ అవకాశం ఇవ్వడంతో బీఆర్ఎస్ సభ్యులందరూ వాకౌట్ చేసి... వెళ్లిపోయారు. కాగా, దళితుడైన భట్టి విక్రమార్కకు ప్రతిపక్ష నేత హోదా దక్కవద్దనే గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీఆర్ఎసలో విలీనం చేసుకున్నారని, మళ్లీ ఉప ముఖ్యమంత్రిగా, ఆర్థికశాఖ మంత్రిగా దళితుడు ఉండటాన్ని జీర్ణించుకోలేక నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆక్షేపించారు. సభ నుంచి వాకౌట్ చేసిన బీఆర్ఎస్ సభ్యులు... అసెంబ్లీ మెట్ల వద్ద నిరసన తెలిపారు.

**ఘర్షణకు కారణం బీఆర్ఎస్ వాళ్లే: ఆది శ్రీనివాస్**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ నేతలు ఇష్టానుసారం మాట్లాడితే సహించేది లేదని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. పదేళ్లలో కమీషన్-కె (కాళేశ్వరం, కాకతీయ, కరెంటు కొనుగోళ్ల)ను అమలు చేసిన వారికి ప్రతి అంశమూ కమీషన్ల మాదిరే కనబడుతుందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో గొర్రెలు, గేదెలు, చేపల పంపిణీలోనూ కమీషన్ల పర్వం నడించిందని ఆరోపించారు. ఒక ఐడియా జీవితాన్నే మార్చేసిందన్న చందంగా.. బీఆర్ఎస్ నేతలు ఇచ్చిన లిక్కర్ ఐడియాతో ఢిల్లీలో ప్రభుత్వమే మారిపోయిందని ఎద్దేవా చేశారు. సభలో ఘర్షణలకు కారణం బీఆర్ఎస్ వారేనని ధ్వజమెత్తారు.

దీనిపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. "ఓటుకు నోటు కేసులో దొంగ సీఎం రేవంత్‌రెడ్డి.. గతంలో పీసీసీ అధ్యక్ష పదవిని రేవంత్‌రెడ్డి రూ.50 కోట్లకు కొనుక్కున్నాడని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు" వంటి విషయాలను తామూ చెప్పొచ్చని, కానీ, తాను అలా మాట్లాడడం లేదని అన్నారు. అయితే, కేటీఆర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నామని చెప్పిన స్పీకర్.. ఆది శ్రీనివాస్ మాట్లాడిన వ్యాఖ్యల్లోనూ ఏవైనా ఇబ్బందికరమైన అంశాలు ఉంటే వాటినీ తొలగిస్తామని చెప్పారు.

# పరీక్షా విధానం పై పూర్తిగా అవగాహన తెచ్చుకోవాలి

**- సివిల్ సర్వీసెస్ పై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి**

సిద్దిపేట : పట్టుదల స్పష్టమైన లక్ష్యం నిర్దిష్టమైన ప్రణాళికతో కృషి చేస్తే సివిల్ సర్వీసెస్ పరీక్షలు సులభంగా పాస్ కావచ్చు జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్దిపేట లోని తెలంగాణ స్కిల్ మరియు నాలెడ్జ్ సెంటర్ మరియు కెరీర్ అండ్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని సివిల్ సర్వీస్ ప్రిలిమినరి పరీక్ష, మెయిన్స్ పరీక్షలలో ఉండే పేపర్లు మార్కుల విధానము, ఇంటర్వ్యూ కు ఎలా సిద్ధం అవ్వాలి, రిఫరెన్స్ పుస్తకాలుగా ఏమి ఉపయోగపడతాయి, నోట్స్ తయారు చేసుకునే విధానం గురించి సుమారు రెండు గంటలపాటు సమగ్రంగా వివరించారు. పట్టుదల, స్పష్టమైన లక్ష్యం, నిర్దిష్టమైన ప్రణాళికతో కృషి చేస్తే సివిల్ సర్వీసెస్ పరీక్షలు సులభంగా పాస్ కావచ్చు అని అన్నారు. డిగ్రీ తర్వాత విద్యార్థులకు ఎలాంటి కెరీర్ ఎంచుకోవాలో కొంత గంధగోళంగా ఉంటదని ఇప్పుడే స్పష్టమైన ఆలోచనతో కెరీర్ ప్లాన్ చేసుకోవాలన్నారు. యూపిఎస్సి సివిల్ సర్వీస్ పరీక్షలకు కు సిద్ధం అవలేకునేవారు. ప్రిలిమ్స్, మెయిన్స్ మరియు ఇంటర్వ్యూ 3 స్టేజ్ లకు ప్రిపేర్ కావాలన్నారు. పరీక్షా విధానం పై పూర్తిగా అవగాహన తెచ్చుకో ప్రివరేషన్ ప్రారంభించాలన్నారు. వీలైతే కోచింగ్ తీసుకోవడం లేకపోతె సొంతగా ప్రిపేర్ కావాలన్నారు. బట్టీ పద్దతిలో కాకుండా విషయ పరిజ్ఞానం పెంచుకొని దానిని పరీక్షలలో ఎలా రాయాలో ప్రాక్టీస్ చేయాలన్నారు. సబ్జెక్ట్ పరిజ్ఞానం, భాష పైన పట్టు తెచ్చుకుంటే తెలుగులో నైన మెయిన్స్ మరియు ఇంటర్వ్యూ లో రానించవచ్చని అన్నారు. ప్రతీ రోజు వార్త పత్రికలు చదువాలని, సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని, తప్పులు లేకుండా అక్షరాలను స్పష్టంగా రాయడం ప్రాక్టీస్ చెయ్యాలని, ఇప్పటికే విజయం సాధించిన వారి సక్సెస్ స్టోరీస్ చదువాలని, ప్రామాణిక పుస్తకాలను చదువాలని అన్నారు.

స్వయంగా తాను సివిల్స్ పరీక్షకు ఎలా ప్రిపేరై మొదటిసారే ఎలా విజయం సాధించింది విద్యార్థులను ఆకట్టుకునేలా వివరించి వారిలో స్ఫూర్తిని నింపారు. అలాగే డిగ్రీ కాలేజ్ విద్యార్థుల కొరకు సివిల్ సర్వీస్ ప్రిపేర్ అవడానికి అవుసరమైన బుక్స్ ను అందిస్తానని తెలిపారు. అనంతరం విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. డిగ్రీ విద్యార్థుల కోసం అమూల్యమైన సమయాన్ని కేటాయించి సివిల్ సర్వీసెస్ పై అవగాహన కల్పించినందుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి సునీత మరియు అధ్యాపకులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెరీర్ అండ్ గైడెన్స్ సెల్ మరియు టీ.ఎస్.కే.సి కోఆర్డినేటర్ డాక్టర్ జె. ఉమామహేశ్వరి , కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.అయోధ్య రెడ్డి, డాక్టర్ గోపాల సుదర్శనం, డాక్టర్ సి. హెచ్ మధుసూదన్, పరిపాలన అధికారి సులేమాన్, పిట్ల దాసు, డా.లీలావతి, మహేష్ తో పాటు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒకే దేశం-ఒకే ఎన్నిక కమిటీ పదవీకాలం పొడిగింపు

న్యూ డిల్లీ ;ఒకే దేశం-ఒకే ఎన్నిక కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని పొడిగించేందుకు లోక్‌సభ మంగళవారం ఆమోదం తెలిపింది. కమిటీ పదవీకాలం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరి వారం తొలి రోజు వరకు ఉండనున్నది. ఉమ్మడి పార్లమెంటరీ కమిటీ చైర్మన్ పీపీ చౌదరి లోక్‌సభలో కమిటీ పదవీకాలాన్ని పొడిగించే తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టగా.. వాయిస్ ఓటు ద్వారా ఆమోదించారు. రాజ్యసభ నుంచి కొత్త సభ్యుడికి కూడా పార్లమెంటరీ కమిటీలో స్థానం కల్పించినట్లు లోక్‌సభ సెక్రటరీ జనరల్ సభకు తెలిపారు. వైఎస్సార్‌సీపీకి చెందిన రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.దాంతో 39 మంది సభ్యుల కమిటీలో ఓ పోస్టు ఖాళీ కావడంతో కొత్తగా సభ్యుడికి చోటు కల్పించారు. దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం విధితమే. ఈ బిల్లు భారత రాజ్యాంగ మూల స్వరూపానికి భంగం కలిగించేలా ఉందని.. జేపీసీకి బిల్లును పంపాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. దీంతో 39 మంది ఎంపీలతో జేపీసీ కమిటీ ఈ బిల్లును అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లోక్‌సభ 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది ఎంపీలు సభ్యులుగా ఉన్నారు. కమిటీకి బీజేపీ ఎంపీ పీపీ చౌదరి నేతృత్వం వహిస్తున్నారు.మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, పురుషోత్తం రూపాలా, మనీశ్ తివారీ, ప్రియాంక గాంధీ, బన్సూరి స్వరాజ్, సంబిత్ పాత్రాతో పాటు పలువురు కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ కాల పరిమితి ఏప్రిల్ 4తో ముగియనున్నది. బిల్లుపై ఇంకా చర్చించాల్సిన అవసరం ఉందని సంబంధిత అధికార వర్గాలు తెలిపాయి. ఈ విషయంలో ఇప్పటికే న్యాయ నిపుణులతో కమిటీ చర్చలు జరిపింది. సుప్రీంకోర్టు మాజీ సీజేఐలు జస్టిస్ యూయూ లలిత్, జస్టిస్ రంజన్ గొగోయ్, ప్రముఖ న్యాయవాది హరీశ్ సాల్వే, డిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏపీ షా కమిటీ ఎదుట హాజరైన అభిప్రాయాలను తెలిపారు.

# లైన్ డిపార్ట్మెంట్లు సమన్వయంతో వ్యవహరిస్తూ సీజనల్ వ్యాధులను నియంత్రించాలి

అమరావతి : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే తగినంత మొత్తంలో నిధులను మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలో ఆయన అధ్యక్షతన జరిగిన జిల్లా కలెక్టర్ సమావేశంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అంశంపై ఆయన మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని దోమల ద్వారా సంక్రమించే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలే ప్రాంతాలలో ముందుగానే గుర్తించి, ఆయా ప్రాంతాల్లో యాంటీ లార్వల్ ఆపరేషన్లను విస్తృతంగా నిర్వహించాలన్నారు. మనుషులు వెళ్లలేని ప్రాంతాల్లో డ్రోన్ల ను వినియోగిస్తూ పిచికారి చేయించాలన్నారు. మానవ తప్పిదాల వల్ల ఈ వ్యాదులు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉన్నందున మున్సిపాలిటీ మరియు పంచాయతీరాజ్ శాఖలు ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడ ఇటువంటి కేసు ప్రబలినా ఆ కేసు పై విచారణ జరిపించి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తాగునీరు కలుషితం ద్వారా వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, తాగునీరు కలుషితం కాకుండా తగు ముందస్తు చర్యలను చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.50 లక్షల బోర్లు ఉన్నాయని, వాటన్నిటిని ముందుగానే ఫ్లష్ అవుట్ చేయించాలన్నారు. అయినప్పటికీ త్రాగునీరు కలుషితానికి అవకాశం ఉంటే, ఆయా బోర్లను వెంటనే తొలగించి వాటి స్థానంలో నూతన బోర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడ నీరు కలుషితం కావడానికి వీల్లేదని, ఇందుకై ప్రోటోకాల్ ప్రకారం ఎస్ఓపిని పటిష్ఠంగా అమలుపరచాలని ఆదేశించారు. అదేవిధంగా త్రాగునీటి పైపుల లీకేజీకి ఏ మాత్రం అవకాశం లేకుండా చూడాలని, ప్రత్యేకించి మురుగునీరు, వర్షపు నీటికి త్రాగు నీటి సరఫరా పైపులు ఏమాత్రం ఎక్స్పోజ్ కాకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్రాగు నీటి వనరులన్నిటిని ముందుగానే క్లోరినేషన్ చేసుకునే అంశంపై మున్సిపాలిటీ మరియు పంచాయతీరాజ్ శాఖలు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరిపాలన పరమైన లోపాల వల్లే సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని,అందుకు ఏ మాత్రం అవకాశం లేకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. అవసరమైన నిధులను తగినంత మొత్తంలో మంజూరు చేస్తామని, తాగునీరు మాత్రం కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ఆహారం కూడా కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత మన పై ఉందని, ఇందుకు వ్యవసాయ, పౌరసరాలు, ఆరోగ్య శాఖల మంత్రుల బృందం ఈ అంశాన్ని ఇప్పటికే పర్యవేక్షిస్తున్నది అన్నారు. సురక్షితమైన ఆహార సరఫరా అంశాన్ని కూడా ఈ బృందమే పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.ఈ మూడు నెలల పాటు వడదెబ్బకు ఎక్కువగా గురి అయ్యే అవకాశాలు ఉన్నందున, ఈ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సాటించాలన్నారు. చల్లని నీటిని సరఫర చేసే చలివేంద్రాలను పెద్ద యెత్తున ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట ఓఆరెస్ ప్యాకెట్లను, మజ్జిగ ప్యాకెట్లు కూడా సరఫరా చేయాలన్నారు.



## గళం మీది కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

గురువారం, మార్చి 27, 2025




## బోర్డు మారేది ఎన్నడు ...?



రాయికల్ మార్చి 26 (ప్రజా కలం ప్రతినిధి) సుమారు గత 10 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన బోర్డు తుప్పు పట్టి పోయినప్పటికీ మార్చడానికి మాత్రం ఎవరు ముందుకు రావడం లేదు. రాయికల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఆసుపత్రికి సంబంధించిన బోర్డును గతంలో అధికారులు ఏర్పాటు చేశారు. అది ఆసుపత్రి ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు తుప్పు పట్టిపోయినప్పటికీ సంబంధిత శాఖ అధికారులు మార్చడమే లేదు. తుప్పు పట్టిపోయిన బోర్డు స్థానంలో కొత్త బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉండగా అధికారులు మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ స్పందించడమే లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొత్త బోర్డును ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## నిరుపయోగంగా చేతిపంపు

### - మరమ్మత్తులకు దిక్కేలేదు.. పట్టించుకునే నాధుడే లేడు

### - బాగు చేయాలని కోరుతున్న బాటసారులు



రాయికల్, మార్చి 25 (ప్రజా కలం ప్రతినిధి) ఒకప్పుడు బాటసారులు దాహార్తిని తీర్చిన చేతి పంపు పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. ప్రధాన రహదారి పక్కనే చేతి పంపు ఎంతోమందికి మంచినీటిని అందించింది. కానీ నేడు మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో చేతిపంపు ఉన్నప్పటికీ అది నిరుపయోగంగా మారింది. రాయికల్ మండలం రామాజీ పేట్, భూపతిపూర్, మూటపెల్లి చౌరస్తాలో గల చేతి పంపు చాలా సంవత్సరాలుగా బాటసారులు దాహార్తి తీరుస్తున్న ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం ఆ చేతి పంపు నిరుపయోగంగా మారింది. పనిచేస్తున్నన్న బోరుబావి చుట్టూ మట్టి చేరడంతో పనిచేయకుండా చేతిపంపుపోయింది కూరుకు పోయింది. గతంలో బస్సుల కోసం వేచి చూసే వారికి, ప్రయాణికులకు వేసవిలో దాహం తీర్చేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉండేది. గతంలో ఇక్కడ రోడ్డు వేసే సమయంలో ఈ చేతి పంపుపోవడం పైకి లేపక పోవడంతో ప్రస్తుతం మట్టిలో కురుకుపోయింది. దీంతో ఆ చేతి పంపు నిరుపయోగంగా మారడంతో బాటసారులు దానిని వినియోగించుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా చేతిపంపు పైకి లేపి అవసరమైన మరమ్మత్తులు చేస్తే అక్కడికి వచ్చే ప్రయాణికులకు ఉపయోగపడుతుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చేతి పంపును వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.

## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక



ఎండపల్లి, మార్చి 26 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లోని గుల్లకోట గ్రామాని కి చెందిన అరిగెల వైశాలి ఈనెల 09.03.2025 ఆదివారం రోజున హ్యాండ్బాల్ అసోసియేషన్ తెలంగాణ ( హెచ్ఏఐ ) ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్ బి స్టేడియం లో జరిగిన సెలెక్షన్ ట్రయల్స్ జూనియర్ బాలికల విభాగం లో అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయి నట్లు హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వద్దూరి రాజేందర్ జిట్టబోయిన శ్రీను, తెలిపారు. తను ఈ నెల 26 నుండి 29 వ తేదీ వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లక్నో లో జరిగే 47 వ జాతీయ స్థాయి జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ పోటీల లో పాల్గొంటుంది. వీరి ఎంపిక పట్ల మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు, సాన యాదిరెడ్డి ఎంఈఓ గుండేటి రామచంద్రం మాజీ సైనికులు మూడుగంటి వెంకటరమణారెడ్డి, ఓజ్జల మహేష్,సీనియర్ క్రీడాకారులు బాస మహేష్ జైనపురం సాయికుమార్, మౌనిక, సన ప్రజా ప్రతినిదులు గ్రామస్తులు అభి నందనలు తెలిపారు.

## ఉద్యోగాల కల్పనలో కేంద్ర ప్రభుత్వం విఫలం

### - ఢిల్లీలో పెద్దపల్లి యూత్ కాంగ్రెస్ పోరు

### - యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్



పెద్దపల్లి,మార్చి 26:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

యువతకు ఉద్యోగాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని యువజన కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్ విమర్శించారు.జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం పార్లమెంటు ముట్టడి కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్లకార్డులు చేతబూని,కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.
యువతకు ఉద్యోగాలు కల్పించాలనే డిమాండ్‌తో వారు పార్లమెంటు భవనం వైపు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్ మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేయడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విఫలమయ్యారని ఆరోపించారు.నిరుద్యోగులతో చెలగాటమాడితే సహించేది లేదని,వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేకుంటే దేశవ్యాప్తంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నవోదయకు కృష్ణవేణి విద్యార్థి ఎంపిక



రుద్రంగి, మార్చి 26, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో 5 వ తరగతి చదువుతున్న మండల కేంద్రానికి చెందిన దారిశెట్టి అఖిరనందన్ జవహార్ నవోదయ 6వ తరగతికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్ తెలిపారు. అఖిరనందన్ జవహార్ నవోదయ కు ఎంపిక కావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ ఏలిగెటి నరేష్ డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## ప్రభుత్వ భూములలో ఆక్రమణల తొలగింపుకు కట్టుదిట్టమైన చర్యలు

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,

### - కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

కాల్వశ్రీరాంపూర్,మార్చి 26:(ప్రజా కలం ప్రతినిధి)రెవెన్యూ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో విస్తృతంగా పర్యటించారు.మండల హెడ్ క్వార్టర్ లో ఉన్న ప్రభుత్వ భూములను సందర్శించారు,ప్రభుత్వ భూములు ఎక్కడైనా కబ్జాకు గురైతే వెంటనే విడిపించాలని,కబ్జాదారుల చెర నుంచి భూమి తొలగించి ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహసిల్దార్ ఆదేశించారు.ఈ పర్యటనలో తహ సిల్దార్ జగదీశ్వర్ రావు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీ హక్కుల పరిరక్షణకు పోరాట వేదిక ఏర్పాటు




పెద్దపల్లి,మార్చి 26:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదికను ఏర్పాటు చేశారు.బుధవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముడిమడుగుల మల్లన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ ప్రజా సంఘాలు, అస్థిత్వ సంఘాలు,రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని వేదిక కన్వీనర్లుగా ముడిమడుగుల మల్లన్న,మర్రి వెంకటస్వామి,తాళ్లపల్లి లక్ష్మణ్,వెంకట మల్లయ్య,రాజమల్లయ్య,రామిళ్ల బాపు,జిన్నాం ప్రసాద్,లెనిన్,బాలసాని రాజయ్య,దండు అంజన్న,బాపన్న, సతీష్,కొయ్యడ సృజన్,గుమ్మడి కొమురయ్య,శ్రీపతి రాజగోపాల్, టి.రత్నకుమార్,కె.విశ్వనాథ్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్,పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క నారాయణ రావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అటవీ సంపదను కట్టబెట్టే ప్రయత్నం చేస్తోంద ని,దీనివల్ల ఆదివాసీలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరుగుతున్నాయని వారు ఆరోపించారు.ఏప్రిల్ 20న కరీంనగర్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు జూపాక శ్రీనివాస్,గుమ్మడి వెంకన్న,పొన్నం రాజమల్లన్న, బొడ్డుపల్లి రవి,పులిపాక రవీందర్,వెల్తురు సదానందం,నారా వినోద్,రెడ్డిరాజుల సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద బాలికకు ఉచిత వైద్య సహాయం

### - ఆపరేషన్ చేయించి ఆదుకున్న మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు

### - అన్వి ఆసుపత్రిలో బాలికకు శస్త్ర చికిత్స





మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 26 (ప్రజాకలం): మెట్ పల్లి నిత్య సాయి చార్టిబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మరోసారి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. ఇప్పటికే ఎంతోమంది నిరుపేదలకు ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పిస్తూనే 14 సంవత్సరాలు కలిగిన ఓ నిరుపేద కుటుంబానికి చెందిన బాలికకు ఉచిత ఆపరేషన్ నిర్వహించి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించారు. వివరాల్లోకి వెళితే... జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన బీ. భవ్యశ్రీ అను బాలిక రాధా ధర్మరాజుల కుమార్తె. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఎక్కడ చికిత్స చేయించినప్పటికీ తగ్గకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న మెట్ పల్లి నిత్య సాయి చార్టిబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పాప ఆరోగ్య పరిస్థితిని గమనించి తమకు చెందిన హైదరాబాదులోని కొంపల్లిలో గల అన్వి ఉమెన్స్ ఆసుపత్రిలో అడ్మిషన్ ఇప్పించి చికిస్త ప్రారంభించారు. బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం చాతిలో ఏర్పడిన కణతి కారణంగా ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని వారి తల్లిదండ్రులకు వివరించి ఆపరేషన్ చేయాలని సూచించారు. తల్లిదండ్రుల అనుమతి మేరకు ఆపరేషన్ ను విజయవంతంగా పూర్తి చేసి చాతిలో పేరుకుపోయిన కణతిని తొలగించారు. ఈ ఆపరేషన్ కు బయట ఆసుపత్రుల్లో సుమారు రూ. 80 వేల వరకు ఖర్చు అవుతుండగా బాలిక కుటుంబ ఆర్థిక పరిస్థితి గమనించిన ఆసుపత్రి నిర్వాహకులు మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆపరేషన్ ను ఉచితంగానే చేశారు. బాలిక కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి మానవత్వంతో ముందుకు వచ్చి ఉచిత ఆపరేషన్ ను నిర్వహించిన ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ చిట్నేని హేమారెడ్డి రఘులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఉచిత ఆపరేషన్ చేయడానికి ముందుకు వచ్చిన సందర్భంగా మెట్ పల్లి పరిసర ప్రాంత ప్రజలు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## "ఒకే దేశం..ఒకే ఎన్నిక" పై విద్యార్థులకు అవగాహన




పెద్దపల్లి,ఫిబ్రవరి 27:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఒకే దేశం..ఒకే ఎన్నిక విధానం దేశానికి ఎంతో మేలు చేస్తుందని బీజేపీ జిల్లా కన్వీనర్ సోమారపు లావణ్య అన్నారు.బుధవారం పెద్దపల్లిలోని మదర్ థెరీసా ఇంజనీరింగ్ కళాశాలలో ఒకే దేశం..ఒకే ఎన్నిక విధానం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన లావణ్య,కాసిపేట శివాజీ విద్యార్థులకు ఈ విధానంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ ఈ విధానం దేశాభివృద్ధికి,ఆర్థికంగా బలోపేతం చేయడానికి దోహదపడుతుందని అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ దేశ భవిష్యత్తు కోసం కృషి చేస్తున్నారని,పదేపదే ఎన్నికల వల్ల దేశంపై ఆర్థిక భారం పడటంతో పాటు సమయం వృథా అవుతోందని చెప్పారు.ఈ సమస్యలను అధిగమించేందుకు ప్రధాని మోదీ ఒకే దేశం..ఒకే ఎన్నిక విధానాన్ని తీసుకురావడానికి కృషి చేస్తున్నారని వివరించారు.ఈ విధానం దేశ ప్రజలకు మంచి అవకాశమని,యువత రాజకీయాల్లో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.అనంతరం యూత్ పార్లమెంటరీ స్పీకర్స్ జిల్లా ఎంపికల్లో ఎంపికైన కళాశాల విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్,స్టేట్ కౌన్సిల్ సభ్యుడు సుల్వా లక్ష్మీనారాయణ,పెద్దపల్లి మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్,కన్వీనర్లు కావేటి రాజగోపాల్,శ్రీధర్,కో-కన్వీనర్ మామిడి ఉమేష్,స్వామి,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

### కోడిపుంజులపల్లె ప్రాథమిక పాఠశాల లో

## వార్షికోత్సవ వేడుకలు



ఎండపల్లి, మార్చి 26 :(ప్రజాకలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం కోడిపుంజులపల్లె ప్రాథమిక పాఠశాల లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు స్టేజి పైన విద్యార్థిని విద్యార్థులు నృత్యాలు ఆట పాటలు డ్యాన్సులు ఉపాధ్యాయు లను తల్లిదండ్రులను మైమరిపించే విధంగా కన్నుల పండుగ లాగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలోతు జ్యోతి తాటికొండ అరుణ అంగన్ వాడి టీచర్ పుష్పల ఆయా చీకటి శ్యామల పాఠశాల తల్లిదండ్రుల కమిటీ, మాజీ చైర్మన్‌లు గుండ గంగయ్య మూల శ్రీనివాస్ బైరిఅంజలి దాసరి స్వామి జల్లెల రాజు జక్కుల స్వామి మూల రమేష్ లావణ్య సుజాత మమత శిరీష సువర్ణ సౌందర్య శ్యామల కవిత సౌజన్య వంట మనిషి జక్కుల కొమరవ్వ పాఠశాల స్వీపర్ మామిడిపెల్లి రాజేశ్వరి విద్యార్థిని విద్యార్థులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలోతు జ్యోతి తెలిపారు.

## బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా గూడం జనార్ధన్ రెడ్డి



పెద్దపల్లి,మార్చి26:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం మీర్జంపేటకు చెందిన గూడం జనార్ధన్ రెడ్డిని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ప్రకటించారు. సాధారణ రైతు కుటుంబం నుండి వచ్చిన జనార్ధన్ రెడ్డి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ,రైతుల పక్షాన నిలిచి పోరాటాలు చేయడంలో ముందున్నారని కొనియాడారు.ఈ నియామకం ద్వారా పార్టీ మరింత బలపడుతుందని సంజీవరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డికి,తన నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్,ఎంపీ ఈటల రాజేందర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి మరియు పార్టీ నాయకులకు జనార్దన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని,రైతులకు మరింత చేరువయ్యేందుకు ప్రయత్నిస్తానని ఆయన పేర్కొన్నారు.గూడం జనార్ధన్ రెడ్డి నియామకంతో కాల్వశ్రీరాంపూర్ మండల బీజేపీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది.

## పట్టణ పారిశుద్ధ్యానికి ప్రజలు సహకరించండి

### - మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



పెద్దపల్లి, మార్చి 26:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పట్టణంలోని అన్ని వార్డులలో పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ బుధవారం పలు వార్డులలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా ప్రతిరోజూ రెండు వార్డులలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది,చెత్త ఆటో రిక్షాలు,చెత్త ట్రాక్టర్లు ప్రతిరోజూ వార్డులలో తిరుగుతున్నప్పటికీ,ప్రజలు చెత్తను,ప్లాస్టిక్ కవర్లను,సీసాలను మురికి కాలువల్లో వేస్తున్నారని,దీనివల్ల మురికి నీరు వెళ్లకుండా నిలిచిపోయి,దోమలు వృద్ధి చెంది రోగాలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించి,చెత్తను,ప్లాస్టిక్ కవర్లను,సీసాలను వేరుచేసి చెత్త రిక్షాలకు అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అలాగే అమర్ నగర్ నుండి పెద్ద మజీదు వరకు జరుగుతున్న అమృత్ 2 పైప్ లైన్ పనులను ఏఈ సతీష్ తో కలిసి ఆయన పరిశీలించారు.పైప్ లీకేజీ పనులను త్వరగా పూర్తి చేసి పట్టణ ప్రజలకు,ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని నీటి సరఫరా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఈ సతీష్,వార్డు ఆఫీసర్ సుధీర్,వర్క్ ఇన్స్పెక్టర్ బండి అనిల్ కుమార్,మున్సిపల్ సిబ్బంది బొంగోని అనిల్,వునుకొండ మధు పాల్గొన్నారు.

# పదేళ్లలో ఇండియా జీడీపీ డబుల్

భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలపడుతోంది. గతంతో పోలిస్తే ఆర్థిక వృద్ధి గాడిలో పడింది. కాస్త మందగమనం ఉన్నప్పటికీ.. అనేక విషయాల్లో భారత ఆర్థిక వ్యవస్థ ముందంజలోనే ఉంది. ఈ క్రమంలో ఈజ25లో భారతదేశ జీడీపీ వృద్ధి గత 10 సంవత్సరాలలో రెట్టింపు అయింది. 2015లో 2.1 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి 4.3 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా వేయడం జరిగింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి విడుదల చేసిన డేటాలో ఈ సమాచారం ఇచ్చారు. ఆర్థిక వ్యవస్థ వేగంగా వృద్ధి చెందడం వల్ల, భారతదేశ జీడీపీ 2025లో జపాన్, 2027లో జర్మనీ కంటే ముందు వరుసలో నిలవనుంది. ఐఎంఎఫ్ డేటా ప్రకారం భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. ఇది విధాన సంస్కరణలు, బలమైన ఆర్థిక వృద్ధి కారణంగా పేర్కొంది. 10 సంవత్సరాలలో భారతదేశం తన స్థూల దేశీయోత్పత్తిని రెట్టింపు చేసి 105 శాతం వృద్ధిని నమోదు చేసిందని ఐఎంఎఫ్ డేటా తెలిపింది. 2015లో 2.1 ట్రిలియన్ డాటర్ల నుండి 2025లో 4.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. గతంలో పోల్చితే, అదే కాలంలో అమెరికా 66 శాతం, చైనా జీడీపీ 44 శాతం పెరిగాయి. దీంతో, భారతదేశం ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్ (30.3 ట్రిలియన్ డాలర్లు), చైనా (19.5 ట్రిలియన్ డాలర్లు), జర్మనీ (4.9 ట్రిలియన్ డాలర్లు), జపాన్ (4.4 ట్రిలియన్ డాలర్లు) తర్వాత ప్రపంచంలో పరంగా ఐదవ అతిపెద్ద దేశంగా భారత్ నిలిచింది. ఐఎంఎఫ్ డేటా ప్రకారం, గత దశాబ్దంలో జపాన్ జీడీపీ సున్నాగా పెరగడంతో, భారతదేశం త్వరలో జపాన్‌ను అధిగమించనుంది. గత దశాబ్దంలో యునైటెడ్ కింగ్‌డమ్ జీడీపీ 28 శాతం వృద్ధి చెందగా, ఫ్రాన్స్ జీడీపీలో 38 శాతం వృద్ధిని సాధించింది. 2015లో 2.4 ట్రిలియన్ డాలర్ల నుండి 2025 నాటికి 3.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. 50 శాతం కంటే ఎక్కువ జీడీపీ వృద్ధిని సాధించిన ఇతర అగ్ర ఆర్థిక వ్యవస్థలు రష్యా (57 శాతం), ఆస్ట్రేలియా (58 శాతం), స్పెయిన్ (50 శాతం)గా ఉన్నాయి. భారతదేశ జీడీపీ వృద్ధిని అపూర్వమైన రేటుతో చూపిస్తున్న డేటాను బిజెపి మంత్రి అమిత్ మాల్వియా తన అధికారిక చీ పోస్ట్ ద్వారా పంచుకున్నారు. ఈ వృద్ధి వేగం భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక సూపర్ పవర్‌గా నిలబెట్టింది. 2025 నాటికి జపాన్‌ను, 2027 నాటికి జర్మనీని అధిగమిస్తుందని బీజేపీ నాయకుడు అమిత్ మాల్వియా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో షేర్ చేసిన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ అసాధారణ విజయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి, ఆయన ప్రభుత్వ అవిశ్రాంత కృషికి నిదర్శనమని మాల్వియా పేర్కొన్నారు. చురుకైన ఆర్థిక విధానాలు, సాహసోపేతమైన నిర్మాణాత్మక సంస్కరణలు, వ్యాపారాన్ని సులభతరం చేయడంపై అవిశ్రాంత దృష్టి ద్వారా, మోదీ ప్రభుత్వం భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా మార్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మునుపటి ఏ ప్రభుత్వం సాధించని విజయం ఇది అని అమిత్ మాలవ్య అన్నారు. మార్చి నెల ప్రారంభంలో, భారతదేశం వివేకవంతమైన విధానాలను ప్రశంసిస్తూ, ఐఎంఎఫ్ కార్యనిర్వాహక బోర్డు, దేశం బలమైన ఆర్థిక పనితీరు 2047 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మారడానికి కీలకమైన సంస్కరణలను స్వీకరించడంలో సహాయపడుతుందని పేర్కొంది. అధిక-నాణ్యత ఉద్యోగాలను సృష్టించడానికి, దేశంలో పెట్టుబడులను ఆకర్షించడానికి నిర్మాణాత్మక సంస్కరణలు చాలా కీలకమని ఐఎంఎఫ్ కార్యనిర్వాహక బోర్డు పేర్కొంది. దేశ జీడీపీలో ప్రైవేట్ వినియోగం వాటా పెరిగినందున దేశ ఆర్థిక వృద్ధి మరింత సమతుల్యంగా మారుతోందని ఇటీవల విడుదలైన క్రిసిల్ నివేదిక వెల్లడించింది. 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో ముందస్తు అంచనాలో 10 బేసిస్ పాయింట్లు స్వల్పంగా సవరించి 6.5 శాతానికి చేర్చడం జరిగింది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన వాస్తవ వృద్ధి కరోనా మహమ్మారికి ముందు దశాబ్దంలో వచ్చిన సగటు 6.6 శాతానికి చేరువైంది. సవరించిన వృద్ధి గణాంకాలపై క్రిసిల్ చీఫ్ ఎకనామిస్ట్ ధర్మకీర్తి జోషి మాట్లాడుతూ.. గత ఏడాది వృద్ధిలో 100 బేసిస్ పాయింట్లు పెంచి 9.2 శాతానికి సవరించిన తర్వాత ఈ పెరుగుదల సాధ్యమైందని అన్నారు. సాధారణ రుతుపవనాలు, తక్కువ ఆహార ద్రవ్యోల్బణం, ప్రస్తుత ద్రవ్య చక్రంలో 75-100 బేసిస్ పాయింట్ల రేటు కోతలు వంటి అంశాల కారణంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి సాధించే అవకాశం ఉందని అంచనా వేశారు. దేశంలో ప్రైవేట్ వినియోగం నానాటికీ పెరుగుతుంది. ఇది ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ, గృహ పెట్టుబడులు రెండూ వేగంగా అభివృద్ధి చెందాయి. అయితే భారత్‌లో కార్పొరేట్ పెట్టుబడులు ఇంకా ఆశించినంతగా పుంజుకోలేదు. కొనసాగుతున్న సుంకాల యుద్ధాలు, చైనా దంపింగ్ భయం కారణంగా కార్పొరేట్ రంగం పెట్టుబడులపై అంతగా ఆసక్తి చూపడం లేదు. టారిఫ్‌ల వల్ల వచ్చే నష్టాల సంక్లిష్టత ఇప్పటికే ప్రారంభమైంది. రాబోయే నెలల్లోనూ ఇది కొనసాగే అవకాశం ఉంది. దీంతో మా అంచనాలకు ప్రతికూలతలు సృష్టిస్తుందని జోషి అన్నారు.

## 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి

### - జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా



మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 26 (ప్రజాకలం) :100% ఇంటి పన్ను వసూలు చేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా అన్నారు. కోరుట్ల మున్సిపాలిటీలో బుధవారం అదనపు కలెక్టర్ బి ఎస్ లత ఆకస్మిక తనిఖీ చశారు. ఎల్ ఆర్ ఎస్, ఇంటి పన్ను, ట్రేడ్ లైసెన్సు 100 శాతం పూర్తి చేయాలని సూచించారు.



# ప్రయాణికుల సురక్షిత ప్రయాణం అందించాలి

- భద్రత కోసమే "మై ఆటో ఇస్ సేఫ్" - మెట్ పల్లి పట్టణంలో 346 ఆటోలు క్యుఆర్ కోడ్ తో అనుసంధానం
- ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణలో బాగస్వాములు కావాలి - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్











మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 26 (ప్రజాకలం) : మహిళలు, వృద్ధులు, ప్రయాణికులు సురక్షిత ప్రయాణం, భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన "మై ఆటో ఇస్ సేఫ్" అనే కార్యక్రమంను మెట్ పల్లి పట్టణంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, వృద్ధులు, ప్రయాణికుల సురక్షిత, భద్రత కొరకు మై ఆటో సేఫ్ కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. జగిత్యాల జిల్లాలో సుమారు 4000 లకు పైగా ఆటోలు ఉన్నాయని, ఇప్పటి వరకు 2500 లకు పైగా ఆటోలకు క్యు ఆర్ కోడ్ తో అనుసంధానం చేయడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో మిగతా ఆటోలకు కూడా ఈ యొక్క స్టిక్కరింగ్ వేయడం జరుగుతుందని అన్నారు. కాగా ఈ రోజు మెట్ పల్లి పట్టణంలో సుమారు 346 ఆటోలకు (ఆటో ముందు, వెనక, డ్రైవర్ సీట్ వెనకాల ప్రయాణికులకు కనిపించే విధంగా) స్టిక్కరింగ్ చేయడం జరిగిందని, ప్రయాణికులు ఎవరైనా ఆటోలో ప్రయాణించే ముందు మొదటగా ఆ ఆటోకు ""మై ఆటో ఇస్ సేఫ్" అనే స్టిక్కరింగ్ ఉందా అని గమనించాలని సూచించారు. ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు ఏదేనా సమస్య ఎదురైతే ఆటో డ్రైవర్ సీట్ వెనకాల గల కోడ్ ను స్కాన్ చేసిన వెంటనే అట్టి ఆటో డ్రైవర్ కు సంబంధించిన పూర్తి సమాచారం మీ మొబైల్ నందు కనిపిస్తుంది వాటితో పాటుగా ఎమర్జెన్సీ కాల్,ఎమర్జెన్సీ కంప్లైంట్ ఆప్షన్స్ రావడం జరుగుతుందన్నారు. ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్స్ట్ రూపంలో స్పందించినప్పుడు పోలీస్ వారు ఆ యొక్క సమాచారం ఆదారంగా వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవడం జరుగుతుందన్నారు. కాగా జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేస్తుందన్నారు. ఇందులో భాగంగా ''సురక్షిత ప్రయాణం" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టి తరచూ ప్రమాదాలు సంభవించే ప్రాంతాలను సందర్శిస్తూ వాటి నివారణకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదల నివారణలో ఆటో డ్రైవర్లు కూడా భాగస్వాములై ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాములు, ఆర్టీఓ శ్రీనివాస్, మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్, ఎస్ఐలు కిరణ్ కుమార్, రాజు, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, ఓనర్స్ పాల్గొన్నారు.

### కోన కార్పస్ మొక్కలపై ప్రభుత్వ నిర్ణయం

# హర్షించదగ్గ పరిణామం

### - పార్టీ సీనియర్ నాయకులు ఏం డి రైసుద్దీన్





మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 26 (ప్రజాకలం):పర్యావరణానికి హాని కలిగించే కోణా కార్పస్ మొక్కలను సత్వరమే తొలగించాల్సిందిగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రభుత్వానికి సూచన చేసిన నేపథ్యంలో టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఎండి రైసోద్దిన్ మాట్లాడారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హరితహారం పేరుతో పక్షులు కూడా వాలని కోన కార్పస్ మొక్కలను జాతీయ రహదారి డివైడర్ ల పై విరివిగా పెంచారని, దీనిపై ఆందోళన వ్యక్తం చేసిన టిపిసిసి సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ అప్పట్లో స్థానిక పాలకవర్గాన్ని హెచ్చరిస్తూ కోన కార్పస్ మొక్కల నుండి విడుదలయ్యే కార్బన్ డయాక్సైడ్ మూలంగా ప్రజలలో తీవ్రమైన శ్వాస కోస ఇబ్బందులు తలెత్తి, ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదముందని తెలిపారు. ప్రపంచ దేశాలు సైతం ఈ మొక్కలను నిషేధించారని, పర్యావరణానికి హాని కలిగించే ఈ మొక్కలను నిర్మూలించాలని కొమిరెడ్డి కరంచంద్ అప్పటి పాలకవర్గాన్ని డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజల శ్రేయస్సు కోరే ప్రస్తుత ప్రభుత్వం కోన కార్పస్ మొక్కలను తొలగించాలని నిర్ణయించడం హర్షించదగ్గ పరిణామని ఆనందం వ్యక్తం చేస్తూ కోణార్పస్ మొక్కల పెంపకాన్ని మొదటినుంచి వ్యతిరేకిస్తున్న కొమిరెడ్డి కరంచంద్ చిత్రపటానికి ఈ సందర్భంగా పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది ఎలుముల రాంబాబు, ఖాజా అజీమ్, న్యాయవాది కొమిరెడ్డి శేషు, వేణు, చిదుగు కృష్ణ, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పెంట ప్రణయ్, పట్టణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంఘ గంగాధర్, ఎస్సీ సెల్ మాజీ టౌన్ ప్రెసిడెంట్ బర్ల వంశీ, టీపీసీసీ ఫిషరీస్ డి ఎఫ్ సి ఎస్ పల్లికొండ ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ తైసిన్ మండల అధికార ప్రతినిధి కంతి హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడికి ఆర్థిక సాయం



కాల్వ శ్రీరాంపూర్,మార్చి26:(ప్రజాకలం ప్రతినిధి) తమతో పదవ తరగతి చదువుకున్న స్నేహితుడు ఇటీవల రోడ్డు ప్రమాదనికి గురైన విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు బాసటగా నిలిచారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 1999-2000 ఎస్ఎస్ సి విద్యార్థి బందెల రాజశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో అతడు కుడి కాలు కోల్పోగా,స్పందించిన రాజశేఖర్ తోటి స్నేహితులు బుధవారం రూ.18వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటు మనో ధైర్యాన్ని కల్పించారు. శేఖర్ ను కలిసిన వారిలో జాలిగం రమేష్,పెద్దవేన రాజు,ఎండీ అహ్మద్ పాషా,తనుగుల నవీన్,నాగుల మల్యాల కిషన్,కోట లింగమూర్తి లు ఉన్నారు.

### ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురి కాకుండా

# పకడ్బందీగా చర్యలు తీసుకుంటాం..

### - జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్





జగిత్యాల ప్రతినిధి మర్చి 26 ప్రజా కలంబుధవారం రోజున జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో అక్రమనకు గురైన 90,ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ స్థలాన్ని సందర్శించి సర్వే నెంబర్లు వ్యూ పాయింట్స్ చెక్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 251, 437,సర్వే నెంబర్ కు సంబంధించి 90,ఎకరాల్లో ప్రభుత్వ అసైన్ ల్యాండ్ కు సంబంధించిన సర్వే చేపట్టడం జరిగింది. సర్వే తర్వాత ఏవైతే పట్ట అయినా భూములు ఉన్నాయో అవి అన్నీ కూడా పి ఓ టి యాక్ట్ క్రింద క్యాన్సల్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఏవైతే సెల్ అయి రిజిస్ట్రేషన్ అయినవి ఉన్నాయో అవన్నీ కూడా క్యాన్సిల్ చేయడం జరిగిందని అన్నారు. కావున 90, ఎకరాల్లో ప్రభుత్వ స్థలంలోని సర్వేనెంబర్ 437,251, లో ఆన్ రికార్డు పరంగా గవర్నమెంట్ రికవరీ చేసుకుంది. ప్రభుత్వం పరంగా గవర్నమెంట్ ల్యాండ్ జాబితాలో ఉంది అని అన్నారు. ఇతరులు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వారికి రిజిస్ట్రేషన్ అనేది కాదు అని తెలిపారు. అంతా కూడా ప్రభుత్వ రికార్డ్ జాబితాలో ఉందని అన్నారు. గ్రౌండ్ లెవెల్లో మొత్తం అంత పరిశీలించడం జరిగింది. ముందుగా ఎవరైతే స్థలం కొన్నవారు ఇతరులకు అమ్ముకోవడం అనేది జరిగింది. వాళ్లు ఇక్కడ ఇటుక బట్టి వ్యాపారం చేయడం అంతా కూడా ప్రత్యక్షంగా చూడడం జరిగింది వాళ్లకి ప్రభుత్వం పరంగా వాళ్లందరికీ ఇదివరకే వార్నింగ్ ఇవ్వడం అనేది జరిగింది. కావున చివరి సారీ గా వార్నింగ్ ఇచ్చి వారందరికీ 48 గంటల లోపు ప్రభుత్వ స్థలంలో ఉన్న అంతా కూడా క్లియర్ చేయమని ఆదేశాలు జారీ చేశారు. లేనియెడల ప్రభుత్వ పి ఓ టి యాక్ట్ ప్రకారం ప్రభుత్వ స్థలంలో వారు వ్యాపారాలు చేసుకున్నందుకు గాను వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తం లేదంటే అంతా కూడని జప్తు చేసుకొని సీజు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని తెలిపారు. 48 గంటల లోపు వారికి డెడ్ లైన్ ఇస్తున్నామని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంట ఇన్చార్జి ఆర్డీవో శ్రీనివాస్ ఎమ్మార్వో , శ్రీనివాస్ రూరల్ మండల్ డి ఐ ఓ ల్యాండ్ సర్వే ర్ విఠల్ మండల్ సర్వే ర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి, మంత్రులు, కార్పొరేషన్ చైర్మన్ ల

# చిత్రపటాలకు పాలాభిషేకం



ఎండపల్లి, మార్చి 26 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామం లో పాలాభిషేకం చేశారు ఆర్యవైశ్యులంతా రాజీవ్ యువ వికాస పథకానికి పేద ఆర్యవైశ్యు లను అర్హులుగా ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా హర్షం వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లోని రాజారాంపల్లి లో నిరుపేద ఆర్యవైశ్యులంతా ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే గడ్డం వివేక్, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరిపారు. అనంతరం సముద్రాల రమేష్ గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్య సామాజిక వర్గం లో ఆర్థికంగా వెనుకబడిన పేద ఆర్యవైశ్య యువకులు ఎంతో మంది ఉన్నారని, వారికి రాజీవ్ యువ వికాస పథకంలో అర్హత కల్పించాలని పేద ఆర్యవైశ్య కుటుంబాల సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో రాష్ట్ర మంత్రులకు, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశామని, అంతేకాకుండా ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి, పేద ఆర్యవైశ్య యువకులకు అర్హత కల్పించాలని కోరారు. మా విన్నపం మేరకు పేద ఆర్యవైశ్య యువకులకు రాజీవ్ యువ వికాస పథకంలో అర్హత కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వాని కి రాష్ట్రంలోని పేద ఆర్యవైశ్య కుటుంబాలన్ని రుణపడి ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం నాయకులు రాయించు సదాశివ్, గంప సంతోష్, చౌడారపు సాగర్, చిట్టిమల్ల రమేష్, సంతోష్, మల్యాల శ్రీనివాస్, రవి కిరణ్, ముత్యం శ్రీను, శివకుమార్, వర్షిత, చంద్రశేఖర్, ద్రాక్షపల్లి వెంకటేశం, రావి కంటి లక్ష్మణ్, ఇరుకుల్ల సంతోష్ లు పాల్గొన్నట్లు ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా తెలిపారు.

# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

గురువారం, మార్చి 27, 2025

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి



## విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థికి నవోదయ సీటు

వైరా మార్చి 26(ప్రజా కలం న్యూస్) ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన నవోదయ పరీక్ష ఫలితాలలో ఖమ్మం జిల్లా వైరా విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్లో 5వతరగతి చదువుతున్న సాత్విక్ రన్ అనే విద్యార్థి అత్యంత ప్రతిభను కనబరిచి నవోదయ సీటు సాధించాడు. వైరా మండలం, ముసలిమడుగు గ్రామానికి చెందిన మేడిపల్లి రమేష్, రమ దంపతుల కుమారుడు. నవోదయ విద్యాలయ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ లో సీటు సాధించిన విద్యార్థి సాత్విక్ రన్ ను స్కూల్ కరస్పాండెటెడ్ జయప్రకాష్, స్కూల్ ఉపాధ్యాయులు, మాజీ వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత, గ్రామ ప్రజలు, విద్యార్థి తల్లిదండ్రులు అభినందించారు.



## ఎస్బిఐ లైఫ్ భీమా చెక్కు పంపిణి

బాధితురాలికి చెక్కు అందజేస్తున్న ఎస్బిఐ లైఫ్ డివిజన్ మేనేజర్ మూల అనిల్, సీనియర్ టెరిటోరి మేనేజర్ పల్లికొండ రాజేందర్



రాయికల్ మార్చి 25 (ప్రజా కలం ప్రతినిధి ) రాయికల్ మండల కేంద్రంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన చడాల గంగారెడ్డి అనే వ్యక్తి గత కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడు గంగారెడ్డి ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్సులో స్మార్ట్ హంసఫర్ పాలసీని రూ, 25 వేయిల ప్రీమియంతో తీసుకున్నాడు. రెండు ప్రీమియంలు చెల్లించిన గంగారెడ్డి గుండెపోటుతో మృతిచ్చేందగా అతని భార్య జ్యోతికి ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ రూ, రెండు లక్షల యాభై వేయిల భీమా చెక్కును బుధవారం ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ జగిత్యాల డివిజనల్ మేనేజర్ మూల అనిల్, సీనియర్ టేర్రిటరీ మేనేజర్ పల్లికొండ రాజేందర్ అందజేశారు. బాధిత కుటుంబానికి 2.5లక్షల భీమతో పాటుగా భవిష్యత్తులో చెల్లించాల్సిన ప్రీమియంలు కంపెనీ చెల్లిస్తుంది. కాగా మృతుడి భార్య జ్యోతికి జీవితాభీమా కొనసాగిస్తూ మేట్యూరిటీ బెనిఫిట్స్ ఇవ్వడం జరుగుతుందని సీనియర్ టెర్రిటరీ మేనేజర్ పల్లికొండ రాజేందర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ లైఫ్ సీనియర్ అడ్వైసర్స్ గొల్లపెల్లి హరీష్, హరికృష్ణ, నరేష్, లత మరియు భూపతిపూర్ మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ యాచమనేని మహేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ అమలు కోసం ఏప్రిల్ 2న హలో బీసీ..చలో ఢిల్లీ

-బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాలలో, స్థానిక సంస్థల్లో 42 శాతం ఇవ్వాల్సిందే

-హలో బీసీ..చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

వరంగల్ మార్చి 26(ప్రజా కలం న్యూస్)

బీసీ రిజర్వేషన్ల అమలు కోసం చేస్తున్న పోరాటం గల్లీలో ముగిసింది..ఇక ఢిల్లీలో చేపడుతున్నామని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ



వేణుగోపాల్ గౌడ్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఏప్రిల్ 2న చేపట్టిన హలో బీసీ..చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ను బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ఆయన హన్మకొండలోని నక్కల గుట్టలో గల హరిత హెూటల్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల్లో 42 శాతం కల్పించాలని కోరుతూ ఏప్రిల్ 2న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. బీసీ రిజర్వేషన్ల చట్టం కోసం గల్లీలో పోరాటం ముగిసిందని, ఇక ఢిల్లీలో పోరాటం చేయబోతున్నామన్నారు. చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో దేశంలోని 29 రాష్ట్రాల నుండి ఢిల్లీని బీసీల దండు ముట్టడించబోతుందని తెలిపారు. ఏప్రిల్ 2వ తేదిలోగా కేంద్ర ప్రభుత్వం 42 శాతం బీసీ బిల్లు కేంద్రం ఆమోదిస్తే విజయోత్సవ సభ పెడతామన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తే కేంద్రంలోనే అగ్గి రాజేస్తామని హెచ్చరించారు. బీసీ నినాదాన్ని ఇక ఎవ్వరూ ఆపలేరన్నారు. బీసీలను అణగదొక్కాలని చూస్తే వదిలిపెట్టబోమన్నారు. బీసీలు సర్పంచులు, కౌన్సిలర్లు కూడా కారాదని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీసీలకు అన్యాయం చేస్తే వెంటాడుతాం..మేలు చేస్తే గుండెల్లో దాచుకుంటామన్నారు. మా పోరాటంతోనే 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని హైకోర్టు తీర్పునిచ్చిందన్నారు. హలో బీసీ..చలో ఢిల్లీ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి మహిళలు, విద్యార్థులు, యువకులు, బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చు ఆనందం, దాడి మల్లయ్య యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాసాగోని అశోక్, అరేగంటి నాగరాజు, పెరుమాండ్ల అనిల్, మారపెల్లి సమ్మయ్య, తంగళ్లపెల్లి రమేష్, పంజాల మధు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న తుంబురు దయాకర్ రెడ్డి

పాలేరు మార్చి 26(ప్రజా కలం న్యూస్) పాలేరు బుధవారం ఎధులాపురం మున్సిపాలిటీ, వరంగల్ క్రాస్ రోడ్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించిన రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి.శ్రీనివాస రెడ్డి,క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ శ్రీ తుంబురు.దయాకర్ రెడ్డి, ఎధులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ళ.శ్రీనివాస్ రెడ్డి ,ఖమ్మం రూరల్ మండల ఎం ఆర్ ఓ రామ్ ప్రసాద్ ,రూరల్ మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు ,ఖమ్మం ఎం పి శ్రీ రామసహాయం.రఘురాం రెడ్డి సహాయకులు కొప్పుల.చంద్ర శేఖర్,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం లో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష ను నెల రోజుల పాటు నిర్వహిస్తారన్నారు.అలాగే వారికి ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారి తో పాటు సాధిక్ అలి , మౌలి సాబ్ ఆరిఫ్ ఖాన్,సాధర్ సాబ్ మన్సూర్ అలీ, గౌస్,హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.




# మహిళా దొంగ అరెస్ట్

100 గ్రాముల బంగారు ఆభరణాలు - 28వేల నగదు స్వాధీనం

24 గంటల్లోనే నిందితురాలి అరెస్ట్ చేసిన పోలీసులు - వివరాలు వెల్లడించిన డీసీపీ కరుణాకర్

పెద్దపల్లి,మార్చి26:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లిలోని పైడబజార్‌లోని ఒక బంగారు దుకాణంలో జరిగిన భారీ దొంగతనం కేసును పెద్దపల్లి పోలీసులు 24 గంటల్లో ఛేదించారు. నిందితురాలిని అరెస్టు చేసి, దొంగిలించబడిన బంగారు ఆభరణాలు మరియు నగదును స్వాధీనం చేసుకున్నారు.బుధవారం ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్ వివరాలను వెల్లడించారు.మార్చి 24న రాత్రి పైడబజార్‌లోని దేవరకొండ కరుణాకర్ అనే వ్యక్తికి చెందిన బంగారు దుకాణంలోకి గుర్తుతెలియని దుండగులు చొరబడి రూ.2.5 లక్షల విలువైన 100 గ్రాముల బంగారు ఆభరణాలు,రూ.40వేల నగదును దొంగిలించారని.దుకాణ యజమాని కరుణాకర్ ఫిర్యాదు మేరకు పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ యాదవ్ నేతృత్వంలో సీసీ టీవీ ఫుటేజీలు,సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా దర్యాప్తు చేపట్టి నిందితురాలు లోకిని తిరుమల (38) అని గుర్తించామని, ఆమెను అరెస్టు చేసి 100 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.28 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ వెల్లడించారు.నిందితురాలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకుందని డీసీపీ తెలిపారు.పెద్దపల్లిలో నేరాలను అరికట్టేందుకు పోలీసులు ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల సహాయంతో






నిందితురాలిని గుర్తించి అరెస్ట్ చేయగలిగామని డీసీపీ తెలిపారు.ఈ కేసును 24 గంటల్లో ఛేదించిన పెద్దపల్లి సీఐ కె.ప్రవీణ్ కుమార్, ఎస్సైలు జె.లక్ష్మణ్ రావు,బుద్దె మల్లేశం,ఏఎస్సై తిరుపతి,కానిస్టేబుళ్లు కె.ప్రభాకర్,ఎం.అనిల్ కుమార్,రాజు, రమేష్‌లను పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్ అభినందించారు.

## రాజీవ్ యువ వికాసం పథకం క్రింద మైనారిటీ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి

- జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జే. రంగారెడ్డి

పెద్దపల్లి,మార్చి 26:(ప్రజాకలం ప్రతినిధి)ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద మైనారిటీ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిజే.రంగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీస్ ముస్లిం,క్రిస్టియన్,సిక్కు,బౌద్ద్,జైన్,పార్శచెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు.ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్,ఆదాయ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం ఫోటో,స్టడీ సర్టిఫికెట్,మొబైల్ నెంబర్,రవాణా రంగ పథకాల కోసం శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్,వ్యవసాయ పథకాల కోసం పట్టాదార్ పాస్ పుస్తకం,దివ్యాంగులు సదరం సర్టిఫికెట్,హానీ కలిగించే సమూహ ధృవీకరణ పత్రాలతో ఆన్ లైన్ నందు దరఖాస్తుల సమర్పించాలని అన్నారు.వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 55 సంవత్సరాల వయసు గల వారు,వ్యవసాయ అనుబంధ పథకాలకు 21 నుంచి 60 సంవత్సరాల వయసు గల వారు అర్హులని,మీరు ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50 వేల రూపాయల,పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని అన్నారు. గత 5 సంవత్సరాలుగా మైనారిటీ కార్పొరేషన్ /ప్రభుత్వం నుంచి సబ్సిడీ పొందిన వ్యక్తులు, కుటుంబ సభ్యులు ఈ పథకానికి అనర్హులని తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద మైనారిటీ నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ మైనారిటీ యువత ఆన్ లైన్ పోర్టల్ https://tgobmmsnew.cgg.gov.in వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని,మరిన్ని వివరాలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు గల మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రామగుండం నగరపాలక సంస్థ పై స్పెషల్ ఆఫీసర్ దృష్టి పెట్టాలి

- రామగుండం కార్పొరేషన్ కార్యాలయం అధికార పార్టీ ఆఫీస్ గా మారిందా

- అధికారులు కార్యకర్తలుగా మారిన పరిస్థితి

- తాజా మాజీ 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత-రాజు ఆరోపణ



గోదావరిఖని, మార్చి 26: (ప్రజా కలం ప్రతినిధి) పెద్దపల్లి జిల్లాలో రామగుండం కార్పొరేషన్ కు ఒక ప్రాముఖ్యత ఉందని, కానీ కొందరు అధికారుల నిర్లక్ష్యంతో పరిపాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని 25వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత- రాజు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా సమస్యలు చెప్పుకోవడానికి కార్యాలయానికి వస్తే అధికార పార్టీనా..ప్రతిపక్ష పార్టీనా అని అధికారులు అడగడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఎందుకంటే వారికి అధికార పార్టీ కార్యకర్త అయితేనే ఫలానా డివిజన్ లోని ఎలాంటి సమస్యలైన పరిష్కారం చేస్తామని చెప్పడం మరీ దారుణంగా ఉందన్నారు. ప్రజలు తమ సమస్యలు అధికారులకు విన్నవించేందుకు కార్యాలయానికి వస్తే అధికార పార్టీకి చెందిన నాయకులు గంటల తరబడి కమిషనర్ చాంబర్, ఇతర అధికారుల చాంబర్ లో సరదా ముచ్చట్లు చెబుతూ వ్యంగ్యస్త్రాలతో సామాన్య ప్రజలను మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. తాజా మాజీ కార్పొరేటర్లు ఇతర నాయకులు వచ్చిన సమయంలో కూడా కార్యాలయంలో ఉన్న అధికారులు కూడా ఇదే విధంగా వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. ఈ విషయంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్, రామగుండం నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ అయిన జిల్లా కలెక్టర్ రామగుండం కార్పొరేషన్ కార్యాలయం పరిపాలన వ్యవస్థ పై ప్రత్యేక నిఘా పెట్టి, ఇక్కడున్న అధికారులను పూర్తి స్థాయిలో ప్రజలకు మేలు జరిగే విధంగా చేయాలన్నారు.అదే కాకుండా ఇక్కడ అధికార పార్టీ నాయకులకు అధికారులను డివిజన్లలో ఇష్టారాజ్యంగా మార్చుతూ వారికి నచ్చిన ఆఫీసర్ ను ఒక విధంగా నచ్చని ఆఫీసర్లను ఒక విధంగా బద్నాం చేయడం జరుగుతుందని దీనిపై జిల్లా కలెక్టర్ చర్య తీసుకుని రామగుండం కార్పొరేషన్ ను గాడిలో పెట్టాలని కోరుతున్నామని వారు అన్నారు. లేదంటే ప్రజా క్షేత్రంలో తిరుగుబాటు కాక తప్పదు అని వారు పేర్కొన్నారు.

## భద్రాచలం గ్రామపంచాయతీ ఈఓ పై చర్యలు తీసుకోవాలి

- ఏజెన్సీ చట్టాల్ని తుంగలో తొక్కి ఇస్తారంగా బిల్డింగులు కడుతున్న వాటిపై చర్యలు తీసుకోకుండా వ్యవహరించిన ఈవో

- మరణాలకి కారుకులైన ఈఓపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

- సంబంధిత అధికారులు సహాయక చర్యలు చేపట్టాలి : సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం, మార్చ్ 26 : గత కొంతకాలం నుండి భద్రాచలం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఆఫ్టర్ బిల్డింగులు నిర్మాణాలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులని కలిసి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ చర్యలు శూన్యం గ్రామ పంచాయతీ ఈవోకు అనేక సందర్భాల్లో దరఖాస్తులు చేసిన పై అధికారులు వచ్చినప్పుడు మొరపెట్టుకున్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరించారు. ఆ ఫలితంగా భద్రాచలం పట్టణంలో ఈరోజు బిల్లింగ్ కుప్పకూలి ఏడుగురు మృతికి కారుకులైన గ్రామ పంచాయతీ ఈఓపై సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని. కోరుకుంటున్నాం తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి సహాయక చర్యల్ని చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

## ఆర్మీ అభ్యర్థులకు ఉచిత శిక్షణకై ఎంపిక

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,మార్చి26:(ప్రజాకలం ప్రతినిధి)మార్చి 28న ఆర్మీ రిక్రూట్మెంట్ లో రాత పరీక్షకు,ఫిజికల్ టెస్టుకు ఉచిత శిక్షణ అందించేందుకు అర్హత కలిగిన అభ్యర్థులకు ఫిజికల్,మెడికల్ టెస్ట్ నిర్వహించ పడుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత వరకు ఉద్దేశంలో పెట్టుకొని ఉద్యోగులుగా తీర్చిదిద్దాలని సంకల్పంతో సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియంలో ఆర్మీ అభ్యర్థులకు ఉచిత దేహదారుఢ్య,మెడికల్, వ్రాత పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైన



అభ్యర్థులకు ఉచిత రాత పరీక్షకు సంబంధించిన మరియు శరీర దారుఢ్యము కి సంబంధించిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.మార్చి 28న అర్హత కలిగిన అభ్యర్థులకు ఉచితంగా ఫిజికల్ టెస్ట్,మెడికల్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని,జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకుని ఉద్యోగం సాధించాలని,దీనికి 17 1/2 నుంచి 21 సంవత్సరా ల మధ్య వయసు ఉన్న అభ్యర్థులు అర్హులని,ఆసక్తి,అర్హత గల అభ్యర్థులు నేరుగా స్టేడియం కి వచ్చి పరీక్షలో పాల్గొనవచ్చును కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## న్యాయవాది హత్యను ఖండించిన ఖని న్యాయవాదులు

- న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే ఏర్పాటు చేయాలి

ఖని బార్ అసోసియేషన్ డిమాండ్

గోదావరిఖని, మార్చి 26: (ప్రజా కలం ప్రతినిధి)

హైదరాబాదులో న్యాయవాది ఇజ్రాయిల్ ను నడిరొడ్డుపై హత్య చేయడాన్ని నిరసిస్తూ గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన దీక్ష చేపట్టారు. న్యాయ వ్యవస్థలో భాగంగా బాధితుల పక్షాన న్యాయం చేసేందుకు చట్ట పరిధిలో




బాధితులకు రక్షణగా నిలిచేందుకు న్యాయవాదులుగా తమ వంతు బాధ్యత చేపడుతామని వ్యక్తిగతంగా ఎవరిపై మాకు ఎలాంటి ద్వేషం ఉండదని న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి హేయమైన ఘటనలు జరగకుండా ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని సీనియర్ అడ్వకేట్ వేల్పుల మురళీధర్ యాదవ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్,సీనియర్ న్యాయవాదులు సిహెచ్ శైలజ, జూపాక వెంకటి, సంజయ్ కుమార్, పులిపాక ప్రవీణ్, దాదా సలాం తదితరులు పాల్గొన్నారు.


## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

హనుమకొండ మార్చి 26 ప్రజా కలం ప్రతినిధి హనుమకొండ అంబేద్కర్ భవన్ లో జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం, మహిళా పారిశ్రామిక ఉత్పత్తి ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా జన శిక్షణ సంస్థాన్ చైర్మన్ రాంబాగ్ ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో నడిచే జన శిక్షణ సంస్థాన్ అక్షరాస్యులు, నిరక్షరాస్యులైన ప్రతి మహిళకు వృత్తి నైపుణ్యాలను, సాంకేతిక పరిజ్ఞాన లో శిక్షణ ఇచ్చి మహిళలకు వ్యాపారాలు చేసుకోవడానికి %జీూ% సంస్థ మద్దతు ఇస్తుంది అని మహిళల నాయకత్వంలో వారి విజయాలను, లక్ష్యాలను సాధించి ఆర్థికంగా బలపడడం సాధించడంలో జన శిక్షణ సంస్థాన్ సహాయపడుతుందని అన్నారు. ప్రపంచంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే మహిళలు వరంగల్ జిల్లా మహిళలు మాత్ర మార్చి 8 తో పాటు ఈ రోజు 26 మార్చ్ జరుపుకున్నారు అని అన్నారు.సుమారు 1000 మంది శిక్షణ తీసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు, తరువాత జన శిక్షణ సంస్థాన్ ఉద్యోగులు మరియు బోర్డ్ మెంబెర్స్ ఆధ్వర్యంలో రాంబాగ్ ప్రకాష్ గారికి సన్మానం చేసారు .ఈ కార్యక్రమంలో జన శిక్షణ సంస్థాన్ వైస్ ఏచైర్మన్ డా " టి. శ్రీనివాస్ రఘు బోర్డ్ మెంబెర్స్, టి పి సి సి లేబర్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ సప్పిడి భాస్కర్, కాస నర్సింహా యాదవ్, గోకర్ల లక్ష్మి నారాయణ, సిరిపురం నారాయణ, బాషా, తదితరులు పాల్గొన్నారు.





# ఆపదలో ఉన్నవారిని ఆపద్బాంధవులు మా నాయకులు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్: బిఆర్ఎస్ నాయకులు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) గాజులరామారం డివిజన్ బాలయ్య నగర్ ప్రాంతానికి చెందిన కొరవర నర్సమ్మ భర్త బాసప్ప (36), రంగారెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన కేశవ్ పట్ల అరులప్ప తండ్రి జోసెఫ్ (48) లు గత రెండు రోజుల క్రితం వారి ఆరోగ్య పరిస్థితిపై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని ఆశ్రయించగా వారి ఆర్థిక పరిస్థితి, ఆరోగ్య పరిస్థితిపై చలించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రత్యేక శ్రద్ధతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కొరవర నర్సమ్మ భర్త బాసప్ప (2,00,000/-), రంగారెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన కేశవ్ పట్ల అరులప్ప తండ్రి జోసెఫ్ (2,00,000/-) లకు ఎల్ఓసీ మంజూరు చేయించగా బుధవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయా డివిజన్ల ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు ఎల్ఓసీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక భద్రతనిచ్చేది, ఆరోగ్య భరోసానిచ్చేది సీఎం సహాయనిధి అని, నిరుపేదల ఆరోగ్య బాగోగులకై చలించే మా నాయకులు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేదల అరోగ్య పరిస్థితిపై ఎప్పుడూ ముందుంటారని అన్నారు. ఈకార్యక్రమంలో రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, గాజుల రామారం డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, బాలయ్య నగర్ కాలనీ వెల్ఫేర్ అధ్యక్షులు నగేష్, సీనియర్ నాయకులు ఓంకార్ రెడ్డి, సుధాకర్, అఖిల్, రాజు, కె.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.




## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యలు వెంటనే పరిష్కరించండి.

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) జగద్గిరిగుట్ట డివిజన్ సోమయ్య నగర్ ప్రజలు బుధవారం మంచినీటి, డ్రైనేజీ, ఎలక్ట్రికల్ పోల్ సమస్య లను స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ కి తెలిపారు. కార్పొరేటర్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులతో కలిసి సోమయ్య నగర్ ప్రజల సమస్యలను తెలుసుకొని త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో w.w. వర్క్ ఇన్స్పెక్టర్ రిజ్వన్ డివిజన్ యూత్ అధ్యక్షులు రాయి విగ్నేష్ సోమయ్య నగర్ ప్రజలు నరేష్, సురేష్, రవి, తిరుమలేష్, సంగమ్మ, రమణమ్మ, నాగమణి, రాణి, యాదమ్మ, పాతమ్మ, కీర్తన, లింగమ్మ, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

వలిగొండ మార్చి 26 ప్రజాకలం:మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగని ప్రముఖ పారిశ్రామిక వేత్త సురకంటి మురళీధర్ రెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని సంగెం



గ్రామంలోని రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా స్థానిక మసీద్ లో ముస్లీంలు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఉపవాసం విడిచి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లీంలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు హిందు సోదరుకులకు ఇఫ్తార్ లో పాల్గొన్న ముస్లీంలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కీసరి రాంరెడ్డి, కాసుల కృష్ణ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు వరికుప్పల మల్లేశం,జక్కుల వెంకటేశం,గంగాపురం లింగస్వామి,కీసరి కిరణ్ రెడ్డి, మల్లారెడ్డి,పన్నాల శ్రీనివాస్ రెడ్డి,ఎల్కపల్లి నరసింహ, పన్నాల వాసుదేవ రెడ్డి, తాడూరి లింగస్వామి, ఉండాటి వెంకటేశం,కొమిరె నాగార్జున,జహంగీర్,మదార్, ఖాదర్,ఇమామ్,సైదులు, బుర్హాన్,తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి సాయం

వలిగొండ మార్చి 26 ప్రజాకలం:మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన కందుల నవీన్ తల్లి కందుల పద్మ అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం జరిగిన దశదిన కర్మకు నవీన్ తో పాటు చదువుకున్న పదవ తరగతి స్నేహితులు ఒక క్వింటాల్ బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో కొండం అశ్విన్ కుమార్, చిట్టబోయిన ఉపేందర్,కదిరేణి సురేష్,కొలిచెలిమి గణేష్,పాశం సూర్యప్రకాష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు



## బీసీల రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

# ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలి



తలకొండపల్లి మార్చి 26( ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం బీసీ భవన్లో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు తలకొండపల్లి గుజ్జరి రాఘవేందర్ మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇస్తామన్న 42% రిజర్వేషన్లకు వెంటనే చట్టబద్ధత కల్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మీద నెట్టివేయాలని చూస్తే సరైన పద్ధతి కాదని చట్టం చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు వెంటనే రిజర్వేషన్లు పెంచే బిల్లుకు జీవో తీసి గవర్నర్ కు పంపాలని తెలిపారు. గవర్నర్ సంతకం తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి పంచాయతీ ఎన్నికలకు బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ నోటిఫికేషన్ విడుదల చేయాలని తెలిపారు. అలా కాకుండా కేవలం రాజకీయాల కోసం, బీసీలను మళ్ళీ మోసం చేయాలని కుటిల ప్రయత్నాలను మానుకోవాలని తెలిపారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే బడ్జెట్లో బీసీలకు 20వేల కోట్ల రూపాయలు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు వెంటనే బీసీ బందు ప్రకటించి నిరుద్యోగ బిసి యువతకు 25 లక్షల రూపాయల రుణ సహాయం సబ్సిడీ కింద మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 50 సంవత్సరాల బీసీల పోరాట యోధుడు ఆర్ కృష్ణయ్య మీద కొంతమంది పగటి వేషాగాళ్లు ఆయన వద్ద రాజకీయ ఓనమాలు నేర్చుకొని ఆయననే విమర్శించే పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. ఆర్ కృష్ణయ్య గత అనేక సంవత్సరాల పోరాట ఫలితంగా బీసీల కోసం రెండు వేలకు పైచిలుక జీవోలు సాధించారని, 1500 గురుకుల పాఠశాలలు తీసుకువచ్చారని, 6000 సంక్షేమ హాస్టల్ మంజూరు చేపించారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చారని, తద్వారా 30 నుంచి 40 లక్షల మంది విద్యార్థులు నేడు ఉచితంగా విద్యను అభ్యసిస్తున్నారు తెలిపారు. ఆర్ కృష్ణయ్య పోరాటాల ఫలితంగా ఎంతో మంది బీసీలు ఐఏఎస్ ఐపీఎస్ ఐఎఫ్ఎస్ ఉన్నతమైన ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ లు, స్కాలర్షిప్లు, మెస్ బకాయిలు విడుదల చేయాలని నిరంతరం కొట్లాడుతూ... ఎన్నో విజయాలు సాధించిన గొప్ప వ్యక్తి ఆర్ కృష్ణయ్య అని నాయకులు తెలిపారు. అలాంటి వ్యక్తి మీద విమర్శలు చేసే ముందు ఒకటికి పది సార్లు ఆలోచించాలి లేకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే తమ మంత్రి వర్గంలో బీసీలకు సముచిత ప్రాధాన్యత కల్పించాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసే కార్పొరేషన్లలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం చైర్మన్ పోస్టులు ఇవ్వాలని, అసెంబ్లీలో ప్రవేశపెట్టే బడ్జెట్లో బీసీల జనాభా దామాషా ప్రకారం 11వేల కోట్ల బడ్జెట్ను 50వేల కోట్ల రూపాయలకు పెంచి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బిజెపి ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు 10 శాతం పార్లమెంట్లో ప్రవేశం పెట్టింది దానిని రాష్ట్రాలకే అమలు చేస్తే పూర్తి అధికారాన్ని ఇచ్చింది బీహార్ కేరళ తమిళనాడు ఈ డబ్ల్యుఎస్ రిజర్వేషన్లు అమలు చేయడం లేదు. కానీ రేవంత్ రెడ్డి సర్కారు అత్యుత్సాహంతో ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు 10% అమలు చేస్తున్నది. ఉన్నత వర్గాలలో ఎంతమంది పేదలు ఉన్నారు వారి జనాభా ఎంత అని ఎన్నోసార్లు లెక్కలు తీయాలని బీసీ సంఘాలు అడిగిన ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కార్యదర్శి కరవరగ సభ్యులు బీసీ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాంబశివుని 14 వ వర్ధంతి

వలిగొండ మార్చి 26 ప్రజా కలం:మాజీ మావోయిస్టు నేత,బీఆర్ఎస్ పార్టీ మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు కొనపూరి సాంబశివుడు అలియాస్ కునపూరి అయిలయ్య 14 వ వర్ధంతి వేడుకలను మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలోని ఆయన స్మారక స్థూపం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు.సాంబశివుని వర్ధంతి కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి,రాష్ట్ర గొర్రెల, మేకల అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ లు పాల్గొని సాంబశివుని స్మారక స్థూపం వద్ద పూల మాలలు వేసి ఘనంగా నివాళర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంబశివుడు బడుగు బలహీణ వర్గాల అభ్యున్నతికి,పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా నిరుపేదల పక్షాణ పోరాటం చేసిన ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలిని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమమలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి,రాష్ట్ర నాయకుడు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్ రెడ్డి,మొగుళ్ల శ్రీనివాస్,పనుమటి మమత నరేందర్ రెడ్డి,కొమిరెల్లి సంజీవరెడ్డి,కునపూరి కవిత, దేగల పాండరి,కునపూరి స్వర్ణలత,జానీ అఫ్రోజ్,నారి మల్లేశం,గూడూరు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యాద్రి పై హుండి లెక్కింపు.

వలిగొండ మార్చి 26 ప్రజాకలం:మండలంలోని వెంకటాపురం గ్రామ పరిధిలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి వేములకొండ దేవస్థానం కొండపై హుండీలను బుధవారం లెక్కించారు.4



నెలల 10 రోజులకు గాను హుండీల ద్వారా 18,34, 871/-రూపాయల ఆదాయం సమకూరిందని,శ్రీ వారి కల్యాణ మహోత్సవానికి కట్నాల ద్వారా 30,380 /-రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో మోహన్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి,సహాయ కమిషనర్ కార్యాలయ అధికారి నిఖిల్, ఆలయ ధర్మకర్తలు,అర్చకులు, సిబ్బంది,భక్తులు, మహబూబాబాద్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజే 143 నూతన మండల కమిటీ ఎన్నిక

అడ్డగూడూరు 26 (ప్రజాకలం ప్రతినిధి )

అడ్డగూడూర్ మండల కేంద్రంలో నూతంగా యుడబ్ల్యూజే 143 మండల కమిటీని బుధవారం ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీకి అధ్యక్షులుగా తెలంగాణ కేసరి పత్రిక విలేకరు మంటిపల్లి సతీష్ యాదవ్ ,ప్రధాన కార్యదర్శిగా నీర్మాల వెంకటేష్,ఉపాధ్యక్షులుగా చిత్తలూరి సుధాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులు కడియం నాగయ్య, బాలెంల విద్యాసాగర్,కార్యదర్శిగా మార్త రమేష్, సహాయ కార్యదర్శి పెకడపల్లి శివకుమార్, సంయుక్త కార్యదర్శి చింత సుధాకర్, కార్యవర్గ సభ్యులు ,చిన్నం వెంకన్న,పనుమటి సైదులు, మందుల నర్సయ్య,నీర్మాల సందీప్, బాలెంల పరుశురాములు, బాలెంల కళ్యాణి దుర్గయ్య లు నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ తనను మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. రానున్న రోజుల్లో జర్నలిస్టుల కు, మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సమస్యలపై జర్నలిస్టు సమస్యలపై తన వంతు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.



# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం



అడ్డగూడూర్ మార్చి 26( ప్రజా కలం ప్రతినిధి )

అడ్డగూడూర్ మండల కేంద్రం లో బుధవారం నాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు కొప్పుల నిరంజన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అడ్డగూడూరు మండలంలోని 19 గ్రామ పంచాయతీలకు సంబంధించినటువంటి సభ్యులందరి ఆధ్వర్యంలో అర్ధవార్షిక పరిపాలన నివేదికను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు 540 మందికి నాలుగు కోట్ల 42 లక్షల 37వేల 725 రూపాయలు అయినట్లుగా తెలియజేశారు, నూతన రుణమాఫీలను 150 మంది సభ్యులకు గాను ఒక కోటి 19,22,500 రూపాయలను అందించినట్లు తెలియజేశారు, అదేవిధంగా సహకార సంఘం లో నూతన సభ్యత్వలను అందిస్తున్నా మని, ఇట్టి అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల రైతులు వినియోగించుకోవాలని అదేవిధంగా ఎల్ టి లోను పొందిన రైతులు క్రాప్ లోనుగా మార్చుకునే వెసులుబాటును కల్పించినట్లు గాను తెలియజేశారు, సబ్సిడీలతో వ్యవసాయ పరికరాల పనిముట్లను అందిస్తున్నట్లుగా తెలియజేశారు. నూతన రుణాలను కూడా ఇస్తున్నట్లుగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో అడ్డగూడూరు మండల పిఏసిఎస్ ఉపాధ్యక్షుడు చేడ చంద్రయ్య, టిపిసిసి రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మలగోటి జోజి, మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి డైరెక్టర్లు విద్యాసాగర్, సోమయ్య, అడ్డగూడూరు మండలం పిఎసిఎస్సి డైరెక్టర్లు నాయకులు శ్రీనివాస్ రెడ్డి,బాలెంల సైదులు,వివిధ గ్రామాల రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట తహసిల్దార్ గా అనిత బాధ్యతల స్వీకరణ

యాదగిరిగుట్ట , మార్చి 26 ( ప్రజా కలం ప్రతినిధి )

రాజపేట మండల తహసిల్దార్ గా సీసీఎల్ నుండి బదిలీపై వచ్చిన అనిత బుధవారం బాధ్యతల స్వీకరించారు. గత నెల 15వ, తేదీన విధులు నిర్వర్తిస్తున్న దామోదర్ నకిలీ ఏసీబీ వారు బెదిరించగా వారికి 2,80,000 రూపాయలు ఆన్లైన్లో దామోదర్ కుమారుని ద్వారా పంపి బంగపడి, ఆరోపణలు ఎదుర్కోగా 18వ, తేదీ సీసీఎల్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో ఫిబ్రవరి 19వ, తేదీ నుండి రాజపేట తహసిల్దార్ ఫుల్ అడిషనల్ చార్జిగా నాయబ్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి వ్యవహరిస్తున్నారు. సీసీఎల్ నుండి బదిలీపై వచ్చిన అనిత బుధవారం రాజపేట తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు.





మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేఖా బోయలపల్లిని నార్కెట్ పల్లి వివేరా హెూటల్ లో మర్యాదపూర్వకంగా కలిసిన నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు కత్తుల కోటి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి గోపాల్

నార్కెట్ పల్లి (ప్రజాకలం ప్రతినిధి):



## బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్

అడ్డగూడూర్ మార్చి 26 (ప్రజాకలం ప్రతినిధి )

అడ్డగూడూరు మండల పరిధిలోని లక్ష్మీదేవికాలువ గ్రామానికి చెందిన పార్రేపాటి వెంకటేష్ గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించాడు. భారత రాష్ట్ర సమితి పార్టీ యొక్క క్రియాశీలక సభ్యత్వం పొందినటువంటి కార్యకర్త కావడంతో వెంటనే స్పందించిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ మృతి చెందిన కార్యకర్త కు సంబంధించిన ఎఫ్ ఐ ఆర్ కాపీలు మరియు పోస్టుమార్టం రిపోర్టులను భారత రాష్ట్ర సమితి పార్టీ ఇన్సూరెన్స్ విభాగానికి పంపడం జరిగింది. దీని తో మృతి చెందిన కార్యకర్త కి భారత రాష్ట్ర సమితి పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును మృతుడి కుటుంబ సభ్యులకు 2,00,000/-(రెండు లక్షల రూపాయల) చెక్కును అందజేశారు.ఇట్టి అడ్డగూడూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మాజీ పిఎసిఎస్ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు మరియు టిఆర్ఎస్ విద్యార్థి యువ నాయకులు బాలెంల అరవింద్ పార్టీ నాయకులు పాశం విష్ణు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించిన డీఈవో కందుల సత్యనారాయణ

### గణిత పరీక్షకు 8620 మంది హాజరైనట్లు చెప్పిన డీఈవో

యాదగిరిగుట్ట, మార్చి 26 ( ప్రజా కలం ప్రతినిధి )

రాజపేట మండలంలోని మూడు ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాలను బుధవారం జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాజపేటలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల, రఘునాథపురంలోని పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించి పరిసరాల పరిస్థితులను పరీక్షల నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఎంఈఓ చందా రమేష్ ద్వారా హాజరు వివరాలను, కేంద్రాలలో విద్యార్థుల సంఖ్యను పరిస్థితులను అడిగి తెలుసుకుని అభినందించారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా రాజపేట మండలంలోని మూడు కేంద్రాలలో పరీక్షలు కొనసాగడం పట్ల ఆయా




పాఠశాలల పరీక్షల చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్లను అభినందించారు. డిఇఓ వెంట ఎంఈఓ చందా రమేష్ ఉన్నారు. ఆయా పరీక్షా కేంద్రాలలో రాజపేట బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్షల చీఫ్ సూపర్డెంట్ ఎం. శశికుమార్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ఎస్. విజయలక్ష్మి, బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్షల చీఫ్ సూపర్డెంట్ కే. మనోజ్ కుమార్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ బి. వసంత, రఘునాథపురం ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రంలో పరీక్షల చీఫ్ సూపర్డెంట్ జి. కోటిరెడ్డి, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ జె.ప్రభాకర్ లు వున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో నాల్గవ రోజు గణిత పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగిందని, తాను ఆలేరు, రాజపేట మండలాలలోని ఆరు పరీక్షా కేంద్రాలను సందర్శించగా జిల్లాలోని 20 పరీక్ష కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం సందర్శించినట్లు చెప్పారు. మొత్తం 8632 మంది విద్యార్థులకు గాను 8620 మంది విద్యార్థులు గణిత పరీక్ష రాసినట్లు చెప్పారు. ఎలాంటి అవకతవకలు లేకుండా అన్ని పరీక్షా కేంద్రాలలో పరీక్షలు కొనసాగినట్లు చెప్పారు.

## శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ఘనంగా అన్నదానం

శామీర్ పేట / మార్చి 26 ( ప్రజా కలం ప్రతినిధి ) :

శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ఘనంగా అన్నదానం చేశారు. బుధవారం శామీర్ పేట మండలం తూంకుంట మున్సిపల్ ఉప్పర్ పల్లి పరిధిలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ఉప్పరపల్లి ట్రి ట్రాప్ కి చెందిన కీ. శే. గోవింద గారి మాణిక్యం, ధర్మపత్ని ఉమాదేవి ల కుమారుడు శ్రీరామ్, ప్రవళిక దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని అన్నదానం చేపట్టారు. అలాగే బోడుప్పల్ వాస్తవ్యులు కే. శ్రీనివాస్ రావు, జ్యోతి దంపతులు అన్న దానానికి సహకరించారు. వివిధ గ్రామాల భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.



# భద్రాద్రి సీతారాముల కళ్యాణ తలంబ్రాలు ఇంటి వద్దకే చేరుస్తాం

## -హకీంపేట్ డిఎం భవభూతి



శామీర్ పేట / మార్చి 26 ( ప్రజా కలం ప్రతినిధి ) : శ్రీ రామ నవమి సందర్భంగా భద్రాద్రి సీతారాముల కళ్యాణ తలంబ్రాలు అందిస్తున్నట్టు హకీంపేట డిఎం భవభూతి తెలిపారు. బుధవారం శామీర్ పేట మండలం హకీంపేట డిపోలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి సందర్భంగా భద్రాద్రి సీతారాముల కళ్యాణ తలంబ్రాలు సులువుగా ఇంటి వద్దకే వచ్చే విధంగా ఆర్టీసీ ఏర్పాట్లు చేసిందని, ఇందులో భాగంగా ఆర్టీసీ సంస్థ పోస్టర్ ను డిఎం భవభూతి విడుదల చేశారు. ఈ సందర్భంగా డి.ఎం మాట్లాడుతూ..... భద్రాద్రి కళ్యాణంకు వెళ్లలేని భక్తుల కోసం తలంబ్రాలు నేరుగా తమ ఇంటి వద్దకే చేర్చడం జరుగుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

కేవలం రూ 151 రూపాయలు చెల్లించి బుక్ చేసుకుని రసీదు పొందుతే వారి ఇంటికి నేరుగా సీతారాముల కళ్యాణ తలంబ్రాలు పొందుతారని చెప్పారు. తలంబ్రాలు బుకింగ్ కొరకు డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ జె ఎస్ రెడ్డి ని ఈ ఫోన్ నెంబర్ లో 9154298832 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ విజయ్ కుమార్, ఎడిసి సంజీవ్, సుబా ను, శ్రీనివాను,డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు , కౌంటర్ అసిస్టెంట్లు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



## మూడు చింతలపల్లి నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

శామీర్ పేట / మార్చి 26 ( ప్రజా కలం ప్రతినిధి ) :

జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. బుధవారం మూడు చింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తనిఖీ చేసి ధరణిలోని పెండింగ్ వివరాలపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ధరణిలో ఎన్ని పెండింగ్ ఉన్నాయని తహసీల్దార్ వెంకట్ నరసింహారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ ఉన్న సమస్యలను తొందరగా పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ భవనాన్ని సందర్శించి పరిశీలించారు. నూతనంగా నిర్మితమవుతున్న కార్యాలయం గదులను తిరుగుతూ పలు సూచనలు చేశారు. నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ తాసిల్దార్ కోట్ల కళ్యాణ్ కి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల గురించి వినతి పత్రం అందజేస్తున్న శ్రీ సాయి కృప డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ దరిపల్లి ప్రవీణ్ కుమార్

**యాదాద్రి భువనగిరి: మార్చి 26 ( ప్రజా కలం ప్రతినిధి**

తెలంగాణలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలకు నాలుగు సంవత్సరాల ఆర్టీఎఫ్ మరియు ఎం టి ఎఫ్ బకాయిలు రాక పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా తక్షణ నిధుల విడుదల గురించి మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్య సభలు తమరికి విన్నవించుకునేది ఏమనగా! ఈ సందర్భంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి ఉమ్మడి నల్గొండ జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ చైర్మన్ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల తరఫున ప్రభుత్వం చెల్లించు ఫీజుల ద్వారా మాత్రమే నడపబడుతున్న డిగ్రీ కళాశాలకు గత నాలుగు సంవత్సరాలుగా ఆర్టీఎఫ్ మరియు ఎంటిఎఫ్ చెల్లించకపోవడం వలన, చాలామంది పేద విద్యార్థులు మరియు యాజమాన్యాలు అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారు. పేద మధ్యతరగతి పట్టభద్రులైన నిరుద్యోగ యువత స్థాపించుకున్నటువంటి డిగ్రీ కళాశాలలో విద్యార్థుల దగ్గర నుండి ఎటువంటి ఫీజులు వసూలు చేయవద్దని విద్యార్థుల ఫీజు ఆర్టీఎఫ్ మరియు ఏంటిఎఫ్ ద్వారా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పడం జరిగింది దానిని అనుసరించి విద్యార్థులకు ఉత్తమ బోధన గావిస్తూ అప్పులు చేసి ఆస్తులను అమ్మి తాము బతుకుతూ తమతోపాటుగా ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్న యాజమాన్యాలు విద్యార్థులకు విద్యాబోధన గావిస్తూ విద్యా సంవత్సరం పూర్తయినప్పటికిని ప్రభుత్వము ఆర్టిఎఫ్ మరియు ఎంటీఎఫ్ లు చెల్లించకపోవడం వలన అనేకమంది విద్యార్థులు మరియు యాజమాన్యాలు ఇబ్బందుల కు గురి అవుతున్నారు. విద్యార్థులకు స్కాలర్ షిప్ రాకపోవడం వల్ల అధికంగా ఉన్న పరీక్ష ఫీజులను చెల్లించలేక విద్యను మధ్యలోనే వదిలి వేస్తున్నారు.

భవన యజమానులు అద్దె వేధింపులు ఉద్యోగుల జీతాలు కొరకై ఒత్తిడి మరియు వారి సహాయ నిరాకరణ ఇవే కాకుండా రోజు వారి ఖర్చులకు కూడా ఎంతో కష్టపడాల్సినటువంటి పరిస్థితులను కళాశాల యాజమాన్యాలకు ప్రభుత్వం కల్పిస్తున్నది. యాజమాన్యాలు ఆర్థిక భారంతో అప్పుల బాధతో కళాశాల నిర్వహించలేని పరిస్థితి నెలకొన్నది కావున ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆర్టీఎఫ్ మరియు ఏంటిఎఫ్ బకాయిలు వెంటనే విడుదల చేయించి కళాశాల మనుగడను కొనసాగిన ప్రయత్నం చేయగలరని విన్నవిస్తున్నాము అని అన్నారు.

ఈ సందర్భముగా రెవెన్యూ డివిజనల్ అధికారి భువనగిరి గారికి మరియు డిప్యూటీ తాసిల్దార్ కోట్ల కళ్యాణ్ గారికి వేరువేరుగా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల గురించి వినతిపత్రం అందజేసినారు.



ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి ఉమ్మడి నల్గొండ జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ చైర్మన్ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల దరిపల్లి ప్రవీణ్ కుమార్, శ్రీ నవ భారత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్ గౌడ్ , పూల్ చంద్, జాగృతి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మణిపాల్ రెడ్డి ఉన్నారు.

## పెంచిన వేతనాలను ఇప్పించాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసిన పంచాయతీ, మున్సిపల్ కార్మికులు



శామీర్ పేట / మార్చి 26 ( ప్రజా కలం ప్రతినిధి ) :

పెంచిన వేతనాలను వెంటనే ఇప్పించాలని మున్సిపల్ కార్మికులు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను కలసి మొరపెట్టుకున్నారు. బుధవారం తూంకుంట మున్సిపల్ పరిధిలోని శామీర్ పేట వార్డు లో పనిచేస్తున్న పారిశుద్య, ఇతర కార్మికులు 26 మందికి గ్రామ పంచాయతీగా ఉన్న కాలంలో రెండు నెలల పాటు మొత్తం జీతాలను, అనంతరం తూంకుంట మున్సిపల్ పరిధిలోకి వచ్చిన తరువాత పెంచిన ఐదు నెలల జీతాలను చెల్లించడం లేదని ఐఎఫ్టీయూ నాయకుల ఆధ్వర్యంలో తూంకుంట మున్సిపల్ పరిధిలోని శామీర్ పేట వార్డు లో పనిచేస్తున్న కార్మికులు నగరంలోని మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఎనమిది నెలలుగా జీతాలు లేక దుర్భరబతుకులను అనుభవిస్తున్నామని, వెంటనే ప్రభుత్వం నుంచి పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించి ఆదుకోవాలని కార్మికులు మంత్రి సీతక్కతో మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐ ఎఫ్ టి యు నాయకులు శ్రీనివాస్, శివ బాబు, యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీకాంత్, మండల నాయకులు నాగరాజు, వివిధ గ్రామాల కార్మికులు వెంకటేష్, బాలయ్య, శారద తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి : ఎంపీడీవో

శామీర్ పేట / మార్చి 26 ( ప్రజా కలం ప్రతినిధి ) :



రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని శామీర్ పేట ఎంపీడీవో మమతాబాయి బుధవారం అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం కింద అర్హులైన వారు మీ- సేవ కేంద్రాలలో ఏప్రిల్ 5వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో రూ.150000 లోపు ఆదాయం ఉన్న ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ, ఈ బీసీ, ఈ డబ్ల్యూ ఎస్ కమ్యూనిటీ కి చెందిన వారై ఉండాలన్నారు. వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 55 సం. లోపు ఉన్నవారు అర్హులన్నారు. అలాగే వ్యవసాయ, అనుబంధ రంగాల పథకాల కోసం 21 నుంచి 60 సంవత్సరాలలోపు అర్హులన్నారు. మీ సేవ లో దరఖాస్తు చేసుకున్న అనంతరం ఒరిజినల్ దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయం శామీర్ పేట లో సమర్పించాలని తెలిపారు.

# ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి

- కానీ పని చేసినన్ని రోజులు అందరి మన్ననలు పొందేలా పని చేయాలి
- ఎంఈఓ వెంకటేశం సేవలు మరువలేనివి
- పదవి విరమణ సభలో కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రాజు

ఎల్లారెడ్డి మానసి 26 ప్రజా కలం ప్రతినిధి : ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవి విరమణ అనేది తప్పనిసరి అని కానీ పని చేసినన్ని రోజులు అందరి మన్ననలను పొందేలా పనిచేయాలని కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రాజు అన్నారు. బుధవారం ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్లో జరిగిన స్థానిక ఎంఈఓ ఏవిఎం వెంకటేశం పదవి విరమణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంఈఓ వెంకటేశం ఇన్ని రోజులపాటు ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట మండలాల ఉపాధ్యాయులు, విద్యార్థులకు అందించిన సేవలను ఆయన కొనియాడారు. ఎన్నికల నిర్వహణలో కూడా వెంకటేశం కు అపారమైన అనుభవం ఉందన్నారు. అంతకుముందు ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అలాగే సభకు హాజరైన స్థానిక ఆర్డీవో మన్నే ప్రభాకర్, పలువురు ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు మాట్లాడుతూ ఎంఈఓ వెంకటేశం సేవలను కొనియాడారు. అనంతరం ఆయనను పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా





సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట మండలాల పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, ఆయా శాఖల అధికారులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

హనుమకొండ మార్చి 26 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ అంబేద్కర్ భవన్ లో జన శిక్షణ సంస్థాన్ (JSS )ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం, మహిళా పారిశ్రామిక ఉత్పత్తి ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా జన శిక్షణ సంస్థాన్ చైర్మన్ రాంబాగ్ ప్రకాష్




గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో నడిచే జన శిక్షణ సంస్థాన్ (JSS) అక్షరాస్యులు, నిరక్షరాస్యులైన ప్రతి మహిళకు వృత్తి నైపుణ్యాలను, సాంకేతిక పరిజ్ఞానం లో శిక్షణ ఇచ్చి మహిళలకు వ్యాపారాలు చేసుకోవడానికి JSS సంస్థ మద్దతు ఇస్తుంది అని మహిళల నాయకత్వంలో వారి విజయాలను, లక్ష్యాలను సాధించి ఆర్థికంగా బలపడడం సాధించడంలో జన శిక్షణ సంస్థాన సహాయపడుతుందని అన్నారు. ప్రపంచంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే మహిళలు వరంగల్ జిల్లా మహిళలు మాత్రం మార్చి 8 తో పాటు ఈ రోజు 26 మార్చ్ జరుపుకున్నారు అని అన్నారు. సుమారు 1000 మంది శిక్షణ తీసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు, తరువాత జన శిక్షణ సంస్థాన్ (JSS ) ఉద్యోగులు మరియు బోర్డ్ మెంబెర్స్ ఆధ్వర్యంలో రాంబాగ్ ప్రకాష్ గారికి సన్మానం చేసారు .ఈ కార్యక్రమంలో జన శిక్షణ సంస్థాన్ (JSS ) వైస్ ఏచైర్మన్ డా " టి. శ్రీనివాస్ రఘు బోర్డ్ మెంబెర్స్, టి పి సి సి లేబర్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి రాష్ట్ర మీడియా కో–ఆర్డినేటర్ సప్పిడి భాస్కర్, కాస నర్సింహా యాదవ్, గోకర్ల లక్ష్మి నారాయణ, సిరిపురం నారాయణ, బాషా, తదితరులు పాల్గొన్నారు.

## 'ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు'...

### - ఎంఈఓ వెంకటేశం పదవి

### విరమణ సభలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఎల్లారెడ్డి మార్చ్ 26 ప్రజా కలం ప్రతినిధి : విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. బుధవారం పట్టణంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్లో జరిగిన స్థానిక ఎంఈఓ ఏవిఎం వెంకటేశం పదవి విరమణ సభకు ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఎంఈవో వెంకటేశంను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ



సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని ఆయన అన్నారు. విధి నిర్వహణలో భాగంగా ఎంఈఓ వెంకటేశం మండలం కేంద్రంలో పనిచేసి విద్యార్థులు, ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. అంకితభావంతో పనిచేసిన వెంకటేశంను ఇతర ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆదిమూలం సతీష్, మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ ఎగుల నర్సింలు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఇమ్రాన్, ఎరుకల సాయిలు, బీఆర్ఎస్ నాయకులు అరవింద్ గౌడ్, విట్ఠల్, శ్రవణ్ కుమార్ , కోర్న నారాయణ యువజన నాయకులు పడమటి దయాకర్, మనోజ్ , భూపాల్, ఆదిత్య,నాగరాజు, తదితరులు ఉన్నారు...

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగిసిన జాబ్ మేళా

ఎల్లారెడ్డి, మార్చి 26 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన జాబ్ మేళా ముగిసినట్లు ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది అని ఆయన అన్నారు. విద్యార్థులు తాము చదివే సబ్జెక్టు లో పట్టు సాధిస్తే ఉద్యోగం పొందడం సులువు అని ఆయన అన్నారు. టీఎస్ కేసి కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో కళాశాలలో, బుధవారం "ఎంఎస్ఎన్ లైఫ్




సైన్సెస్" ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు నిర్వహించిన ఉద్యోగ మేళాకు ఎల్లారెడ్డి పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారన్నారు. జాబ్ మేళా ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో దాగిన, నైపుణ్యం వెలికి వస్తుందన్నారు. ఉద్యోగాలు పొందిన వారు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఇదొక మంచి అవకాశం అని తెలిపారు. అనంతరం అర్హత గల అభ్యర్థులకు ఎం ఎస్ ఎన్ సంస్థ ప్రతినిధులు బ్రహ్మానంద రెడ్డి, మోహన్ లు రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించారు. ఉద్యోగం సాధించిన అభ్యర్థుల వివరాలను రెండు రోజులలో ప్రకటిస్తామని వారు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎల్లారెడ్డి , ఎస్ ఎన్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మధ్య అవగాహన ఒప్పందం (ఎం ఓ యు) కుదిరిందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. చంద్రకాంత్, ఐక్యూ ఏసీ సమన్వయకర్త డాక్టర్ వి శంకరయ్య, సైన్స్ విభాగం ఇంచార్జ్ డాక్టర్ బి. అరుణ్ కుమార్, అధ్యాపకులు వి. శశిధర్, ఎస్. చంద్రకాంత్, దశరథ్, టీఎస్ కేసి మెంటార్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ పదవి విరమణ సభలో పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ....

ఎల్లారెడ్డి మార్చ్ 26 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవులు కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన ఎంఈఓ వెంకటేశం పదవి విరమణ సమావేశంలో స్థానిక మాజీ వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పదవి విరమణ పొందుతున్న వెంకటేశంను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల విద్యాధికారిగా వెంకటేశం ఇప్పటివరకు అందించిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ రవీందర్ నాయక్, ఎస్సై మహేష్, సీనియర్ అడ్వకేట్ గోపాల్ రావు, నాగిరెడ్డిపేట మాజీ జెడ్పిటిసి జయరాజు, తదితరులు పాల్గొన్నారు.





### ప్రజలను బ్లాక్ మేలర్లు అంటూ అవమానించిన

# ఎమ్మెల్యే మల్లారెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

### వాస్తవాలు తెలుసుకోకుండా అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్న ఎమ్మెల్యే వ్యవహారం విడ్డూరం

### ఉన్నత న్యాయస్థానాన్ని తప్పుద్రోవ పట్టించిన స్థానిక బిఆర్ఎస్ నాయకులు

### మిర్జాలగూడ వెల్ఫేర్ అసోసియేషన్ చిన్మయ మార్గ్

మల్కాజిగిరి,మార్చ్26,(ప్రజా కలం ప్రతినిధి

అసెంబ్లీ సమావేశాలలో బ్లాక్ మేలర్లు అంటూ తమపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే మల్రి రాజశేఖర్ రెడ్డి తమకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలంటూ బుధవారం మల్కాజిగిరి నియోజకవర్గం,గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాలగూడ లోని మిర్జాలగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు చిన్మయ మార్గ్,వెంకటాద్రి నగర్ అసోసియేషన్ ప్రతినిధులు కాలనీవాసులతో కలిసి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మిర్జాలగూడ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు,సంయుక్త కార్యదర్శి జంగాల శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ అడ్డదారిన మల్రి రాజశేఖర్ రెడ్డి ఎన్నికలలో గెలిచారని మంచి మనిషి అయినా మైనంపల్లి ని ప్రజలు మేము ఓటమికి గురిచేసి బాధపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మల్రి రాజశేఖర్ రెడ్డి మంగళవారం తెలంగాణ శాసనసభ సభలో మిర్జాలగూడ కాలనీ వాసులు కొంతమంది బ్లాక్ మెయిల్ లకు పాల్పడుతున్నారని చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని హెచ్చరించారు.ఎమ్మెల్యే మల్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి కి వచ్చి కొద్ది కాలవే అవుతుందని,గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని చిన్మయ మార్గలో జరుగుతున్న అక్రమ కట్టడాలపై కనీస అవగాహన కూడా లేకుండా మాట్లాడడం విడ్డూరం అని అన్నారు. స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్,వారి భర్త మేకల రాము యాదవ్ లంచాలు తీసుకుంటూ చిన్మయ మార్గ్ లో రోడ్లు ఆక్రమించి అక్రమంగా కట్టడాలు జరుపుతున్న వారికి వత్తాసు పలుకుతూ,ఏదేచ్ఛగా రోడ్లు ఆక్రమించి నిర్మాణాలు జరిపించడంలో కీలక భూమిక పోషించింది కార్పొరేటర్ భర్త మేకల



రాము యాదవ్ అని ఆరోపించారు.సదరు విషయాన్ని ఉన్నత న్యాయస్థానానికి, జిహెచ్ఎంసి ఉన్నతాధికారుల దృష్టికి 2021 సంవత్సరంలో కాలనీవాసులు తీసుకెళ్లడంతో, న్యాయస్థానం అక్రమ కట్టడాలను కూల్చాలంటూ తీర్పునివ్వడం జరిగిందని,దానికి గాను అప్పటిహొహొజిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్ కుమార్ సదరు కట్టడాల పర్మిషన్లను రద్దు చేస్తూ రేవోక్ చేపట్టారని తెలిపారు.ఇంత జరిగినా స్థానిక బిఆర్ఎస్ నాయకుడు, మల్కాజిగిరి జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రాజు, అటు జిహెచ్ఎంసి ఉన్నత అధికారులను,ఇటు న్యాయస్థానాన్ని కూల్చివేతలు చేపట్టామని తప్పుదోవ పట్టించారని ఈ విషయాలు ఏమీ తెలియకుండా నూతనంగా ఎమ్మెల్యే అయినా మల్రి రాజశేఖర్ రెడ్డి కాలనీ వాసులను సంప్రదించకుండా, స్థానిక కార్పొరేటర్ అక్రమ నిర్మాణదారులను వెంటబెట్టుకొని ఎమ్మెల్యేని తప్పు ద్రోవ పట్టించడంతో హైడ్రాను సంప్రదించారని అన్నారు.2025 జనవరి నెలలో అక్రమ నిర్మాణం చేపడుతున్న వ్యక్తి న్యాయస్థానాన్ని ఆశ్రయించి గతంలో తమ నిర్మాణాలకు జిహెచ్ఎంసి అడ్డు పడిందని, ఇప్పుడు హైడ్రా అధికారులు తమని వేధిస్తున్నారని సదరు విషయాన్ని కోర్టుకు తెలియజేయడంతో,ఉన్నత న్యాయస్థానం 2021 లో కోర్టు తీర్పుని ప్రస్తుతం వచ్చిన అర్జీని పరిశీలించి అక్రమ నిర్మాణాలపై ఆరు వారల్లోగా చర్యలు తీసుకోవాలని హైడ్రాకు తెలిపినట్టు కాలనీవాసులు వెల్లడించారు. ఇది ఇలా కొనసాగుతుంటే ఎమ్మెల్యే మల్రి రాజశేఖర్ రెడ్డిహొహొఈ విషయాలు ఏమీ తెలియకుండా తమను బ్లాక్ మేలర్లు అనడాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని అడ్డదారిన డబ్బులు ఇచ్చి గెలిచిన ఎమ్మెల్యేనే తప్పుడు ఎమ్మెల్యేనని అన్నారు. తక్షణమే ఎమ్మెల్యే మల్రి రాజశేఖర్ రెడ్డి బహిరంగంగా కాలనీవాసులకు క్షమాపణ చెప్పాలని,లేని పక్షంలో సదరు విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి,తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. శోభారాణి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అంటే ప్రజలకు బాగు చేయాలి కానీ ఇలా అక్రమంగా నిర్మాణలు జరుపుతున్న వారికి అండగా నిలవడం ఏంటని ఎమ్మెల్యే మల్రి రాజశేఖర్ రెడ్డిని ప్రశ్నించారు.వర్షాలు పడుతున్నప్పుడల్లా ఎగువ ప్రాంతం నుంచి వచ్చే మురుగు నీరు, బురదతోహొతమ కాలనీ వాసుల జీవితాలు అస్తవ్యస్తమవుతోందని, కాలనీలో అందరూ రోగాల బారిన పడుతున్నారని, కాలనీలో నీటి సమస్య ఏర్పడి ట్యాంకర్ బుక్ చేసుకున్న రాని పరిస్థితి అని, అత్యవసర పరిస్థితిలో అంబులెన్స్,అగ్ని మపిక వాహనం కూడా రాలేని పరిస్థితిని నెలకొల్పారని ఆవేదన వ్యక్తం చేశారు.తమ కాలనీవాసులు బయటకు వెళ్లడానికి అద్దెకు కార్ బుక్ చేసుకున్న ఎవరు తమ కాలనీకి రావట్లేదని,ఇలాంటి పరిస్థితికి కారణం కొంతమంది రోడ్లు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు జరపడం, అలాంటి వారిని అడ్డుకోవడం పోయి స్థానిక కార్పొరేటర్ వారి భర్త వారికి అండగా నిలవడం ఏంటని,అలాంటి వారికి కార్పొరేటర్ మద్దతుగా ఉండడం ఎక్కడ న్యాయం చెప్పాలో అని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మల్రి రాజశేఖర్ రెడ్డి వాస్తవాలు తెలుసుకొని చిన్మయ మార్గలో జరుగుతున్న అక్రమ కట్టడాలను తానే దగ్గర ఉండి కూల్చివేతలు జరపాలని, లేనిపక్షంలో తమ కాలనీ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని కాలనీవాసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిర్జాలగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీరామ్ యాదవ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ శోభారాణి,జాయింట్ సెక్రెటరీ బాలోజీ నాయక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీనివాస్,వెంకటాద్రి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు విజయ్ కుమార్ దేవరాజ్ రవీందర్ తో పాటు రెండు కాలనీలా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### బీసీ రిజర్వేషన్ అమలు కోసం

# ఏప్రిల్ 2న హలో బీసీ..చలో ఢిల్లీ

### -బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాలలో, స్థానిక సంస్థల్లో 42 శాతం ఇవ్వాల్సిందే

### -హలో బీసీ..చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

వరంగల్ మార్చి 26(ప్రజా కలం న్యూస్)

బీసీ రిజర్వేషన్ల అమలు కోసం చేస్తున్న పోరాటం గల్లీలో ముగిసింది..ఇక ఢిల్లీలో చేపడుతున్నామని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఏప్రిల్ 2న చేపట్టిన హలో బీసీ..చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ను బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ఆయన హన్మకొండలోని నక్కల గుట్టలో గల హరిత హొటల్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల్లో 42 శాతం కల్పించాలని కోరుతూ ఏప్రిల్ 2న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. బీసీ రిజర్వేషన్ల చట్టం కోసం గల్లీలో పోరాటం ముగిసిందని, ఇక ఢిల్లీలో పోరాటం చేయబోతున్నామన్నారు. చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో దేశంలోని 29 రాష్ట్రాల నుండి ఢిల్లీని బీసీల దండు



ముట్టడించబోతుందని తెలిపారు. ఏప్రిల్ 2వ తేదిలోగా కేంద్ర ప్రభుత్వం 42 శాతం బీసీ బిల్లు కేంద్రం ఆమోదిస్తే విజయోత్సవ సభ పెడతామన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తే కేంద్రంలోనే అగ్గి రాజేస్తామని హెచ్చరించారు. బీసీ నినాదాన్ని ఇక ఎవ్వరూ ఆపలేరన్నారు. బీసీలను అణగదొక్కాలని చూస్తే వదిలిపెట్టబోమన్నారు. బీసీలు సర్పంచులు, కౌన్సిలర్లు కూడా కారాదని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీసీలకు అన్యాయం చేస్తే వెంటాడుతాం..మేలు చేస్తే గుండెల్లో దాచుకుంటామన్నారు. మా పోరాటంతోనే 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని హైకోర్టు తీర్పునిచ్చిందన్నారు. హలో బీసీ..చలో ఢిల్లీ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి మహిళలు, విద్యార్థులు, యువకులు, బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చు ఆనందం, దాడి మల్లయ్య యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయ కులు కాసాగోని అశోక్, అరేగంటి నాగరాజు, పెరుమాండ్ల అనిల్, మారపెల్లి సమ్మయ్య, తంగళ్లపెల్లి రమేష్, పంజాల మధు తదితరులు పాల్గొన్నారు



# రాంసాగర్ లో నాసిరకంగా సిసి రోడ్డు నిర్మాణ పనులు.

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 27.

నాసిరకంగా, ఇష్టారీతిగా సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారని రాంసాగర్ మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ గ్రామంలో 1వ వార్డులో ఎన్ఆర్ఈజీఎస్ క్రిందా 10 లక్షల సిసి రోడ్డు నిర్మాణ పనులలో ఇసుక వాడకుండా మొత్తం డస్ట్ వాడుతూ నాసిరకంగా నిర్మిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ఏఈకి తెలియజేసినప్పటికీ కూడా అతడు పట్టించుకోకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులకు సంబంధం లేదని, బిఆర్ఎస్ నాయకులె రోడ్డు నిర్మాణ పనులు చూసుకుంటారని మాట్లాడుతున్నారన్నారు. రోడ్డు నిర్మించిన రెండు రోజులకే పగుళ్లు ఏర్పడుతున్నాయని, రోడ్డు వేసిన మూడు రోజులకు కూడా క్యూరింగ్ చేయడం లేదని ఆరోపించారు. స్థానిక నాయకులు కమిషన్లకు కక్కుర్తి పడి స్థానికులకు కాకుండా బయట వారికి కాంట్రాక్టు ఇచ్చి నాసిరకంగా నిర్మాణ పనులు చేపిస్తున్నారని పేర్కొన్నారు. రోడ్డు కింది భాగం మట్టిని తొలగించకుండా పైనే సిసి రోడ్డు పోయడం ద్వారా రోడ్డు ఎత్తు పెరిగి ఇండ్లకు ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ విషయాన్ని పై అధికారులతో పాటు ఇన్చార్జి మంత్రి కొండ సురేఖకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జేగ్గోల్ల సురేష్, మైసని రామకృష్ణ, కొండారి స్వామి, ఎండి.అన్వర్, రాజు, నర్సింలు, నవీన్, కొండారి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన జిపిపి బస్ డిపో మేనేజర్ పవన్

### చలివేంద్రం ప్రయాణికులకు ఎంతో మేలు

గజ్వేల్:26 మార్చి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

ప్రజ్ఞాపూర్ బస్ స్టాప్ వద్ద బుధవారం వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గజ్వేల్- ప్రజ్ఞాపూర్ బస్ డిపో మేనేజర్ పవన్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం ఆర్యవైశ్యులు అని, ప్రజల దాహార్తి తీర్చడంలో చలివేంద్రాలు ఉపయోగపడతాయని, ప్రజ్ఞాపూర్ బస్ డిపో



వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గజ్వేల్- ప్రజ్ఞాపూర్ అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, సిద్ది బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య,భద్రయ్య, ఎర్రం శ్రీనివాస్, గంగిశెట్టి వెంకటేశం ఉమేష్ కైలాస ప్రశాంత్, కాశీనాథ్, ఉప్పల కృష్ణమూర్తి,రమేష్,సంతోష్, తదితరులు పాల్గొన్నారు

# కర్నాల సత్యంను పరామర్శించిన దుబ్బాక సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 26.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కర్ణాల సత్యం గత పది రోజుల క్రితం అనారోగ్యానికి గురై హైదరాబాద్ లో అపోలో ఆసుపత్రిలో



చికిత్స పొంది. ఇటీవల ఇంటికి తిరిగి వచ్చిన విషయం తెలుసుకొని పరామర్శించి, ధైర్యం చెప్పిన దుబ్బాక సమన్వయ కర్త రణం శ్రీనివాస్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంతో బాధపడుతూ భగవంతుని దయతో ఇంటికి తిరిగి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రాజగోపాల్, దౌల్తాబాద్ మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సర్వుగారి యాదవరెడ్డి, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ డాకురి చంద్రం, శేకర్ రెడ్డి, కొత్తపల్లి టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బాల్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ, ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా హనుమాన్ దాస్

గజ్వేల్:26 మార్చి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ టీఎన్జీవో కార్యాలయంలో బుధవారం గజ్వేల్ నియోజకవర్గం ఫ్లెక్సీ, ప్రింటర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ



ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా హనుమాన్ దాస్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకొని అధ్యక్షుడిగా నాకు అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ సభ్యులకు అందరికీ అండగా ఉంటూ మన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా ఉండడానికి కృషి చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అనిల్, ఉపాధ్యక్షులు ఎండి పాషా, శేఖర్, కోశాధికారి శ్రీకాంత్, సహాయ కార్యదర్శి రామకృష్ణ, వెంకట్ గౌడ్, ప్రచార కార్యదర్శి నవీన్, హరి గౌడ్, సలహాదారులు నారాయణ, సోషల్ మీడియా కరుణాకర్, కార్యదర్శులు నరేష్ నర్సింలు వెంకటేష్ కరుణాకర్ సునీల్ బాలగోని రేఖ గౌడ్, గజ్వేల్ మండలం ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# మల్కాజిగిరి ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే మర్రి

## -మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ నాయకులు

మల్కాజిగిరి,మార్చ్26,(ప్రజా కలం ప్రతి నిధి)

మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సాధించిన అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కరించడంలో అతి కొద్ది కాలంలోనే ముందున్నారని మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. బుధవారం బృందావన గార్డెన్ లో బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి నాయకులు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్,జేఏసీ వెంకన్న, బద్దం పరశురాం రెడ్డి,మాజీ కార్పొరేటర్ లు జగదీష్ గౌడ్, మురుగేష్,మేకల రామయ్య యాదవ్ లు పాల్గొని మాట్లాడుతూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గెలిచిన కొద్దికాలంలోనే నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులను చేస్తున్నారని,ఆర్.కే పురం ఫ్లై ఓవర్ (ఆర్ ఓ బి) నిర్మాణం కొరకు 210 కోట్లు, (ఆర్ యు బి) నిర్మాణం కొరకు 35 కోట్లు నిధులను తీసుకువచ్చారన్నారు. జి.హెచ్.ఎం.సి ద్వార సాధరణ పనుల కొరకు 13 కోట్లు,ఎస్ ఎన్ డి పి ద్వార నేరేడు మెట్ డివిజన్ యప్రాల్లో బాక్స్ డ్రైన్ నిర్మాణం కొరకు 6 కోట్లు,మౌలాలి డివిజన్ ఆర్.టీ.సి.కాలనీలో బాక్స్ డ్రైన్ నిర్మాణం కొరకు 1.7కోట్లు నిధులు తెచ్చారని చెప్పారు.వాజపేయి నగర్ ఆర్.యు.బి.నిర్మాణం కొరకు 72 కోట్లు,గౌతమ్ నగర్ ఆర్.యు.బి.కొరకు 28 కోట్ల తో తుర్కపల్లి ఆర్.యు.బి. నిర్మాణం కొరకు 8 కోట్ల ఇంట్లో త్వరలో పనులు ప్రారంభం ఉన్నాయని వివరించారు. అల్వాల్ జనప్రియ అప్పార్ట్మెంట్ వద్ద ఆర్.యు.బి.నిర్మాణం కొరకు 8 కోట్లు రైల్వే ఆర్.యు.బి.,ఆర్.ఓ.బి ల నిర్మాణం చేసి ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తీర్చాలనే దృఢ సంకల్పంతో ఎమ్మెల్యే మల్కాజిగిరిని రైల్వే చక్రబంధం నుంచి విడిపించేందుకు విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ సంబంధించిన అభివృద్ధి పనులు విద్యుత్ పరమైన సమస్యల పరిష్కారం కోసం తీవ్రంగా కృషి చేసి ఎమ్మెల్యే సాధించిన ఘనత 9.74 కోట్ల నిధుల మంజూరు అన్నారు. వీటితో మల్కాజిగిరి నియోజకవర్గ వ్యాప్తంగా సింగిల్ ఫేస్ నుండి త్రీ ఫేస్ లైన్లకు మార్పు,అవసరమైన చోట విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ల సామర్థ్యం పెంపు మరియు కొత్తగా 118 ట్రాన్స్ఫార్మర్ ల ఏర్పాటు ఇంటర్ లింక్ ఫెడర్ల ఏర్పాటు అని చెప్పారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం కోసం సైనిక్ పురి లోని పోలీసే కమీషనర్ కార్యాలయం వెనకాల 500 గజాల ప్రభుత్వ భూమిని మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యేకు దక్కుతుందన్నారు.డిగ్రీ కాలేజీ కోసం,నేరేడు మెట్ వాజపేయి నగర్ లోని పాత కోర్టు భవనంలో ఏర్పాటు చేయడం కోసం కృషి చేశారని,ఇదివరకే మంజూరైన కోర్టు భవన నిర్మాణంలో నిధులు సరిపోకపోవడంతో జాప్యం జరుగుతుందని అదనంగా మరో 46 కోట్లను మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిది అన్నారు. నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు ఫైర్ స్టేషన్ లేకపోవడం దురదృష్టకరమని అల్వాల్ ప్రాంతంలో ఫైర్ స్టేషన్ నిర్మాణం కోసం 11 గుంటల ప్రభుత్వ స్థలాన్ని ఎమ్మెల్యే చొరవతో ఇప్పుడు అల్వాల్ లోనే ఫైర్ స్టేషన్ నిర్మాణం జరుగుతుంది.ఇది కేవలం ఎమ్మెల్యే సాధించిన ఘనత అని చెప్పారు.ఇంకా ఎన్నో పనులకు సంబంధించి త్వరలోనే అధికారికంగా మంజూరు కావడం జరుగుతుంది.అదే విధంగా ప్రభుత్వం ప్రకటించిన వక్ఫ్ భూముల రిజిస్ట్రేషన్ నిలిపివేత అంశంలో పేదలకు అన్యాయం జరగకుండా చూడాలనే గట్టి సంకల్పంతో ప్రభుత్వం పై ఒత్తిడి చేసి శాసనసభలో కూడా ప్రస్తావించడంతో సంబంధిత మంత్రి సానుకూల ప్రకటన చేయడం,నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూములు అక్రమార్కుల చేతిలో కబ్జాలకు గురవుతున్నాయని సభలో మాట్లాడడం ఎమ్మెల్యే సాధించిన మరో ఘనత అని వారు ఈ సందర్భంగా తెలిపారు. హైడ్రాబాద్ ప్రజలను అతలాకుతలం చేసిన హైడ్రా పై యుద్ధం ప్రకటించి భయభ్రాంతులకు గురవుతున్న ప్రజల పక్షాన నిలబడి,అవసరమైతే సుప్రీం కోర్టులో కూడా న్యాయ పరంగా సొంత నిధులతో ప్రజల కోసం పోరాటం చేస్తానని ప్రజలకు భరోసాని ఇచ్చారని, అరుంధతి ఆసుపత్రి పేరుతో నియోజకవర్గ ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందిస్తూ ఎంతోమందికి అవసరమైన చేపిస్తున్నారని వారి సేవలను తెలిపారు. ఇది కొద్ది సమయంలో గత కాలంలో ఏ ఎమ్మెల్యే చేయని పనులను అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలను ఏ ఎమ్మెల్యేను కూడా ప్రస్తావన దీని విధంగా ప్రతి అసెంబ్లీ సమావేశాల లో నియోజకవర్గ విషయాలను చర్చిస్తున్నారని చెప్పారు.

# ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి అంబులెన్స్ బహూకరణ

## -బిజెపి నాయకుల ఆధ్వర్యంలో అంబులెన్స్ కు పూజా కార్యక్రమం

గజ్వేల్:26 మార్చి

( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణ కేంద్రంలో గల ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి కి మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారంతో అంబులెన్స్ బహుకరణ చేశారు.బుధవారం రోజు గజ్వేల్ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు మాదారి జశ్వంత్ రెడ్డి,గజ్వేల్ నియోజకవర్గ నాయకులు బండారు మహేష్ మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జన్మదినం సందర్భంగా పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి ప్రతి నియోజకవర్గానికి ఇచ్చిన మాట ప్రకారం అంబులెన్స్ ను మంజూరు చేయడం జరిగిందని, దాంట్లో భాగంగా గజ్వేల్ నియోజకవర్గానికి ఇచ్చినటువంటి అంబులెన్స్ కు భారతియ జనతా పార్టీ నాయకులతో మరియు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ తో కలిసి పూజా కార్యక్రమం




నిర్వహించడం జరిగిందన్నారు. అంబులెన్స్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రతి పేద కుటుంబానికి ఉచితంగా 24 గంటల పాటు అందుబాటులో ఉంటుందన్నారు.ప్రజా సేవే లక్ష్యంగా మానవసేవే మాధవ సేవ అనే లక్ష్యంగా ఓట్లు వేసి మంచి మెజారిటీతో గెలిపించిన మెదక్ పార్లమెంటు ప్రజలందరికీ నాణ్యమైనటువంటి వైద్యం నాణ్యమైనటువంటి విద్య అందించడమే రఘునందన్ రావు భారతీయ జనతా పార్టీ లక్ష్యమన్నారు.పేదల కోసం పనిచేసేటువంటి ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమని పేదల గురించి ఆలోచించేటువంటి వ్యక్తి పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు అని గుర్తు చేశారు. గతంలో ఉన్నటువంటి పార్లమెంటు సభ్యుడు నియోజకవర్గం పబ్బులు కావాలని, బార్లు కావాలని అడిగారన్నారు. కానీ మెదక్ ఎంపీ రఘు నందన్ రావు పేద ప్రజలకు అవసరమైనటువంటి నాణ్యమైనటువంటి వైద్యం అందించాలనే లక్ష్యంతో అంబులెన్సులు పంపిణీ చేశారని గుర్తు చేశారు. అనంతరం బిజెపి నాయకులతో కలిసి రఘునందన్ రావుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ రాము, ఆస్పత్రి సిబ్బంది, భారతీయ జనతా పార్టీ నాయకులు ఏళ్ళు రామ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్, కోదండడం,శ్రీనివాస్ రెడ్డి,ఐలా మహేందర్, పంజాలా వెంకటేష్ గౌడ్, బారు అరవిందు,మర్కంటీ ఏగొండ,కొన్నే రాజశేఖర్ రెడ్డి,నరసింహ చారి,రమేష్, మహిళా మోర్చా నాయకులు సుమతి,మమత, స్వరాజ్యలక్ష్మి,సరిత,యువమోర్చా నాయకులు కర్ణాకర్,శరత్,రిక్కీ గౌడ్,రాఖి,రాజు బిజెపి నాయకులు కార్యకర్తలు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మద్దూర్ మల్లారెడ్డి

గజ్వేల్:26 మార్చి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ చైర్మన్ గా మద్దూర్ మల్లారెడ్డి ఎన్నిక కాగా బుదవారం గజ్వేల్ పట్టణంలో ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి, ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఐఓసీ కార్యాలయానికి చేరుకున్న కాంగ్రెస్ శ్రేణులు, ఆత్మ కమిటీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, ఈ ఆత్మ కమిటీలో 24 మంది డైరెక్టర్లతో చైర్మన్ పదవి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వారు మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ కు సీఎం రేవంత్ రెడ్డి కు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ఐటీ శాఖ మంత్రి సుధీర్ బాబు కు జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, మైనంపల్లి హనుమంతరావుకు, టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి కాంగ్రెస్ కార్యకర్తలకు అందరికీ నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.నాకు ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి రైతులకు నాయకులకు అందరికీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్లు, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు రాచకొండ ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు వెంకట నరసింహారెడ్డి, భాను ప్రకాష్ రావు, ఏర్ల రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి యాక్సిడెంట్ కాదు

### క్రైస్తవ సంఘాల, సంతాపం నిరసన

మల్కాజిగిరి,మార్చు 26 (ప్రజా కలం ప్రతినిధి)

విజయవాడ నుంచి రాజమండ్రి కి వెళుతున్న క్రమంలో ప్రమాదం జరిగినహొఘటనలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి సాధారణమైంది కాదంటూ, తన మూర్తి పట్ల అనుమానాలు ఉన్నాయంటూ బుధవారం మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని చౌరస్తాలో క్రైస్తవ సంఘాల నాయకులు సంతాపం,నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ సీసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి బిషప్ డాక్టర్ బక్క ఏలియా మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై తమకు అనుమానాలు ఉన్నాయన్నారు. అయినది యాక్సిడెంట్ కాదు అని ఆయనకు చాలా బెదిరింపు ఫోన్ కాల్స్ గతంలో వచ్చేవి అన్నారు. ఆయనను టార్గెట్ చేసి చంపారని ఆరోపించారు. పాస్టర్ ప్రవీణ్కుమార్ మృతిపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు వెంటనే మొద్దు నిద్ర వీడి కళ్ళు తెరిచి ప్రభుత్వాలు,కోర్టులు ఇలాంటి ఘటనలు పునరావృతంకాకుండా చూడాలని వసంత్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యు ఐ సి జె ఎ సి అధ్యక్షులు బెజవాడ రవి కుమార్, తెలంగాణ క్రిస్టియన్ లీడర్స్ రేవ్ బి స్మారణ్,డబ్ల్యూ సిసి దర్శన్ దండు రమేష్, శ్రీమతి డా సిరి దండు రమేష్ ,ఇతర నాయకులు పాస్టర్లు డేనియల్ రాజ్,నరేష్,ఇశ్రాయేలు,నవీన్ కుమార్ బ్రధర్ కిరణ్ లు పాల్గొన్నారు.





## ప్రభుత్వ బడికి రాత్రి వేళ సైతం వెలుగులు

### కేఎల్ఆర్ చొరవతో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు

కందుకూరు, మార్చి 26 (ప్రజాకలం ప్రతినిధి):

కందుకూరు పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైమాస్ట్ (వీధి దీపాలు)ను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు ఆట - పాటలు - చదువుకునేందుకు రాత్రి వేళ సైతం అందుబాటులో ఉండేలా హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసినట్లు కేఎల్ఆర్ తెలిపారు. ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జిల్లా నూతన అధ్యక్షులు రాజ భూపాల్ గౌడ్ ని సన్మానించిన యువమోర్చా మండల అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్

మహేశ్వరం, మార్చి 26 (ప్రజాకలం ప్రతినిధి):



రంగారెడ్డి జిల్లా నూతన రూరల్ అధ్యక్షులు శ్రీ రాజ భూపాల్ గౌడ్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా మండల అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ సీనియర్ నాయకులు శ్రీశైలం యాదవ్ ఒగ్గు శ్రీశైలం చిందం జంగయ్య బూత్ అధ్యక్షులు రాఘవేందర్ పోల్కం సత్యం మరియు సందుల గణేష్ పాల్గొన్నారు.

## కొణతం వ్యవహారం పై విజిలెన్స్ విచారణ చేపట్టాలి

### ఏఐసిసి విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

బాలాపూర్, మార్చి 26 (ప్రజాకలం ప్రతినిధి):

టిఆర్ఎస్ ప్రభుత్వంలో డిజిటల్ మీడియా డైరెక్టర్ గా పనిచేసిన కొణతం దిలీప్ విదేశీ పర్యటనలకు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏకంగా రూ.18.45 కోట్లు ఖర్చు పెట్టడాని



ఆశ్చర్యానికి గురిచేస్తుందని ఎవడబ్బ సొమ్మని జనం సొమ్ముతో జల్సాలు చేశారో చెప్పాలని ఏఐసిసి విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జనాల సొమ్ము అప్పనంగా దోసుకొని తిన్న గజదొంగ ప్రభుత్వం పని నేపంతో సొంత జల్సాలకు అవసరాలకు ప్రజల సొమ్ముతో విదేశీ పర్యటన చేసిన దిలీప్ రెడ్డి చిన్న ఇంటి నుండి ఖరీదైన ఏరియాలో కోట్లు పెట్టి ఇల్లు మంత్రులకు ఏమాత్రం తగ్గని సంపాదన ఎలా సంపాదించాడో ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. 8 ఏళ్లలో ఆయన ఏటా విదేశీ పర్యటనకు వెళ్లారని అందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం 18,45,07,520 కోట్లు ఖర్చు పెట్టారని దీనికి సంబంధించిన వివరాలు ప్రజలకు తెలిపాలని అన్నారు. దోసుకున్న సొమ్ముతో మిర్రర్ టీవీ యూట్యూబ్ ఛానల్ ద్వారా ఫేక్ న్యూస్ లు ప్రచారం చేయిస్తున్న దిలీప్ రెడ్డి కేటీఆర్ బినామీ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాల దోచుకున్న ఈ కల్వకుంట్ల కుటుంబం ఈరోజు రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు. స్కామ్స్ చేసి కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్న దిలీప్ రెడ్డి మీరు చేసిన జలసాలు అన్నీ ప్రజల డబ్బులతో చేసినవే, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఇతనిపై చర్యలు తీసుకోవాలని అన్యాయంగా దోచిన డబ్బులు తిరిగి ప్రజలకు చేరేట్టుగా ఇతనిపై గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజల తరఫున డిమాండ్ చేశారు.

## రెండు లక్షల రూపాయలు తీసుకునే చేనేత కార్మికులకు లక్ష రుణమాఫీ

### ప్రభుత్వప్రకటనపై సంతోషం వ్యక్తం చేసిన

### పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు

భూదాన్ పోచంపల్లి,మార్చి 26 (ప్రజాకలం ప్రతినిధి):

చేనేత కార్మికులకు శుభవార్త చేనేత కార్మికులు వ్యక్తిగత రుణాలు రెండు లక్షల రూపాయలు తీసుకునే వాళ్లకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయడానికి ప్రభుత్వ గైడ్లైన్స్ సిద్ధంగా తయారు చేసిందని పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు తెలిపారు. చేనేత కార్మికుల ఆవేదనని గుర్తించిన ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరావుకి స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేనేత కార్మికుల తరఫునుండి కి పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, ఉపాధ్యక్షులు భారత భూషణం,ప్రధాన కార్యదర్శి బొమ్మ హరిశంకర్,సహాయ కార్యదర్శి బిట్ల గణేష్,కోశాధికారి రుద్ర సూర్యప్రకాష్,డైరెక్టర్లు, పొట్టబత్తిని వేణు కుమార్,కటకం శ్యాంసుందర్,గుండేటి శివరాజ్,కూరపాటి భాస్కర్,గుండు రాజేశ్వరి,గుర్రం హేమలత తదితరులు పాల్గొన్నారు.



## మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ముందు రిలే నిరాహార దీక్ష ప్రారంభం

### పెంచిన ఇంటి టాక్స్ లను వెంబడి తగ్గించాలి

### మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముకేశ్ ముదిరాజ్




బాలాపూర్, మార్చి 26 (ప్రజాకలం ప్రతినిధి):

పెంచిన ఇంటి టాక్స్ లను వెంబడి తగ్గించాలని కోరుతూ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ముందు రిలే నిరాహార దీక్ష ప్రారంభిస్తున్నట్టు మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి,తులసి ముకేశ్ ముదిరాజ్ తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముకేశ్ ముదిరాజ్ గార్ల ఆధ్వర్యంలో రేపు అనగా గురువారం 27-03-2025 ఉదయం 9..00 మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ముందు రిలే నిరాహార దీక్షను భారతీయ జనతా పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు కార్యకర్తలు మరియు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న అన్ని కాలనీ లా అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీవాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# తెలంగాణ ఎమ్మెల్యేలకు హనీట్రాప్..?

హైదరాబాద్ : తెలంగాణలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు టార్గెట్‌గా కొత్త రకం హనీట్రాప్ నడుస్తోంది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఫోన్ నెంబర్లను కనుక్కొని మరి వీడియో కాల్ చేసి బెదిరిస్తున్నా రట. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నేహ శర్మ అనే పేరుతో వీడియో కాల్స్ వచ్చినట్లు తెలుస్తోంది. పలువురు ఎమ్మెల్యేలు పోలీసులకు ఫిర్యాదు చేయగా మరికొందరు మాత్రం ఎందుకు వచ్చిన తలనొప్పి అంటూ సైలెంట్‌గా ఉంటున్నారు. హాట్ టాపిక్‌గా మారడంతో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నేతల మధ్య ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. అసెంబ్లీ లాబీలో, ఎల్పీ ముందు పలువురు నేతలు ఈ విషయంపై చర్చించుకుంటున్నారు. తనకు కాల్ వచ్చిందని ఒక ఎమ్మెల్యే చెప్పగా, తనకూ కాల్ వచ్చిందని మరో ఎమ్మెల్యే తన అనుభవం చెప్పుకొని గోడు వెళ్ళబోసుకుంటున్నారు. నేహ శర్మ అనే పేరుతో పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కాల్స్ వచ్చినా అనుమా నంతో ఎత్తలేదని పలువురు ఎమ్మెల్యేలు తమ సహచర ఎమ్మెల్యేలతో చెప్పుకు న్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు కూడా గతంలో




ఇలాగే హనీ ట్రాప్ కాల్ వచ్చింది. కాల్ చేసి 20 సెకండ్లు మాట్లాడి ఆ సమయంలో తాను ఇబ్బందికరంగా ప్రవర్తించి ఆ వీడియోను సదరు ఎమ్మెల్యేకి పంపించి 50 వేల రూపాయలు పంపించాలని డిమాండ్ చేశారు. డబ్బులు పంపకపోతే పక్క పార్టీ గ్రూపుల్లో వీడియో వేస్తామని బ్లాక్ మెయిల్ చేశారు. దీంతో అలెర్ట్ అయిన ఎమ్మెల్యే వీరేశం జిల్లా ఎస్పీకి కాల్ చేసి విషయం చెప్పారట. పోలీసులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని బ్లాక్ మెయిల్ చేసిన వ్యక్తిని మధ్యప్రదేశ్ నుంచి తీసుకొచ్చి లోప లేశారట. ఈ ట్రాప్ కాల్స్ పార్టీలక తీతంగా పలువురు ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు వస్తున్నట్లు సమాచారం. కాంగ్రె స్ ఎమ్మెల్యేలకు కాల్ చేసి వీడియో రికార్డు చేసి బీఆర్ఎస్ గ్రూపుల్లో వేస్తామని బెదిరించడం, బీఆర్ఎస్ పార్టీ నేతలకు కాల్ చేసి వీడియోలను రికార్డు చేసి కాంగ్రెస్ గ్రూపుల్లో వేస్తామని బెదిరించడం హాట్ టాపిక్‌గా మారింది. ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను టార్గెట్ చేస్తూ తరచూ కాల్స్ వస్తుండటంతో నేతలు జాగ్రత్త పడుతున్నారు. ప్రజా ప్రతినిధిగా ఎవరో ఆపదలో ఉండి కాల్ చేస్తున్నారని ఎత్తితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హనీ ట్రాప్ వ్యవహారం ఎమ్మెల్యేల్లో కొత్త టెన్షన్ మొదలైంది. చేయని తప్పునకు బలి కావాల్సి వస్తుందేమోనని..పోనీ తమ తప్పేం లేదని చెప్పినా ఇలాంటి విషయాల్లో నమ్మే పరిస్థితి ఉండదని భావిస్తున్నారట. లేడీ నుంచి కాల్ వస్తే చాలు భయపడిపోతున్నారట. ఎటుపోయి తమ మెడకు చుట్టుకుంటుందోనని..ఒకవేళ అలా బెదిరించి వీడియోను సర్క్యులేట్ చేస్తే ప్రజల్లో చులకన అయిపోతామని ఆందోళన చెందుతున్నారట.

దీనిపై ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారట. ఇక ఈ ట్రాప్ వ్యవహారానికి పోలీసులు ఎలా ఫుల్ స్టాప్ పెడుతారనేది చూడాలి మరి.

# గులాబీ కాదని చెయ్యి అందుకుంటే...

### - కడియానికి కలిసి రాని కాలం



వరంగల్: రామేశ్వరం వెళ్ళినా.. శనీశ్వరం తప్పడం లేదనన్నటు తయారైందంట ఆ సీనియర్ ఎమ్మెల్యే పరిస్థితి. గులాబి పార్టీలో వర్గ పోరు తట్టుకోలేక హస్తం పార్టీలోకి మారితే.. ఇప్పుడు ఇక్కడా అదే వర్గపోరుతో తలపట్టుకోవాల్సి వస్తుందంట. ఉపముఖ్యమంతి సహా పలు పదవులు అనుభవించిన ఆ నాయకుడు ఇంటిపోరు తట్టకోలేక సతమతమవుతున్నారంట. ఇప్పుడు తనపై అధిష్టానానికి ఫిర్యాదు చేయడానికి ప్రత్యర్థులు సిద్ధమవుతుండటంతో టెన్షన్ పడిపోతున్నారంట. ఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ రాజకీయాలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతున్నాయి. తెలంగాణ రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రులుగా పనిచేసిన ఇద్దరు నేతలు అక్కడివారే. తాటికొండ రాజయ్య, కడియం శ్రీహరి ఇద్దరూ నిన్నటి వరకు గులాబీ పార్టీలో ఉన్నవారే. రాజయ్యకు ఉపముఖ్యమంత్రి పదవి తీసేసి కడియం శ్రీహరికి కట్టబెట్టినప్పటి నుంచి ఇద్దరి మధ్య ఉన్న పోరు తారాస్థాయికి చేరుకుంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రాజయ్యను కాదని కడియం శ్రీహరికి కేసీఆర్ టికెట్ ఇవ్వడంతో రాజయ్య వర్గం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితులు, గులాబీ పార్టీ అధిష్టానం తీరుతో విసుగెత్తిన కడియం శ్రీహరి గెలిచాక హస్తం పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నుండి తన కూతురు కడియం కావ్యకి వరంగల్ ఎంపీ టికెట్ తెచ్చుకొని ఆమె విజయంలో కీలక పాత్ర పోషించారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా కడియం శ్రీహరికి అసలు పంచాయతీ మళ్ళీ మొదలైందంట. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా 800 కోట్ల రూపాయల నిధులతో పలు కీలక అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సీఎం పర్యటన సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా కేడర్‌తో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసిన కడియం.. రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ప్రస్తుతం నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న సింగపురం ఇందిరను పక్కన పెట్టారనే టాక్ వినిపిస్తోంది. పార్టీలో చేరిన తర్వాత అందరినీ కలుపుకోవాల్సిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తన వర్గానికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని.. ఇన్నాళ్లు కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలను నాయకులను పట్టించుకోలేదని చర్చ జరుగుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో కడియం శ్రీహరికి గట్టి పోటీ ఇచ్చి ఓటమిపాలైన సింగపురం ఇందిరను కావాలనే కార్నర్ చేస్తున్నాడని ఇందిరా అనుచరులు చెబుతున్నారట. అందుకోసమే సీఎం సభ ఏర్పాట్ల విషయంలోనూ, సీఎంను నియోజకవర్గానికి ఆహ్వానించే విషయంలోనూ ఇందిరకు సమాచారం ఇవ్వలేదట. సాధారణ కార్యకర్తలారా ఇందిరను ట్రీట్ చేశారని అందుకే సీఎం సభకు సైతం ఇందిర డుమ్మా కొట్టారని ఆమె సన్నిహితులు గుసగుసలాడుకుంటున్నారుఆ క్రమంలో స్టేషన్ ఘన్పూర్ కాంగ్రెస్ లో వర్గ విభేదాలు పూర్తిగా తొలగిపోలేదనే టాక్ నడుస్తోంది. చాలా రోజులుగా ఇందిర వర్గం కాంగ్రెస్ లోకి వచ్చిన కడియం శ్రీహరి వర్గంతో కలవలేక పోతుందట. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇందిర తన కేడర్ ని కాపాడుకుంటూ వచ్చే ప్రయత్నం చేశారు. మారిన రాజకీయాల నేపథ్యంలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి పార్లమెంట్ ఎన్నికల నాటికి కాంగ్రెస్‌లో చేరిపోయారు. ఇక అప్పటినుంచి వీరి మధ్య వర్గ విభేదాలు మరింత పెరిగిపోయాయంటున్నారు. కడియం శ్రీహరి చేరిక సందర్భంగా ఇందిరకి కాంగ్రెస్ పెద్దల నుంచి పలు హామీలు లభించినట్లు చెప్తున్నారు. ఇందిర వర్గీయులకి నామినేటెడ్ పదవులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల కమిటీలలో ప్రాధాన్యత ఇస్తామని చెప్పారంట. అయితే ఆ హామీలేవి ఇంతకాలం అమలు కాకపోతుండటంతో ఇందిర వర్గీయులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు స్టేషన్ ఘన్పూర్ లో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఇందిరకు కనీసం సమాచారం కూడా లేకపోవడంతో ఆమె కూడా అసంతృప్తితో కనిపిస్తున్నారు. కడియం కాంగ్రెస్‌లో చేరే సమయంలో పార్టీలో ఇందిరకి సముచిత స్థానం కల్పించడానికి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇస్తామని కాంగ్రెస్ నాయకత్వం హామీ ఇచ్చి.. పార్లమెంట్ ఎన్నికల్లో పని చేయించుకుందంట. ఇప్పటివరకు ఆమెకి ఎలాంటి పదవి రాకపోగా స్టేషన్ ఘన్పూర్ లో తన వర్గం పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతుందననే ఆవేదనలో ఆమె ఉన్నారట. సీఎం సభ సందర్భంగా కూడా కడియం శ్రీహరి ఆమెను నిర్లక్ష్యం చేయడం వల్లే ఆవిడ ఆ సభకి దూరంగా ఉన్నారని ఇందిర వర్గం బహిరంగంగానే చెబుతుంది. మొక్కుబడి సమాచారం మాత్రమే ఇచ్చి ఇందిరని కనీసం సభకు రాకుండా కడియం శ్రీహరి ఎత్తులు వేశారని ఇందిర వర్గం ఆగ్రహంతో ఉన్నారట. సభకి ఒకరోజు ముందు ఇందిర తన ముఖ్య అనుచరులతో మంతనాలు జరిపి కడియం శ్రీహరి పిలవకపోయినా స్టేషన్ ఘన్పూర్‌లో సీఎం పాల్గొనే సభకి హాజరైతే ఎలా ఉంటుందని సమాలోచనలు జరిపారంట. అయితే కడియం శ్రీహరి వ్యవహార శైలి అధిష్టానానికి తెలిసేందుకైనా ఈ సభకు వెళ్లకూడదని డుమ్మా కొట్టారని ఇందిర వర్గంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. కడియం శ్రీహరి తీరుతో తీవ్ర అసంతృప్తిగా ఉన్న సింగపురం ఇందిర, ఏఐసీసీ పెద్దల వద్ద తన గోడు వెల్లబోసుకునేందుకు సిద్ధమవుతున్నారట. గత ఎన్నికల్లోను ఏఐసీసీ పెద్దల అండతోనే సింగపురం ఇందిరా టికెట్ తెచ్చుకున్నారని.. ఆ స్థాయిలో ప్రభావం చూపగల సత్తా ఇందిరకు ఉందని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆ క్రమంలో ఇన్ని రోజులు కడియం శ్రీహరి తీరును లైట్ గా తీసుకున్న ఇందిరా అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నారట. 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడితే, తనను పక్కన పెడుతున్నారన్న ఆవేదనతో.. ఏఐసిసి పెద్దల వద్దే తన విషయం తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నారని ఇందిర అనుచరులు చెప్పుకుంటున్నారు. దాంతో ఇందిర ఏం చేయబోతుందోనని, కడియం వర్గీయులు ఆందోళన చెందుతున్నారు. కడియం శ్రీహరి సైతం ఏం జరుగుతుందో అని అయోమయంలో పడ్డారట.

# తమిళనాడులోకి జనసేన

చెన్నై : పవన్ కళ్యాణ్ కొద్ది రోజులుగా తమిళనాడులో సైతం హల్చల్ చేస్తున్నారు. పవన్ సనాతన ధర్మ పరిరక్షణకు బలమైన వ్యవస్థ కావాలని పోరాట బాట పట్టినప్పుడు తమిళనాడు నుంచి ఎక్కువగా విమర్శలు వచ్చాయి. తమిళ నేతలంతా పవన్ పై వ్యక్తిగత కామెంట్లకు సైతం దిగారు. నటుడు ప్రకాష్ రాజ్ అయితే బిజెపి అజెండా అంటూ అనుమానాలు కూడా వ్యక్తం చేశారు. మొన్నటికి మొన్న హిందీ భాష పై జరిగిన వివాదంలో కూడా పవన్ తమిళ నేతల తీరును తప్పు పట్టారు. అయితే దక్షిణాది రాష్ట్రాల్లో ఏ రాష్ట్ర నేతలతో లేని విధంగా తమిళ నేతలతో పవన్ ఆగ్రహంగా వ్యవహరిస్తుండడం అనుమానాలకు తావిచ్చింది. అయితే పవన్ తమిళనాడులో జనసేన విస్తరించాలన్న ఆలోచనతో ఇదంతా చేసినట్లు ప్రచారం ప్రారంభమైంది. అందుకు తగ్గట్టుగానే పవన్ సైతం ఈ విషయంలో క్లారిటీ ఇచ్చారు. వరుసగా తమిళ నేతలతో జరుగుతున్న వివాదాల నేపథ్యంలో.. ఓ తమిళ టీవీ పవన్ కళ్యాణ్ ను ఇంటర్వ్యూ చేసింది. ఈ క్రమంలో తన జనసేన తమిళనాడులో విస్తరిస్తానని తేల్చి చెప్పారు పవన్ కళ్యాణ్. ఇటీవల పిఠాపురం జనసేన ఆవిర్భావ సభలో పవన్ హిందీ విషయంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే హిందీ భాషను తమపై బలవంతంగా రుద్దుతున్నారని తమిళనాడులో ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ తరుణంలో పవన్ చేసిన వ్యాఖ్యలు మిస్ ఫైర్ అయ్యాయి. ఈ క్రమంలో ఆయన వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. హిందీ నిర్బంధంగా నేర్పించాలనే విధానానికి తాను కూడా వ్యతిరేకమని స్పష్టం చేశారు. తాను స్వచ్ఛందంగానే తమిళంతో పాటు హిందీని నేర్చుకున్నట్లు తెలిపారు. పవన్ హిందీ విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. బ్రిటిష్ వారు తీసుకొచ్చిన ఇంగ్లీష్ భాష నేర్చుకోవడానికి లేని భయం.. దేశంలోని హిందీ భాష నేర్చుకునేందుకు ఎందుకని పవన్ ప్రశ్నించారు. నేతలు హిందీలో ప్రసంగాలు చేస్తుంటారు. కానీ హిందీని మాత్రం విమర్శిస్తుంటారని తప్పు పట్టారు పవన్. మరోవైపు తమిళనాడులో బిజెపి తప్పకుండా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు పవన్. రాజకీయాల్లో ఏదైనా జరగవచ్చునని చెప్పారు. భవిష్యత్తులో తన జనసేన సైతం తమిళనాడులో విస్తరించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారుఇటీవల జరుగుతున్న పరిణామాలతో తమిళనాడులో జనసేనను అభిమానించేవారు పెరుగుతున్నారు. తమిళనాడు రాజకీయాల్లో భిన్న పరిస్థితుల నేపథ్యంలో పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని సైతం జై కొట్టిన వారు ఉన్నారు. అందుకే పవన్ తాజాగా ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. జనసేన పార్టీకి తమిళనాడులో కూడా విపరీతమైన అభిమానులు ఉన్నారు. పవన్ కళ్యాణ్ ప్రసంగాలను తమిళనాడు వాసులు ఎక్కువగా వాచ్ చేస్తుంటారు. డబ్బులు అవసరం ఉన్నన్ని రోజులు నటిస్తానని కూడా చెప్పుకున్నారు పవన్ కళ్యాణ్. రాజకీయాలతో పాటు సమానంగా సినీ కెరీర్ కొనసాగుతుందని.. అదే సమయంలో వివిధ రాష్ట్రాల్లో జనసేన విస్తరించనునట్లు కూడా చెప్పారు పవన్.

## పేద ఆర్యవైశ్యులకు రాజీవ్ వికాసంలో అవకాశం

### ఆర్యవైశ్య మహిళ మహాసభ జిల్లా అధ్యక్షులు పబ్బ మాధవి అశోక్.

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 26.



నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అందించే రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుపేద ఆర్యవైశ్యులకు కూడా అవకాశం కల్పిస్తుందని ఆర్యవైశ్య మహిళ మహాసభ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పబ్బ మాధవి అశోక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య నిరుద్యోగ యువతకు కూడా రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసంలో లబ్ధిపొందే విధంగా ప్రభుత్వంతో సంప్రదించి అవకాశం కల్పించే విధంగా కృషి చేసిన కల్వ సుజాత గుప్తకి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. నిరుపేద ఆర్యవైశ్యులు ఎవరైనా ఉన్నచో వారు మీ సేవలో దరఖాస్తు చేసుకోగలరు. అందుకు కావలసిన పత్రాలు ఆదాయం సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్, ఒక పాస్ ఫోటో. దరఖాస్తు చేసుకోవాడానికి 04 ఏప్రిల్ 2025 వరకు చివరి తేది అన్నారు. ఇంకా ఏమైనా సందేహాలు ఉన్న పూర్తి వివరాలు కోసం ఈ నెంబర్లను 9490868570, 9441178534 సంప్రదించగలరు. అలాగే దరఖాస్తు చేసిన అనంతరం ఒక కాఫీ తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు.




## నావజాత శిశువుకు పునరుజ్జీవం

కంటోన్మెంట్: మార్చ్ 26 ప్రజా కలం ప్రతినిధి

ప్రీ మెచ్యూర్ బేబీకి ప్రాణాలు పోసి కాపాడారు బసంత్ శేన్నయ్ హాస్పిట్ వైద్యులు. 500 గ్రాముల బరువుతో జన్మించిన ఆశీస్సులు వెంటనే తమ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించి బరువు పెరిగడంతో పాటు ఆరోగ్యంగా ఉండేలాగున చర్యలు. పిల్లల సంరక్షణ కోసం ఈ ఆస్పత్రిని 34 ఏళ్ల క్రితం అందుబాటులకు తీసుకొచ్చినట్లు యాజమాన్యం తెలిపింది. ప్రీమిక్చర్ బేబీ వైద్యం కోసం తాము పుస్తకాల్లో చదివిన అన్ని అంశాలను ఇక్కడ నేర్చుకుని అమలు చేసినట్లు వైద్యులు స్పష్టం చేశారు. గతంలో 400 కిలో గ్రాముల పాపకు సైతం ప్రాణం పోసినట్లు ఈ సందర్భంగా వైద్యులు మీడియాకు తెలిపారు. గత 90 రోజులు బేబీకి కంటికి రెప్పలా చూసుకుంటూ వైద్య సేవలు అందించినట్లు వైద్యులు పేర్కొన్నారు. బేబీ జన్మించిన వెంటనే ఆసుపత్రికి తరలించి పునర్జన్మ ప్రసాదిస్తామని దీమాను వ్యక్తం చేశారు స్థానిక వైద్యురాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం వైద్యులు స్టాఫ్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మత సంగ్రతకు ప్రతీక ఇఫ్తార్

సికింద్రాబాద్:మార్చ్ 26 ప్రజాకలం ప్రతినిధి

మత సమగ్రతకు ఇఫ్తార్ విందు ప్రతీకని మాజీ మంత్రులు వెల్లడించారు. రంజాన్ మాసం పురస్కరించుకొని సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని రాంగోపాల్ పేట డివిజన్ నల్లగుట్టలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు పలువురు నేతలు పాల్గొన్నారు. స్థానిక బీఆర్ఎస్



నాయకుడు రహీం బాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో మాజీమంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ పాల్గొన్నారు. ఉపవాసం అనంతరం ముస్లిం సోదరులకు పండ్లు అందజేసి దీక్షను విరమింప చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, అత్తిలి మల్లి ఖార్జున్ గౌడ్, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు మహేష్ యాదవ్, అరుణ్ భట్, కిరణ్ గౌడ్, గణేష్, రహమాన్, అబ్దుల్లా, సోహెల్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మైలర్ దేవ్ పల్లి అలీ నగర్ కాలనీ లో విషాదం

### ఒక బకెట్ లో పాప నీళ్లలో పడి మృతి చెందిన ఘటన

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మైలర్ దేవ్ పల్లి పోలీసులు

రాజేంద్రనగర్, మర్చి 26,(ప్రజా కలం)

రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అలీ నగర్ కాలనీ లో విషాదం జరిగింది. 15 రోజుల పసికందు అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. తమిళనాడుకు చెందిన మనీ, విజ్జి భార్య భర్తలు, వీరికి గత 15 రోజుల క్రితం పాప జన్మించింది. మనీ అలీ నగర్ లోని జయ, కో బిస్కెట్ కంపెనీలో పని చేస్తూ వర్కర్స్ క్వార్టర్స్ లో గత నాలుగు సంవత్సరాలుగా నివసిస్తున్నారు.



బుధవారం నాడు బాలిక తల్లి మధ్యాహ్నం తన పసిబిడ్డను గదిలో పడుకోబెట్టి స్నానానికి వెళ్ళింది. తిరిగి వచ్చి చూసే సరికి పాప మంచం పై కనిపించలేదు. పసిబిడ్డ తల్లి చుట్టుపక్కల గాలించారు. ఒక బకెట్ లో పాప నీళ్లలో పడి ఉన్న విషయాన్ని గమనించారు. వెంటనే ఆ పాపను స్థానిక సహాయంతో ఆసుపత్రి కి తరలించారు. అప్పటికే పాప మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసిన మైలర్ దేవ్ పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్రంలో ఉప ఎన్నికలు, టికెట్ పై

# ఆశావాహుల దృష్టి

### కాంగ్రెస్ పార్టీకి దానంకు పెరిగిన దూరం?

హైదరాబాద్, మార్చి 26 (ప్రజాకలం ప్రతినిధి):

తెలంగాణ రాష్ట్రంలో ఉప ఎన్నికలు తప్పవని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తుంది. అందులో భాగంగా సుప్రీంకోర్టుకు వెళ్లి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోరాటం కొనసాగిస్తుంది. ఈ నేపథ్యంలోనే ఓ పార్టీలో గెలిచి మరో పార్టీలో చేరిన నేతలపై అనార్హత వేటు వేయాలని డిమాండ్ చేస్తుంది. రాష్ట్రంలో పార్టీ మారిన నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు తప్పవని ఇప్పటికే వివరణ ఇచ్చారు. ఇదే అంశాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా ధ్రువీకరిస్తూ ఉప ఎన్నికల్లో తమకు పోటీ చేసే అవకాశం కల్పించాలని పరోక్షంగా పార్టీని కోరుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్ సెంటర్ ఖైరతాబాద్ నియోజకవర్గంలో పై దృష్టి సాధించిన సదరు నేత 30 ఏళ్లుగా పార్టీ కోసం పని చేస్తున్న తనకు టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి తెలియజేశారు. అడుగు ముందుకు వేసి ఖైరతాబాద్ సిగ్నల్ వద్ద ఫ్లెక్సీ ని ఏర్పాటు చేసి తన మనసులో ఉన్న మాటను బయటపెట్టారు. దీంతో ఉప ఎన్నికలు వస్తాయని కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొద్దిమంది నాయకులు సైతం నమ్ముతున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఈ అంశం కాంగ్రెస్ పార్టీలో ఎటువంటి దుమారానికి తెరతీస్తుందో అన్న చర్చ గాంధీ భవన్ లో మొదలయ్యింది. మరోవైపు విఆర్ఎస్ పార్టీ నాయకులు పోరాటానికి, కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం పరోక్షంగా మద్దతు తెలుపుతున్నట్లు ఈ అంశంతో తెలుస్తోంది. ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉప ఎన్నికలు తప్పవని ఈ ప్రచారం తరువాత అర్థం చేసుకోవచ్చు. ఇన్నాళ్లు ఊపు ఎన్నికలు వస్తాయి అని బిఆర్ఎస్ పార్టీ మాత్రమే ప్రచారం చేసింది కానీ తాజగా కాంగ్రెస్ పార్టీ నేత ఏర్పాటు చేసిన ఈ ఫ్లెక్సీతో ఖచ్చితంగా ఉప ఎన్నికలు తప్పవని చెప్పక తప్పదు. రాష్ట్రంలో మిగతా నియోజకవర్గా ల కంటే భిన్నంగా ఖైరతాబాద్ నియోజకవర్గంలో మాత్రమే ఈ ఫ్లెక్సీని ఏర్పాటు చేయడం వెనక ఉన్న ఆంతర్యం ఏంటి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్ల గుర్రాలు పడుతున్నారు. మరోవైపు స్థానిక ఎమ్మెల్యే దానము నాగేందర్ వీఆర్ఎస్ పార్టీ కారు గుర్తు పై గెలిచి హస్తం గుడికి చేరిన విషయం తెలిసింది కాగా, గత కొంతకాలంగా ఆయన వ్యవహరిస్తున్న తీరు అధికారులకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానికి మధ్య దూరం పెరిగినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా తనపై వెయిట్ వేసేందుకు కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ రెండు అంశాలతో




ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉప ఎన్నికలు తప్పవని సదరు నేత ఈ ప్రకటన ఏర్పాటు చేసినట్లుగా తెలుస్తోంది. ఉప ఎన్నికలు ఒక నియోజకవర్గానికి మాత్రమే వస్తాయా లేదా అనేది భవిష్యత్తులో తేలనుంది.



# రావిరాల ఏటీఎం చోరీ కేసులో 5 గురు అరెస్టు

- హర్యానా రాజస్థాన్ బార్డర్ కు చెందిన ఐదుగురు నిందితులు గా గుర్తింపు
- నిందితుల వద్ద నుండి నాలుగు లక్షల నగదు షిఫ్ట్ కారు స్వాధీనం
- గ్యాస్ కట్టర్ తో ఏటిఎం కట్ చేసి అందులో 29,69,900 నగదు దోచుకెళ్లారు
- చోరీ కేసు చేధించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం
- చోరీ కేసుల్లో జైలుకు వెళ్లిన రాహుల్ ఖాన్ తీరు మారలేదు
- రాచకొండ సీపీ సుధీర్ బాబు ,,మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు , ఆదిభట్ల సీఐ రాఘవేందర్

ఇబ్రహీంపట్నం, అదిబట్ల, మార్చి 26 (ప్రజాకలం ప్రతినిధి):

రావిరాల ఏటీఎం చోరీ కేసులో 5 గురు అరెస్టు చేయడం జరిగిందని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పరిధిలోని రావిర్యాల లో ఎస్బిఐ ఎటిఎంలో చోరీ చేసిన నిందితులను ఆరెస్ట్ చేశామని నిందితుల వద్ద నుండి నాలుగు లక్షల నగదు, షిఫ్ట్ కారు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. చోరికి ఉపయోగించిన గ్యాస్ కట్టర్స్ స్వాధీనం చేసుకున్నామని స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ 9 లక్షల యాభై వేలు అంటుందని మార్చ్ రెండవ తేదీన రావిర్యాల ఎస్బిఐ బ్యాంకులో చోరీ చేసారు. గ్యాస్ కట్టర్ తో ఏటిఎం కట్ చేసి అందులో 29,69,900 నగదు దోచుకెళ్లారు. చోరీ కేసు చేధించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసామని అన్నారు. టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా రాజస్థాన్ హర్యానాకు చెందిన నేరస్తులు ఈ చోరీకి పాల్పడినట్లు గుర్తించామని నిందితులు ఏటీఎం చోరీ కోసం రాజస్థాన్కు చెందిన జాహుల్ ఖాన్ యొక్క కార్ వాడారు. నిందితులు కారు నెంబర్ ప్లేట్ ను మార్చి ఆ కారును చోరికి వినియోగించారు ఆ కారుపై నిఘా పెట్టామని అన్నారు. చోరీ తర్వాత అదే కారులో నిందితులు మార్చ్ 24 వ తేదీన మరోసారి ఏటీఎం చోరీ కోసం నగరానికి వచ్చారు. హైదరాబద్ వచ్చి కొంగర కలాన్ ఏరియాలో తిరిగారు. నిందితులపై నిఘా ఉంచడంతో కారుతోపాటు రాహుల్ ఖాన్, ముస్తఖిం ఖాన్, షకీల్ ఖాన్, వాహిద్ ఖాన్, షారుఖ్ బసిర్ ఖాన్ లను అదుపులోకి తీసుకున్నాం రాజస్థాన్ మరియు హర్యానా రాష్ట్రాలకు చెందిన వీరిలో అన్నదమ్ములు ఉన్నారని నిందితులు జెసిబి మెకానిక్ వెల్డింగ్ పనులు చేస్తూ ఉంటారు నిందితులలో రాహుల్ ఖాన్ గతంలో హైదరాబాద్, ఒరిస్సా లలో గ్యాస్ కట్టర్లతో ఏటీఎం చోరీలకు పాల్పడ్డడు చోరీ కేసుల్లో జైలుకు వెళ్లిన రాహుల్ ఖాన్ తీరు మారలేదు. ఈజీ మనీ కోసం ఏటిఎం చోరీలకు పాల్పడుతున్నారు. నిందితుల్లో ఒకరు సీసీటీవీ కెమెరాలకు స్ప్రే చేస్తే మరొకరు అలారం ను కట్ చేస్తారు రాహుల్ ఖాన్, రఫీఖ్ ఖాన్ ఇద్దరు గ్యాస్ కట్టింగ్ లో నేర్పరి తనం ఉంది డబ్బులు కాలిపోకుండ ఎటిఎం మిషన్ లో డబ్బులు చోరీ చేయడం గురించి యూట్యూబ్ లలో అవగాహనా పొందారు. పోలీసులు గుర్తు పట్టకుండా రాహుల్ ఖాన్ ఫిజికల్ చాలెంజింగ్ లాగ నటిస్తున్నాడు ప్రధాన నిందితుడు రాహుల్ ఖాన్ పహాడి షరీఫ్ లో మెకానిక్ షెడ్ లో పని చేశాడు. మిగతా నిందితులు పటాన్ చెర్వు ఏరియాలో పని చేశారు. నిందితులు లోకల్ గా పనిచేస్తూ రిమోట్ ఏరియాలో ఉన్న ఏటీఎం లలో చోరీలు చేస్తారు. రావిర్యాల లో ఏటీఎం చోరీ నిందితులు మొత్తం చోరీ నిమిషాల్లో చేశారు. చోరీ తర్వాత వివిధ మార్గాల్లో వెళ్తూ పోలీసులను తప్పుదోవ పట్టించారు.. కుషాయిగూడ, బి డి ఎల్ భానూర్ లలో గతంలో ఏటీఎం చోరీ చేశారు..చాలా కాలం జైల్లో ఉండి బయటకు వచ్చి రావిర్యాల ఎటిఎం చోరికి పాల్పడ్డారు..రావిర్యాల చోరీ అనంతరం వెళ్తూ వెళ్తూ మైలర్ దేవ్ పల్లి లో కూడా చోరికి యత్నించారు. మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు, ఆదిభట్ల రాఘవేందర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com